



# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 148 మంగళవారం 20 జనవరి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు 24 :- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్





# గ్రీన్ హైడ్రోజన్‌కు చిరునామాగా ఏపీ

## తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటు చేశాం

## ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేశాం

### తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం చంద్రబాబు

### జ్యూరిచ్‌లో ఎన్నారై టీడీపీ నేతల ఘన స్వాగతం

**అమరావతి :** ఏపీ ప్రజలకు బంగారు భవిష్యత్ కల్పించే బాధ్యత తనదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. ప్రస్తుతం గ్రీన్ హైడ్రోజన్‌కు ఏపీ చిరునామాగా మారిందని పేర్కొన్నారు. విశాఖపట్నం, తిరుపతి, అమరావతి రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. విశాఖపట్నానికి వేల కోట్ల రూపాయలపెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. ప్రపంచంలోనే అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేశామని వెల్లడించారు. 2026లో డ్రోన్ ట్యాక్సీ, డ్రోన్ అంబులెన్స్‌లు వస్తాయని వివరించారు. ప్రతి ఒక్కరి డిజిటల్ హెల్త్ రికార్డులు తీసుకొస్తామని సీఎం ప్రకటించారు. స్విట్జర్లాండ్ జ్యూరిక్‌లో

మిగతా 2 లో

## ప్రపంచంలో మానవ వనరుల కొరత

### అందుకు భారతదేశం వద్ద సమాధానం ఉంది

భారత రాయబారి మృదుల్ కుమార్‌తో భేటీలో చంద్రబాబు



# భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు

## స్వయంగా వెళ్లి స్వాగతించిన ప్రధాని

- ఇరాన్ సంక్షోభం వేళ.. భారత్‌లో పర్యటన..



3

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మొహమద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్ ఇండియా పర్యటనపై ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. కేవలం రెండు గంటల పర్యనట లో భాగంగా సోమవారం ఇండియా చేరుకోగాగ్ ఏకంగా ప్రోటోకాల్ బ్రేక్ చేసి ప్రధాని మోదీ ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లి ఆహ్వానించారు. ఇద్దరు నేతలు కౌగిలింతలు ఇచ్చుకుంటూ.. శుభాకాంక్షలు చెప్పుకుంటుండటం చూస్తుంటే దేశాల మధ్య ఉన్న వ్యక్తిగత బంధం ఏంటో స్పష్టంగా అర్థమవుతోంది. రెండు దేశాల మధ్య రక్షణగ్ వాణిజ్యగ్ ఇంధనగ్ ప్రాంతీయ భద్రతలో భాగంగా ఇది చాలా ప్రాముఖ్యతతో కూడుకున్నదిగా రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.



# బీజేపీ నూతన అధ్యక్షుడిగా నితిన్

- ఆయనకు మద్దతుగా నామినేషన్లు
- పోటీలో ఎవరూ లేకపోవడంతో ఏకగ్రీవం
- నేడు ప్రముఖుల సమక్షంలో ప్రమాణ స్వీకారం

3

# ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు

## పోలండ్ విదేశాంగ మంత్రితో భేటీలో జైశంకర్

### ఉగ్రవాద నిర్మూలనకు కలసి పనిచేస్తామని పోలండ్ హామీ



3

ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ భారత్ సమర్థించదని, ప్రపంచ దేశాలను కూడా ఇదే కోరుతోందని విదేశాంగ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. పోలండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన రాడోస్లావ్ సికోర్స్కి బజీలి తో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ఢిల్లీలో సమావేశమ య్యారు. ఈసందర్భంగా ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చలు జరిపారు.

# బీర్ల పోటీలో ఇద్దరు యువకుల దుర్మరణం

### అతిగా బీర్లు తాగి మృత్యువాత

పీలేరు నియోజకవర్గంలో విషాద ఘటన





3



ఉన్నావ్ దోషి కుల్దీప్ సింగ్‌కు

# చుక్కెదురు

### శిక్ష నిలిపివేత పిటిషన్ తోసిపుచ్చిన ఢిల్లీ కోర్టు

3



నోబెల్ శాంతి బహుమతిపై ట్రంప్ మారోమారు

# అసహనం

### ఇక తాను శాంతియుతంగా ఉండాల్సిన అవసరం లేదని వ్యాఖ్య

# లిక్కర్ స్కామ్‌లో మరో కీలక పరిణామం



## ఎంపీ మిథున్ రెడ్డికి ఈడీ నోటీసులు

### 23న వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశం

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్‌లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 23న వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలంటూ ఎంపీ మిథున్ రెడ్డికి జారీ చేసిన

మిగతా 2 లో

డీజీపీ స్థాయి అధికారి

# రాసలీలలు

## కార్యాలయంలోనే మహిళలతో ముద్దుముచ్చట

### బయటపడ్డ వీడియోలు..విచారణకు ఆదేశం

డీజీపీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి రాసలీలలు బయటపడ్డాయి. తన కార్యాలయంలో మహిళలతో సన్నిహితంగా ఉన్న వీడియోలు బయటకు రావడంతో కర్ణాటకలో వివాదం చెలరేగింది. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన దృశ్యాలపై దర్యాప్తు కొనసాగుతోందని.. అవి నిజమని తేలితే సదరు అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు పేర్కొన్నారు.



3

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# గ్రీన్ హైడ్రోజన్‌కు చిరునామాగా ఏపీ

మొదటి పేజీ తరువాయి

జరిగిన తెలుగు డయాస్పోరా సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. సీఎం వెంట కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ మంత్రులు నారా

లోకేశ్, టీజీ భరత్ ఉన్నారు. జ్యూరిక్‌లో రెండోసారి తెలుగు డయాస్పోరాతో సీఎం, మంత్రులు సమావేశమైయ్యారు. డయాస్పోరా భేటీ కోసం జ్యూరిక్ వచ్చిన ఐరోపాలోని 20 దేశాల ఎన్‌ఆర్‌ఐలు పాల్గొన్నారు. సంక్రాంతి పోటీలు నిర్వహించిన స్విట్జర్లాండ్ తెలుగు సంఘం విజేతలకు సీఎం చంద్రబాబు బహుమతులు అందజేశారు. అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ప్రపంచానికే సేవలు అందించే నాయకత్వం భారత్ సొంతమని వ్యాఖ్యానించారు. ఇతర దేశస్థులతో భారతీయులు పాలునీళ్లలా కలిసిపోతారని అన్నారు. తన ఆలోచలను అన్నీ ఎప్పుడూ నూతనంగా ఉంటాయని తెలిపారు. ఉద్యోగాలు చేయడం కాదని.. ఉపాధి కల్పించేలా తయారుకావాలని సీఎం చంద్రబాబు సూచించారు. వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్ నినాదంతో తాము ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ఎన్‌ఐఆర్‌లను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు రూ.50 కోట్ల కార్పస్‌ఫండ్ ఇస్తామని తెలిపారు. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌తో సన్‌రైజ్ కనెక్ట్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. భారత్‌కు వచ్చే




పెట్టుబడుల్లో ఒక్క ఏపీకే 25 శాతం వస్తున్నాయని తెలిపారు. భారత్‌కు అతిపెద్ద ఆస్తి... యువ జనాభా అని వ్యాఖ్యానించారు. 2028 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ మారుతుందని వివరించారు. 2047 నాటికి నెంబర్‌వన్ కమ్యూనిటీగా భారత్ ఉండాలని ఆకాంక్షించారు. 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ కమ్యూనిటీగా తెలుగువాళ్లు ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## ప్రపంచంలో మానవ వనరుల కొరత

### అందుకు భారత్ వద్ద సమాధానం ఉంది

### భారత రాయబారి మృదుల్ కుమార్‌తో భేటీలో చంద్రబాబు



**అమరావతి :** ప్రపంచంలోని అనేక దేశాల్లో మానవ వనరుల కొరత ఉందని, ఆ కొరతకు భారత్‌లో సమాధానం లభిస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. స్విట్జర్లాండ్‌లో అక్కడి భారత రాయబారి మృదుల్ కుమార్‌తో సీఎం భేటీ అయ్యారు. ఏపీ పాలసీల గురించి వివరించి.. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా సహకరించాలని మృదుల్‌కుమార్‌ను కోరారు. మానవ వనరుల కొరత తీర్చేందుకు భారత్‌లో యువత సిద్ధంగా ఉందన్నారు.ఈ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. స్విట్జర్లాండ్‌లోని కంపెనీల వివరాలు, పెట్టుబడుల సాధన అవకాశాలపై చర్చించారు. స్విట్జర్లాండ్ ఫార్మా కంపెనీలు, వర్సిటీలు ఏపీకి సహకరించాలని లోకేశ్ కోరారు. వివిధ కంపెనీలతో ఏపీని కనెక్ట్ చేసేందుకు రాయబారి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కంపెనీలకు మానవ వనరులు అందించేందుకు ఏపీ సిద్ధంగా ఉందన్నారు. మరోవైపు సీఎం చంద్రబాబుతో ఈరోస్ ఇన్నోవేషన్ సంస్థ ఛైర్మన్ కిషోర్ భేటీ అయ్యారు. 'దావోస్ మ్యాన్' అంటూ చంద్రబాబును ఆయన కొనియాడారు.

## ఏడాదిన్నరలో రూ.23.5 లక్షల కోట్ల పెట్టుబడులు

### ఏపీ ఐటీశాఖ మంత్రి లోకేశ్ వెల్లడి

**అమరావతి :** తెలుగువారు అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా ఉండాలని ఏపీ ఐటీశాఖ మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు. స్విట్జర్లాండ్‌లో పర్యటిస్తున్న ఆయన జ్యూరిక్‌లో తెలుగు డయాస్పోరాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ..సముద్రాలు దాటి వచ్చినా మన సంప్రదాయాలు కొనసాగిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమానికి 20 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. ఈ సమావేశం కూటమి ప్రభుత్వానికి అదృష్టం లాంటిది. ఏడాదిన్నరలో ఏపీకి రూ.23.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వీటి ద్వారా 16 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. అభివృద్ధి, ఐటీ, క్వాంటమ్ అంటూ ఏపీని సీఎం చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారు అని లోకేశ్ అన్నారు. అంతకుముందు మంత్రి నారా లోకేశ్ స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ చేరుకున్నారు. విమానాశ్రయం వద్ద ఆయనకు ఎన్‌ఆర్‌ఐ తెదేపా నేతలు, ప్రవాసాంధ్రులు ఘనస్వాగతం పలికారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు లోకేశ్ అక్కడి నుంచి దావోస్‌కు వెళ్లనున్నారు. ఏపీని నమ్మకమైన గ్లోబల్ గమ్యంగా నిలపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 90వ దశకంలోనే భారత్‌కు తొలి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్లలో సీఎం చంద్రబాబు ఒకరని పేర్కొన్నారు.

## నేతన్నలకు ప్రభుత్వం శుభవార్త

### థ్రిఫ్ట్ నిధులు విడుద చేసినట్లు మంత్రి సవిత వెల్లడి

**అమరావతి :** ఏపీలో నేతన్నలకు కూటమి ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. చేనేతలకు సంబంధించి త్రిఫ్ట్ ఫండ్ నిధులను విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలను ఏపీ మంత్రి సవిత మీడియాకు వెల్లడించారు. 2025-26కు సంబంధించి మొదటి విడత నిధులను విడుదల చేశామని పేర్కొన్నారు. 133 చేనేత సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో రూ.1.67 కోట్లు జమ చేశామని వెల్లడించారు. నిధుల విడుదలతో 5,726 నేతన్నలకు లబ్ధి చేకూరనుందని చెప్పుకొచ్చారు. సంక్రాంతి ముందు రూ.5 కోట్ల ఆప్కో బకాయిలు చెల్లించామని మంత్రి సవిత ప్రస్తావించారు. డిసెంబరులో రూ.2.42 కోట్ల బకాయిలను ఆప్కో చెల్లించిందని గుర్తుచేశారు. రెండు నెలల వ్యవధిలో రూ.9 కోట్లకు పైగా నేతన్నలకు అందజేశామని వివరించారు. చేనేత రంగ అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా త్రిఫ్ట్ ఫండ్ నిధుల విడుదలపై కూటమి ప్రభుత్వానికి, మంత్రి సవితకు చేనేత సహకార సంఘ ప్రతినిధులు, నేతన్నలు ధన్యవాదాలు తెలిపారు.ం

## ప్రేమ పేరుతో యువతికి మోసం

### ఎస్ఐకి పదేళ్ల జైలు శిక్ష

**గుంటూరు :** గుంటూరు జిల్లా పోలీస్ శాఖను కుదిపేసిన ఘటనలో.. ప్రేమ పేరుతో యువతిని మోసం చేసిన ఎస్సై రవితేజకు కోర్టు కఠిన శిక్ష విధించింది. నగరంపాలెం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సమయంలో యువతితో సన్నిహితంగా ఉంటూ.. ఆమెను మోసం చేసిన కేసులో రవితేజ దోషిగా తేలాడు. ఈ కేసును విచారించిన గుంటూరు 4వ జిల్లా అదనపు న్యాయస్థానం నిందితుడి చేసిన మోసం రుజువు కావడంతో అతడికి 10 సంవత్సరాల జైలు శిక్షను ఖరారు చేసింది. ప్రస్తుతం అమృతలూరు ఎస్సైగా పనిచేస్తున్నాడు. చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యతలో ఉన్న పోలీస్ అధికారి ఇలా ప్రవర్తించడం అత్యంత దురదృష్టకరమని.. బాధిత యువతికి న్యాయం జరిగిందని, ఇలాంటి ఘటనలకు ఈ తీర్పు గట్టి హెచ్చరిక అంటూ కొందరు వారి అభిప్రాయాలను తెలుపుతున్నారు.

## వందేభారత్‌లో బిన్నంగా టిక్కెట్ క్యాన్సిలేషన్ రూల్

### నాలుగు గంటల ముందు వరకు నో రిటర్న్



**న్యూఢిల్లీ :** దేశంలో వందేభారత్ స్లీపర్ రైలు ఎట్టకేలకు పట్టాలెక్కింది. ఈ నేపథ్యంలో ఈ రైలు టికెట్లకు సంబంధించి రైల్వే మంత్రిత్వశాఖ కీలక ప్రకటన చేసింది. టికెట్ క్యాన్సిలేషన్ నిబంధనలను కఠినతరం చేసింది. సాధారణ రైళ్లతో పోలిస్తే ఈ రైలు టికెట్ క్యాన్సిలేషన్ ఛార్జీలు భిన్నంగా ఉంటాయి. సాధారణ రైళ్లలో చివరి 4 గంటల వరకు టికెట్ రద్దు చేసినా పాక్షికంగా టికెట్ డబ్బులు వెనక్కి వస్తాయి. వందేభారత్ స్లీపర్ రైలులో మాత్రం అలా కాదు. ప్రయాణానికి 8 గంటల కంటే తక్కువ సమయం ఉంటే టికెట్ రద్దు చేసినా ఒక్క రూపాయి కూడా వెనక్కి ఇవ్వరు. ఈ మేరకు రైల్వే పాసింజర్స్ రూల్స్, 2015ను సవరించారు. 72 గంటల కంటే ముందు రద్దు చేస్తే టికెట్ ధరలో 25శాతం కోత విధిస్తారు. 72 గంటల నుంచి 8 గంటల మధ్య టికెట్ ధరలో 50శాతం కోత ఉంటుంది. ప్రయాణానికి 8 గంటల కంటే తక్కువ ఉన్నప్పుడు టికెట్ రద్దు చేస్తే డబ్బులు వాపస్ రావు. సాధారణ రైళ్లలో సాధారణ ఎక్స్‌ప్రెస్ లేదా మెయిల్ రైళ్లలో టికెట్ ధరలు ఫ్లాట్‌గా ఉంటాయి. తరగతిని బట్టి క్యాన్సిలేషన్ ఛార్జీలు వర్తిస్తాయి. 4 గంటల ముందు వరకు టికెట్ రద్దు చేసినా కొంత నగదు వెనక్కి వస్తుంది. వందేభారత్ స్లీపర్ రైలులో టికెట్ కన్ఫామ్ అయినవారికే ప్రయాణానికి అనుమతిస్తారు. ఆర్ఏసీ కి ఇందులో చోటులేదు. అంటే వెయిటింగ్ లిస్ట్, పాక్షికంగా కన్ఫామ్ అయిన ప్రయాణికులను ఈ రైలులో ప్రయాణానికి అనుమతించరు. అడ్వాన్స్ రిజర్వేషన్ పీరియడ్ నుంచే అంటే 60 రోజుల ముందు నుంచి అన్ని బెర్తులూ అందుబాటులో ఉంటాయి. ఇందులో మహిళలు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ కోటా ఉంటుంది. ఇతర కోటాలకు చోటు లేదు. 45 ఏళ్లు పైబడిన మహిళలకు, 60 ఏళ్లు పైబడిన పురుషులకు సీట్ల అందుబాటును బట్టి లోయర్ బెర్తులను సిస్టమ్ ఆటోమేటిక్‌గా కేటాయిస్తుంది. 400 కిలోమీటర్ల కంటే తక్కువగా ఎంత దూరానికి ప్రయాణించినా కనీస టికెట్ ధర రూ.960 చెల్లించాల్సి ఉంటుంది.

## లిక్కర్ స్కామ్‌లో మరో కీలక పరిణామం

మొదటి పేజీ తరువాయి



నోటీసుల్లో ఈడీ స్పష్టం చేసింది. ఈ లిక్కర్ స్కామ్‌లో ఆయన కీలక పాత్ర పోషించారని ఈడీ అనుమానిస్తోంది. అలాగే ఈ వ్యవహారంలో హవాలా, మనీ ల్యాండరింగ్ రూపంలో భారీఎత్తున అక్రమాలు జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలో వైసీపీ ఎంపీకి నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో మిథున్ రెడ్డి అరెస్టయ్యారు. అనంతరం ఆయన్ని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై విడుదలైన విషయం విదితమే. మరోవైపు వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సైతం రెండ్రోజుల క్రితం ఈడీ నోటీసులు జారీ చేసింది. జనవరి 22వ తేదీన విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. వైసీపీ పభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్‌పై జరిగిన విచారణలో ఇప్పటికే పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ స్కామ్ లో కీలక పాత్ర పోషించిన రాజ్ కసిరెడ్డి ఆస్తులను సైతం ప్రభుత్వానికి అటాచ్ చేశారు. అలాగే ఈ కేసులో విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను అరెస్ట్ చేశారు. ప్రస్తుతం వారు బెయిల్‌పై బయట ఉన్నారు. ఈ స్కామ్‌లో తవ్వే కొద్ది కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అంతేకాకుండా.. ఎంపీ మిథున్ రెడ్డి ఈ కేసులో కీలక పాత్ర పోషించారనే ప్రచారం సాగుతోంది. దాంతో విచారణకు హాజరుకావాలంటూ ఆయనకు నోటీసులు జారీ చేసింది. ఆ ముందు రోజే విచారణకు హాజరు కావాలంటూ విజయసాయిరెడ్డికి ఈడీ నోటీసులు ఇచ్చింది. అయితే వైసీపీతోపాటు రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడిస్తాం

### తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేస్తాం

### విజయనగరం ఎంపీ అప్పలనాయుడు వెల్లడి



**విజయనగరం :** ఏపీలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడిస్తామని విజయనగరం ఎంపీ అప్పలనాయుడు స్పష్టం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వార్డ్ మెంబర్ నుంచి కార్పొరేషన్ వరకు కూటమి అభ్యర్థులే విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైఎస్ జగన్ రెడ్డి ఐదేళ్లలో చేయలేని అభివృద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబు 16 నెలల్లో చేసి చూపించారని అన్నారు. ఇరు తెలుగు రాష్ట్రాలు చంద్రబాబుకు రెండు కళ్లు అని ఎంపీ అన్నారు. తెలంగాణలోనూ తెలుగుదేశం పార్టీకి మంచి ఆదరణ ఉందని చెప్పారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పోటీచేసే అంశంపై పార్టీ నిర్ణయం తీసుకుంటుందని అప్పలనాయుడు వెల్లడించారు. బీఆర్ఎస్, వైసీపీ కుమ్మక్కై సీఎం చంద్రబాబు మీద ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నదీ జలాలపై బురద రాజకీయాలు చేస్తున్నారన్ని ÷ర్ అయ్యారు. జగన్ కోర్టుకు హాజరైతే బీఆర్ఎస్ వాళ్లు ఫ్లెక్సీలు పెట్టి స్వాగతం చెబుతున్నారని.. కేటీఆర్ ఖమ్మం వెళ్తే వైసీపీ నేతలు ఫ్లెక్సీలు పెడతారంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ, బీఆర్ఎస్.. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం సరికాదని ఎంపీ అన్నారు. మాజీ సీఎం జగన్ బెంగళూరులో కూర్చుని కుట్రలు చేస్తున్నారని విజయనగరం ఎంపీ ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు కూడా బెంగళూరు ప్యాలెస్ నుంచే కుట్రలో భాగమవుతున్నారని విమర్శించారు. జగన్ ఐదేళ్లు సీఎంగా ఉండి రాయలసీమకు ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా అని ప్రశ్నించారు. జగన్,

బీఆర్ఎస్ నాయకులు సొంత వ్యాపారం కోసం కాకుండా అధికారంలో ఉన్నప్పుడు ఒక్కసారైనా ప్రజల సమస్యలపై చర్చించారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రెండు పార్టీల నాయకులు టీడీపీపై అసూయపడుతున్నారని అప్పలనాయుడు అన్నారు.

## జగన్ పాలనలో ప్రజలకు అనేక ఇక్కట్లు

### ప్రజలనుంచి వస్తున్న ఫిర్యాదులే నిదర్శనం

### మంత్రి ఎన్ఎండి ఫరూక్ విమర్శలు



**అమరావతి :** గత వైసీపీ ప్రభుత్వ పాలనలో జగన్ రెడ్డి చేపట్టిన దుశ్చర్యలు, అక్రమాల వల్ల పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏపీ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. జగన్ హయాంలో అంతా కూడా దోపిడి చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శలు చేశారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఎన్ఎండీ ఫరూక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అమరావతి వేదికగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మీడియాతో మాట్లాడారు. సమస్య అంటూ తెలుగుదేశం పార్టీ గుమ్మం తొక్కిన వాటిల్లో 90 శాతం పిటిషన్లు జగన్ రెడ్డికి వ్యతిరేకంగా వస్తున్నాయని వెల్లడించారు. జగన్ రెడ్డి దానికి కూడా క్రెడిట్ కావాలంటాడేమో మరి అని ఎద్దేవా చేశారు. ఆయన ఫొటోలు పెట్టుకుంటే అది క్రెడిట్ ఎలా అవుతుందని సెటైర్లు గుప్పించారు. వైసీపీ పాలనలో ఒక్కటి కూడా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టిన దానికి జగన్ రెడ్డిదే క్రెడిట్ అంటూ ప్రచారం చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. భోగాపురం ఎయిర్ పోర్టును వ్యతిరేకించిన జగన్ రెడ్డి.. ఇటీవల ట్రైయిల్ రన్ నేపథ్యంలో క్రెడిట్ నాదే అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. అధికారంలోకి రావడంతోనే ప్రజావేదికను కూల్చివేశారని మండిపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి హంద్రీనీవా నదికి చేసిందేంటి..? అని మంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. ఏమి చేసినందుకు జగన్ రెడ్డి క్రెడిట్ ఇవ్వాలో చెప్పాలని ఆయన నిలదీశారు. ప్రజల తరపున పోరాటాలు చేసినందుకు టీడీపీ నాయకుల మీద జగన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టించారన్ని ÷ర్ అయ్యారు. దానికి సంబంధించిన క్రెడిట్ మాత్రం జగన్ రెడ్డికే ఇవ్వాలని ఎద్దేవా చేశారు. వారానికి ఒకసారి తాడేపల్లి ప్యాలెస్‌కి వస్తారని.. తన అనుకూల మీడియా ముందు నాలుగు గోడల మధ్య ఏదో గంటల తరబడి ప్రెస్ మీట్లు పెడతారని సెటైర్లు గుప్పించారు. మీడియా సమావేశం కాగానే వెంటనే బెంగళూరు వెళ్లిపోతారని.. అందుకే జగన్ రెడ్డిని కేరాఫ్ బెంగళూరు అనేదని దెప్పిపొడిచారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజధాని అమరావతిని కనీసం 33 వేల ఎకరాల్లో నిర్మించాలని అనలేదా అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చేసరికి అదే అమరావతిపై ఇష్టానుసారంగా మాట్లాడి మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు.

# భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు

- స్వయంగా వెళ్లి స్వాగతించిన ప్రధాని మోడీ
- ఇరాన్ సంక్షోభం వేళ.. భారత్‌లో పర్యటన..



**న్యూఢిల్లీ :** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షు డు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత్ పర్యటనకు వచ్చాశారు. దిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. కరచాలనం చేసి, ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ ఒకే కారులో ప్రయాణించారు. అయితే, విదేశాంగ శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం.. అల్ నహ్యాన్ కేవలం రెండు గంటలే దిల్లీలో ఉండనున్నట్లు తెలుస్తోంది. సోదరుడు, యూఏఈ అధ్యక్షుడు అల్ నహ్యాన్‌కు స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వెళ్లాను. ఇరుదేశాల మధ్య స్నేహానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఈ పర్యటన చాటుతోంది' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఇరు దేశాధినేతలూ చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇంధన రంగాల్లో సహకారం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. అల్ నహ్యాన్‌కు ప్రధాని మోదీ చెక్కతో కళాత్మకంగా రూపొందించిన ఓ పెద్ద ఊయలను కానుకగా ఇచ్చారు. దీన్ని గుజరాత్‌లో తయారు చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలూ కలిసి కాసేపు ఆ ఊయలపై కూర్చుని సంభాషించుకున్నారు. అదేవిధంగా తెలంగాణలో తయారు చేసిన వెండి పె÷-టటెలో కశ్మీరీ పశ్మీనా శాలువాను బహుమతిగా ఇచ్చారు. అల్ నహ్యాన్ తల్లికి కూడా పశ్మీనా శాలువాతోపాటు కుంకుమ పువ్వు అందజేశారు. ఇరాన్- అమెరికా మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతినడం, యెమెన్ విషయంలో సౌదీ అరేబియా, యూఏఈల మధ్య ఉద్రిక్తతలు, గాజాలో రాజకీయ అస్థిరతలు నెలకొన్నవేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. యూఏఈ అధ్యక్ష హోదాలో అల్ నహ్యాన్ భారత్‌లో అధికారికంగా పర్యటించడం ఇది మూడోసారి. 2022లో ఇరుదేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం అనంతరం సంబంధాల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది.

# బీజేపీ నూతన అధ్యక్షుడిగా నితిన్

- నబీన్‌కు మద్దతుగా నామినేషన్లు
- పోటీలో ఎవరూ లేకపోవడంతో ఏకగ్రీవం
- నేడు ప్రముఖుల సమక్షంలో ప్రమాణ స్వీకారం



**న్యూఢిల్లీ :** భారతీయ జనతా పార్టీ చరిత్రలో సరికొత్త అధ్యాయం ప్రారంభం కానుంది. పార్టీ అధ్యక్షుడిగా అత్యంత పిన్న వయస్కుడైన నేత నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నామినేషన్లు అన్నీ ఆయన ఒక్కరి పేరు మీదే దాఖలు అయ్యాయి. నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ మంగళవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు ఢిల్లీలో నితిన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బీజేపీ నేతలు పరిశీలించారు. భారతీయ జనతా పార్టీకి కొత్త సారథి వచ్చారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా పదవీకాలం ముగియడంతో ఈ ఎన్నిక జరిగింది. మంగళవారం ఉదయం 11 గంటలకు ఆయన పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. బిహార్‌కు చెందిన 46 ఏళ్ల నితిన్ నబీన్ ను భాజపా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమిస్తూ గతేడాది డిసెంబరులో పార్టీ అనూహ్య ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఆయన్ను పార్టీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు అప్పుడే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. కాయస్థ సామాజికవర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. గతేడాది జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపుర్ నుంచి నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. బిహార్ నుంచి పార్టీలో అధ్యక్షుడి స్థాయికి చేరిన తొలి నేతగా నబీన్ గుర్తింపు పొందారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ ఎంపిక చేయడంతో పార్టీ సంస్థాగత నిర్మాణంతో పాటు ప్రధాని మోదీ మంత్రివర్గంలోనూ భారీ మార్పులు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో 2029 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని.. 55ఏళ్ల లోపు వయసున్న నేతలకు జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించబోతున్నారనే ప్రచారం జరుగుతోంది.

# బీర్ల పోటీలో ఇద్దరు యువకుల దుర్మరణం

## అతిగా బీర్లు తాగి మృత్యువాత



**తిరుపతి :** పీలేరు నియోజకవర్గంలో గుండెలు పిండేసే విషాద ఘటన చోటుచేసుకుంది. కేవీపల్లి మండలం బండవడ్డీపల్లి గ్రామంలో బీర్ల పోటీల పేరుతో అతిగా మద్యం సేవించిన ఇద్దరు యువకులు మృతిచెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. మృతిచెందిన ఇద్దరు యువకులు.. ఒక్కొక్కరు 19 బీర్లు తాగినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బండవడ్డీపల్లికి చెందిన ఆరుగురు యువకులు.. బీర్లు తాగేందుకు పోటీ పెట్టుకున్నారు. ఈ క్రమంలో వారు ఏకంగా 19 బీర్లు తాగినట్లు పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో పరిమితికి మించి బీర్లు తాగడంతో ప్రాణపాయ స్థితికి చేరుకున్నారని పోలీసులు పేర్కొన్నారు. బీర్లు తాగుతున్న సమయంలో యువకుల్లో ఒకడైన మణికుమార్ అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే సహచరులు అతడిని పీలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రికి తీసుకెళ్లే లోగానే మణికుమార్ మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనలో మరో యువకుడు పుష్పరాజ్ కూడా తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. అతడిని వెంటనే ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు. అయితే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ పుష్పరాజ్ కూడా మృతి చెందాడు. ఒకే ఘటనలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోవడం గ్రామంలో తీవ్ర కలకలం సృష్టించింది. బండవడ్డీపల్లి గ్రామంలో ఈ ఘటనతో శోకసంద్రం అలుముకుంది. మృతిచెందిన యువకుల కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. గ్రామస్థులు ఈ ఘటనను తలచుకుని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న కేవీపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. అతిగా మద్యం సేవించడమే మృతికి కారణమని ప్రాథమికంగా నిర్ధారించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన యువతకు ఒక కఠిన హెచ్చరికగా నిలుస్తోంది. మద్యం సేవనంలో హద్దులు దాటితే ప్రాణాలకే ప్రమాదమని వైద్యులు సూచించారు. మద్యం పోటీలు, అతిగా సేవించడం ప్రాణాంతకంగా మారుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

# ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు

- పోలండ్ విదేశాంగ మంత్రితో భేటీలో జైశంకర్
- ఉగ్రవాద నిర్మూలనకు కలసి పనిచేస్తామని పోలండ్ హామీ



**న్యూఢిల్లీ :** ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ భారత్ సమర్థించదని, ప్రపంచ దేశాలను కూడా ఇదే కోరుతోందని విదేశాంగ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. పోలండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన రాడోస్లావ్ సికోర్స్కి బజీలి తో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ దిల్లీలో సమావేశమ య్యారు. ఈసందర్భంగా ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చలు జరిపారు. కాగా గతేడాది అక్టోబర్‌లో పాక్ పర్యటనకు వెళ్లిన సమయంలో పోలండ్ విదేశాంగ మంత్రి జమ్మూకశ్మీర్‌పై చేసిన సూచనలపై జైశంకర్ ఆయనకు చురకలు అంటించారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటుందని.. భారత్‌తో స్నేహాన్ని కోరుకునే దేశాలు కూడా ఉగ్రవాదంపై మెతక వైఖరి వీడాలన్నారు. ఉగ్రవాదులు ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. సరిహద్దు ఉగ్రవాదం వల్ల భారత్ ఎన్ని సమస్యలు ఎదుర్కొంటుందో రాడోస్లావ్‌కు తెలుసని జైశంకర్ అన్నారు. దానిని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలే గానీ సరిహద్దుల్లో ఉగ్రవాదానికి ఆజ్యం పోయకూడదని చురకలు అంటించారు. ప్రపంచం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రత్యేకంగా భారత్‌ను మాత్రమే లక్ష్యం చేసుకోవడం అన్యాయమన్నారు. భారత్-పోలండ్ ద్వైపాక్షిక సంబంధాలపై మాట్లాడుతూ.. ఇరుదేశాల మధ్య సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయన్నారు. అయినప్పటికీ వాటిని కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. జైశంకర్ వ్యాఖ్యలపై రాడోస్లావ్ సికోర్స్కి స్పందిస్తూ.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌తో కలిసి పని చేస్తామన్నారు. పోలండ్ కూడా ఉగ్ర సమస్యలను ఎదుర్కొంటుందని తెలిపారు. కాగా గతేడాది పోలండ్ విదేశాంగ మంత్రి రాడోస్లావ్ పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సమయంలో అక్కడ మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ఆ దేశ నేతలతో కలిసి ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు.

# డీజీపీ స్థాయి అధికారి రాసలీలలు

## కార్యాలయంలోనే మహిళలతో ముద్దుముచ్చట

## బయటపడ్డ వీడియోలు..విచారణకు ఆదేశం



**బెంగళూరు :** డీజీపీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి రాసలీలలు బయటపడ్డాయి. తన కార్యాలయంలో మహిళలతో సన్నిహితంగా ఉన్న వీడియోలు బయటకు రావడంతో కర్ణాటకలో వివాదం చెలరేగింది. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన దృశ్యాలపై దర్యాప్తు కొనసాగుతోందని.. అవి నిజమని తేలితే సదరు అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియోల్లో కర్ణాటక సీనియర్ పోలీసు అధికారి కె.రామచంద్రరావు తన కార్యాలయంలో పలువురు మహిళలతో సన్నిహితంగా ఉన్నట్లు కనిపిస్తోంది. డీజీపీ కార్యాలయంలోని సిబ్బంది ఈ దృశ్యాలను రహస్యంగా చిత్రీకరించినట్లు తెలుస్తోంది. విధి నిర్వహణ సమయంలో సీనియర్ అధికారి ఇలా ప్రవర్తించడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వివాదం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దృష్టికి వెళ్లడంతో ఘటనపై దర్యాప్తు చేసి, వివరణ ఇవ్వాలని సంబంధిత శాఖకు సూచించారు. అయితే సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వీడియోలు నిజం కావని.. తన ఫొటోలను మార్ఫింగ్ చేశారని సీనియర్ పోలీసు అధికారి రామచంద్రరావు పేర్కొన్నారు. తనను ఉద్యోగం నుంచి తొలగించడానికి నా పైఅధికారులు ఉద్దేశపూర్వకంగా ఇలా చేశారని ఆరోపించారు. కాగా గతేడాది బంగారం అక్రమరవాణా కేసులో అరెస్టైన కన్నడ నటి రన్యారావుకు రామచంద్రరావు సవతి తండ్రి. అప్పట్లో బంగారం అక్రమ రవాణా కేసులో ఆయన పేరు వాడుకునే విమానాశ్రయాల్లో రన్యారావు భద్రతా తనిఖీలను తప్పించుకునేదని ఆరోపణలు వచ్చాయి.

# ఉన్నావ్ దోషి కుల్దీప్‌సింగ్‌కు చుక్కెదురు

## శిక్ష నిలిపివేత పిటిషన్ తోసిపుచ్చిన ఢిల్లీ కోర్టు



**న్యూఢిల్లీ :** ఉన్నావ్ అత్యాచార బాధితురాలి తండ్రి కస్టోడియల్ డెత్ కేసులో దోషిగా తేలి 10 ఏళ్ల జైలుశిక్ష అనుభవిస్తున్న బీజేపీ బహిష్కృత నేత కుల్దీప్ సింగ్ సెంగర్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో పదేళ్ల శిక్షను నిలిపివేయాలంటూ దాఖలు చేసిన ఆయన పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. శిక్షలో ఉపశమనం కల్పించేందుకు సరైన కారణాలు లేవని జస్టిస్ రవీందర్ పేర్కొన్నారు. తదుపరి విచారణను ఫిబ్రవరి 3కు వాయిదా వేశారు. ఉన్నావ్ అత్యాచారం కేసులో కుల్దీప్ సెంగర్ దోషిగా తేలి జీవితఖైదు అనుభవిస్తున్నారు. ఇటీవల ఈ శిక్షను నిలిపివేస్తూ ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. అంతేకాదు షరతులపై బెయిల్ కూడా ఇచ్చింది. అయితే.. ఈ తీర్పుపై సీబీఐ అధికారులు, బాధితురాలి తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దాంతో శిక్ష నిలిపివేతపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. కస్టడీ నుంచి విడుదల చేయవద్దని పోలీసుశాఖను ఆదేశించింది. 2017లో కుల్దీప్ సింగ్ సెంగర్ ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఉన్నావ్ ప్రాంతానికి చెందిన ఓ మైనర్ బాలికను కిడ్నాప్ చేసి, అత్యాచారానికి పాల్పడ్డాడు. 2018 ఏప్రిల్‌లో ఆమె తండ్రి పోలీసు కస్టడీలో మృతిచెందాడు. 2019 ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అత్యాచారం కేసు, సంబంధిత ఇతర కేసులను ఉత్తరప్రదేశ్‌లోని ట్రయల్ కోర్టు నుంచి ఢిల్లీకి బదిలీ చేశారు. సెంగర్‌కు అత్యాచారం కేసులో జీవిత ఖైదు, బాధితురాలి తండ్రి మృతి కేసులో పదేళ్ల జైలుశిక్ష పడింది.

# నోబెల్ శాంతి బహుమతిపై ట్రంప్ మారోమారు అసహనం

## ఇక తాను శాంతియుతంగా ఉండాల్సిన అవసరం లేదని వ్యాఖ్య



**వాషింగ్టన్ :** తాను ఇప్పటివరకు ఎనిమిది యుద్ధాలను ఆపానని, అయినా తనకు నోబెల్ బహుమతి ఇవ్వలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు నార్వే ప్రధాని జోనాస్ గహర్ స్టోర్‌కు ట్రంప్ ఓ లేఖ రాశారు. ఇకపై శాంతి గురించి మాత్రమే ఆలోచించాల్సిన అవసరం తనకు లేదని నిర్ణయించుకున్నానని ట్రంప్ ఆ లేఖలో పేర్కొన్నారు. నార్వే ప్రధానికి ట్రంప్ రాసిన లేఖ లీక్ కావడం చర్చనీయాంశంగా మారింది. శాంతి ఎల్లప్పుడూ అత్యంత ముఖ్యమైనది అయినప్పటికీ, ఇకపై తాను ఆ దిశగా ఆలోచించనని ట్రంప్ తేల్చి చెప్పారు. అమెరికాకు ఏది ప్రయోజనకరమో దాని గురించి మాత్రమే తాను ఆలోచిస్తానని చెప్పారు. తనకు నోబెల్ బహుమతి రానందునే ప్రపంచ వ్యవహారాల పట్ల తన దృక్పథం మారిందని ఆ లేఖలో ట్రంప్ పేర్కొన్నారు. నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడం వల్ల కలిగిన నిరాశ నుంచే గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకోవాలనే ప్రయత్నాన్ని ప్రారంభించానని ఆ లేఖ ద్వారా ట్రంప్ పరోక్షంగా అంగీకరించారని పబ్లిక్ బ్రాడ్‌కాస్టింగ్ సర్వీస్ అభిప్రాయపడింది. కాగా, అమెరికా అధ్యక్షుడి నుంచి తాను ఓ లేఖను అందుకున్నట్టు నార్వే ప్రధాన మంత్రి స్టోర్ స్థానిక వార్తాపత్రిక 'ఆఫ్టెన్‌పోస్టెన్'కు వెల్లడించారు. నార్వే, ఫిన్లాండ్, ఇతర ఐరోపా దేశాలపై సుంకాలు విధించడాన్ని వ్యతిరేకిస్తూ ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో కలిసి తాను ట్రంప్‌నకు ఒక లేఖ పంపానని తెలిపారు. ఆ లేఖకు ప్రతిస్పందనగా ట్రంప్ తన అసంతృప్తిని వెల్లడించారని స్టోర్ పేర్కొన్నారు. ట్రంప్ నుంచి తనకు వచ్చిన లేఖలో ఉన్న విషయాలు పైన పేర్కొన్నవే అని కూడా స్టోర్ ధ్రువీకరించారు.



సంపాదకీయం

# అవినీతి బురదలో పాలకులు!

ప్రత్యేక తెలంగాణతో దగాపడ్డది ఇరు రాష్ట్రాల ప్రజలే అని నిత్యం చెప్పుకోవాల్సిందే. ఇక్కడ తెలంగాణ ప్రజలు, అక్కడ ఆంధ్రా ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. రాజకీయ నేతలు బాగుపడ్డారు. ఇంకా బాగుడడానికి కావాల్సిన ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రత్యేకించిం తెలంగాణలో పదేళ్ల పాలనా కాలంలో బీఆర్ఎస్ చేయని అవినీతి లేదు. చివరకు అప్పులు చేసి కుప్పగా మార్చారు. ఎదురుదాడి విమర్శలతో రాజకీయాలు నెరుపుతున్నారు. ఏపీలో కూడా జగన్ అరాచకీయం తారాస్థాయికి చేరింది. ఐదేళ్లలోనే ఎపి గందరగోళంలోకి నెట్టబడింది. ఇప్పుడు చేసిన అప్పులను తీర్చే బదులు ఇరు రాష్ట్రాల్లో మళ్లీ అప్పులు చేస్తున్నారే తప్ప ఆర్థిక క్రమశిక్షణ పాటించడం లేదు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు రెండేళ్లలోనే బీఆర్ఎస్‌ను మించి సాగుతున్నాయి. మంత్రులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఎవరికి వారు సొంత ఖాతాలు తెరిచారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. తాజాగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై వచ్చిన ఆరోపణలు కంపు లేపాయి. దీంతో సింగరేణి నైనీ బొగ్గు టెండర్ల ప్రక్రియ రద్దయ్యింది. ఇక్కడే మరిన్ని అనుమానాలు కలుగుతున్నాయి. అవినీతి లేకుంటే టెండర్లు ఎందుకు రద్దు చేశారో చెప్పాలి. తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు నానాటికీ తీసికట్టు అన్నట్లుగా తయారయ్యాయి. నిత్యం బీఆర్ఎస్‌ను తిట్టిపోస్తూ వారు చేస్తున్నది కూడా అదే. నేటి వరకు ఒక్క విప్లవాత్మక నిర్ణం తీసుకోలేదు. రేషన్ కార్డులు ఇవ్వడం, సన్నబియ్యం పంపిణీ చేయడం, పెన్షన్లు ఇవ్వడం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ఇదే అభివృద్ధిగా చూపుతున్నారు. ఇవి చూపి తప్పించుకుందామని అనుకున్నా..దందాల బాగోతం మంత్రుల మధ్య చిచ్చు రేపుతోంది. తమ శాఖల్లో ఏం జరుగుతుందో పరివీలించి పర్యవేక్షించే బాధ్యతను మంత్రులు మరిచిపోయారు. కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భట్టి విక్రమార్కల తీరు రాజకీయంగా చిచ్చు రేపుతోంది. అవినీతి చుట్టూ వీరి పాలన సాగుతోంది. మంత్రులపై బురదచల్లడాలు, అనుకూల మీడియాతో అవినీతి ఆరోపణలు, అధికారులపై వ్యక్తిత్వ హననాలు ప్రస్తుతం చర్చగా మారాయి. ముఖ్యనేత అనే గౌరవం లేకుండా కొండా సురేఖ కూతురు దారుణంగా దూషించారు. ఆమెకు దేవాదాయ శాఖలో ఏం జరుగుతుందో తెలుసుకునే వీలు పడడం లేదు. అలవీశాఖలో ఏం జరుగుతుందో తెలియదు. ఎన్ని దేవాలయాల భేములు అన్యాక్రాంతం అయ్యాయో, వాటిని ఎలా వెనక్కి తీసుకోవాలో కూడా తెలియడం లేదు. ఆమె మంత్రిగా ఉ ఒడడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. ఆమె ముందూ వెనకా ఆలోచించకుండా నాగార్జునపై నోరు పారేసు కున్నారు. తరవాత నాలిక కరుచుకున్నారు. ఒకవైపు కుమ్ములాటలు, కీచులాటల తో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అధికారం వస్తే కాంగ్రెస్‌కు పట్టాపగ్గాలు ఉ ఒడవన్న పాత నానుడిని నిజం చేస్తున్నారు. గోతులు తవ్వుకునే సంస్కృతి ఆ పార్టీలో ఎప్పటి నుంచో ఉన్నది. కాంగ్రెస్‌లో ఒకరు ఎక్కువ కాదు..ఒకరు తక్కువా కాదు. ఆధిపత్య కుమ్ములాటలో అందరూ అందరే అనే భావన ప్రజల్లో ఉన్నది. నీచ, నికృష్టపు, దిగజారుడు రాజకీయాల కోసం అల్లే కట్టుకథలు నన్నేం చేయలేవు అంటున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎందుకు సింగరేణి టెండర్లు రద్దు చేశారో చెప్పడం లేదు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీద ఓ మీడియా సంస్థ ప్రసారం చేసిన అనైతిక కథనం వెనుక నిగ్గు లేఆల్సి ఉంది. సింగరేణి టెండరల్ వ్యవహారంలోనూ నిగ్గులేల్చాలి. పలువురు మంత్రులు అవినీతికి పాల్పడుతున్నారంటూ ఫిర్యాదులు వస్తున్నా ..ఎవరు పట్టించుకుంటారో..వారిని ఎవరు కంట్రోల్ చేస్తారనో కూడా తెలియని దుస్తితి నెలకొంది. మేడారం అభివృద్ధి పనుల టెండర్లకు సంబంధించి రూ.100 కోట్ల విలువైన కాంట్రాక్ట్ పనుల విషయంలో మంత్రులు పొంగులేటి, సురేఖ మధ్య విభేదాలు బట్టబయలయ్యాయి. మేడారం జాతర దేవాదాయ శాఖ పరిధిలోనిదని, పైగా తన జిల్లాకు చెందినదని, ఇందులో పొంగులేటి చొరబడి కాంట్రాక్టులు తన అనుచరులకు ఇప్పించుకున్నారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు, సీఎంకు సురేఖ ఫిర్యాదు చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ యజమాని కణతకు మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ గన్ను గురిపెట్టిన వ్యవహారం రాష్ట్రంలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బొగ్గుగని కోసం ఇద్దరు మంత్రులు కొట్లాడుకుం టున్నారని విమర్శలు చెలరేగాయి. కోట్ల విలువైన కాంట్రాక్టు పనులు దక్కించుకోవడానికి కోమటిరెడ్డి, భట్టి ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుంటున్నారని చివరకు తేలింది. లాభదాయకమైన వ్యాపారం కోసం ఇద్దరు మంత్రులు తగువు పడుతున్నది ముమ్మాటికీ నిజం. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీద ప్రసారమైన అనైతిక కథనం ఇందులో భాగమేనని తేలింది. దీంతో ఇద్దరి మధ్యన లొల్లితో అవినీతి మరింత బట్టబయలు అయ్యింది. ఏతావాతా కాంగ్రెస్ గత పాత వాసనలను వదులుకోవడం లేదు. అవినీతికి దూరంగా ఉండలేక పోతున్నది. బీఆర్ఎస్ పదేళ్ల అవినీతిపై విరుచుకు పడుతున్నవారు తము చేస్తున్నది గుర్తించడం లేదు. కళ్లు మూసుకుని పిల్లి పాలు తాగిందన్న చందంగా కాంగ్రెస్ మంత్రుల వ్యవహారం నడుస్తోంది. పరిస్థితి ఇలాగే ఉంటే తెలంగాణ మరింత భ్రష్టు పోవడం ఖాయం. అభివృద్ధి పక్కకు పోయి, అప్పుల్లో మరింత కూరుకు పోవడం ఖాయం. పాలకుల దుర్మార్గాలకు బలవడం ఎంతో దూరం లేదు. అవినీతి బురద నుంచి బయటపడక పోతే ప్రజల చేతిలో పరాభవం తప్పదు.



కంచర్ల అచ్యుత్ రావు
ఎడిటర్

# ఏపీ మెడికల్ కౌన్సిల్‌లో ఖాళీగా ఉన్న సభ్యులకు ఎన్నికలు

**20 ఏళ్ల తర్వాత వైద్య మండలి సభ్యుల ఎన్నిక**

**ఫిబ్రవరి 9న ఆన్లైన్ ద్వారా ఓటింగ్.. 10న ఫలితాల వెల్లడి**

**రిటర్నింగ్ ఆఫీసర్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్, కేవీఎన్ చక్రధర్ బాబు**



**అమరావతి:** రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ లో 13 మంది సభ్యులకు ఎన్నికలను ఫిబ్రవరి 09 వ తేదీన ఆన్ లైన్ విధానంలో నిర్వహించడం జరుగుతుందని సెకండరీ హెల్త్ డెరెక్టర్, రిటర్నింగ్ ఆఫీసర్, కేవీఎన్ చక్రధర్ బాబు తెలిపారు. స్థానిక తాడేపల్లి సెకండరీ హెల్త్ డెరెక్టర్ కార్యాలయంలో సోమవారం ఏపీఎంసీ - 2026 ఎన్నికల ప్రక్రియపై సెకండరీ హెల్త్ డెరెక్టర్, రిటర్నింగ్ ఆఫీసర్, కేవీఎన్ చక్రధర్ బాబు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ గౌరవ హైకోర్టు 6 వారాల్లోపు ఏపీ మెడికల్ కౌన్సిల్ లో (ఏపీఎంసీ) 13 మంది సభ్యులకు ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించిందన్నారు. గౌరవ హైకోర్టు ఆదేశాల మేరకు ఏపీఎంసీ ఎన్నికలను పూర్తి చేయాల్సి ఉందన్నారు. మెడికల్ కౌన్సిల్ చరిత్రలో తొలిసారిగా ఆన్ లైన్ (ఈ-ఓటింగ్) పద్దతిలో ఎన్నికలు నిర్వహిస్తున్నామన్నారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ చట్టం (1968) ప్రకారం రిజిస్టర్ అయిన ఎంబీబీఎస్ ఆపైన అర్హత కల్గిన డాక్టర్లు ఓటు వేసేందుకు అర్హులన్నారు. గత నెల రోజుల్లో 316 మంది కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, 1871 మంది రిజిస్ట్రేషన్ పునరుద్దరణ (రెన్యువల్) చేసుకున్నారని, ప్రస్తుతం 55,504 మంది వైద్యులు ఓటర్ల జాబితాలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. రాష్ట్ర వైద్య మండలి (ఏపీ మెడికల్ కౌన్సెల్) సభ్యుల ఎంపిక కోసం వచ్చేనెల 9న ఆన్లైన్ ద్వారా ఎన్నికలను నిర్వహించనున్నట్లు డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ చక్రధర బాబు వెల్లడించారు. మండలి చట్టంలో సెక్షన్ 3 (2) (బి) కింద నిర్దేశించిన 13 మంది సభ్యుల ఎంపిక కోసం ఎన్నికల నోటిఫికేషన్ ను సోమవారం జారీ చేసినట్లు పేర్కొన్నారు. చివరిగా ఏపీ వైద్య మండలి ఎన్నికలు 2006లో జరిగాయన్నారు. అర్హత కలిగిన వైద్యులు ఎక్కడ నుంచైనా ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం ఉందని, ఇందుకు మొబైల్ ఫోన్ సైతం ఉపయోగించుకోవచ్చునని పేర్కొన్నారు. మండలిలో సభ్యత్వం కలిగిన 55,504 మందిలో ఎవరైతే రాష్ట్రం (లోకల్)లో ఐదేళ్లపైబడి ఉంటున్నారో వారు మాత్రమే ఎన్నికల్లో పోటీచేయడానికి అర్హత కలిగి ఉంటారన్నారు. ఎన్నికల్లో పోటీచేయదల్చుకున్న వారి నామినేషన్లను మంగళవారం నుంచి ఈ నెల 27వ తేదీ వరకు స్వీకరిస్తారన్నారు. ఈ నెల 28, 29 తేదీల్లో నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చునని, ఫిబ్రవరి 2వ తేదీన ఎన్నికల్లో పోటీచేసే అర్హత కలిగిన అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తామన్నారు. ఫిబ్రవరి 9వ తేదీన ఏపీఎంసీ వెబ్ సైట్ లో లాగిన్ అవ్వడం ద్వారా ఆన్ లైన్ మోడ్ లో ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల మధ్యలో తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. మరసటిరోజు ఫిబ్రవరి 10వ తేదీన ఉదయం 11 గంటల నుండి ఫలితాలు ప్రకటిస్తారన్నారు. ఓటింగ్ కోసం అర్హత కలిగిన వైద్యులు ఏపీఎంసీ ఆన్ లైన్ ఎలక్షన్ పోర్టల్లోకి లాగిన్ కావాలని, ఇందుకు ప్రత్యేక లింక్ అందుబాటులో ఉంటుందన్నారు. లాగిన్ అనంతరం ఓటరు గరిష్ఠంగా 30 నిమిషాల వ్యవధిలో ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల నిబంధనలు ఎప్పటికప్పుడు ఎస్ఎమ్ఎస్ ద్వారా పంపిస్తామన్నారు. ఓటింగ్ పూర్తయిన అనంతరం సభ్యునికి ఓటింగ్ ప్రక్రియ పూర్తయినట్లు తెలిసేలా మెసేజ్ ఆన్లైన్లో కనిపిస్తుందన్నారు. హైకోర్టు ఆదేశాలు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఎన్నికల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు రిటర్నింగ్ ఆఫీసర్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ కేవీఎన్ చక్రధర్ బాబు, వైద్య మండలి రిజిస్ట్రార్ ఐ. రమేష్ లు తెలియజేశారు.

# లీగ్ ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాల వృద్ధి






**ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ ఏ.రవి నాయుడు**

**ముగిసిన సౌత్ జోన్ అస్మిత ఖేలో ఇండియా సాఫ్ట్ టెన్నిస్ లీగ్**

**విజయవాడ:** అస్మిత ఖేల్ ఇండియా లీగ్ ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు మరింత పెరుగుతాయని ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ ఏ.రవి నాయుడు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని టెన్నిస్ కాంప్లెక్స్ లో జరుగుతున్న సౌత్ జోన్ అస్మిత ఖేలో ఇండియా సాఫ్ట్ టెన్నిస్ మహిళల లీగ్ సోమవారంతో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శాప్ చైర్మన్ రవి నాయుడు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం మరియు అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. క్రీడాకారులకు ఉపయోగపడేలా స్పోర్ట్స్ పాలసీ విడుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ వారు క్రీడ అభివృద్ధి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని అభినందించారు. ఈ సందర్భంగా రవి నాయుడును నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మీడియా ఇంచార్జ్ పాతూరి నాగభూషణం, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు ఏ.శ్రీరామ్, ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ చైర్మన్ డి.నవీన్ కుమార్, తమిళనాడు కార్యదర్శి సెంబనన్, ఒడిశా కార్యదర్శి ఎమ్.డి.అజామ్, తదితరులు పాల్గొన్నారు.

## విజేతల వివరాలు

### సబ్ జూనియర్ సింగిల్స్ విభాగంలో

శ్రీమతి (తమిళనాడు) ఛాంపియన్ గా నిలువగా ఏ.ఎస్.వైశాలి (ఆంధ్రప్రదేశ్) ద్వితీయ, రీత్యా (తమిళనాడు), శాస్టిగా (తమిళనాడు) సంయుక్తంగా తృతీయ స్థానం సాధించారు. జూనియర్ సింగిల్స్ విభాగంలో రాగశ్రీ (తమిళనాడు) ప్రథమ, శ్వేత (తమిళనాడు) ద్వితీయ, సోనికా (కర్ణాటక), సంజూ (తమిళనాడు) సంయుక్తంగా తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. సీనియర్ సింగిల్స్ విభాగంలో నరుమూగయ్ (తమిళనాడు) ప్రథమ, షాలిని (తమిళనాడు) ద్వితీయ, యాజిని (తమిళనాడు), సాధన (తమిళనాడు) సంయుక్తంగా తృతీయ స్థానంలో నిలిచారు.

### సబ్ జూనియర్ డబల్స్ విభాగంలో

శ్రీమతి, అనిలా (తమిళనాడు) జోడి ప్రథమ, శృతిలయ, రిషిక (తమిళనాడు) జోడి ద్వితీయ, సన్మాతి, రీత్యా (తమిళనాడు) జోడి, కనిష్ఠ, మధు (తమిళనాడు)జోడి సంయుక్తంగా తృతీయ స్థానం సాధించారు. జూనియర్ డబల్స్ విభాగంలో సాధన, నరుమూగయ్ (తమిళనాడు) జోడి ప్రథమ, నిషాలిని, తమిళ్వజి (తమిళనాడు) జోడి ద్వితీయ, జానిని, అక్షిత (తమిళనాడు) జోడి, ధరణి, తహ (కర్ణాటక) జోడి సంయుక్తంగా తృతీయ స్థానాలో నిలిచారు. సీనియర్ డబల్స్ విభాగంలో రాగశ్రీ, శ్వేత (తమిళనాడు) జోడి ప్రథమ, శరణ్య, హమృత (తమిళనాడు)ల జోడి ద్వితీయ, సోనికా, నిధి (కర్ణాటక) జోడి, పూర్వ, శ్రీమతి (తమిళనాడు) జోడి సంయుక్తంగా తృతీయ స్థానం దక్కించుకున్నారు.

# 5 మినిట్ హెయిర్ కలర్‌ను ఆవిష్కరించిన స్ట్రీక్స్

**విజయవాడ:** హైజీనిక్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ కు చెందిన, భారతదేశ ప్రముఖ హెయిర్ కలర్, కేర్ బ్రాండ్లలో ఒకటైన స్ట్రీక్స్, భారతదేశపు ప్రీమియర్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాను తన విప్లవాత్మక ఆవిష్కరణ స్ట్రీక్స్ షాంపూ హెయిర్ కలర్‌కు ప్రచారకర్తగా నియమించినట్లు సగర్వంగా ప్రకటించింది. ఈ భాగస్వామ్యం "మైనే ఫాస్ట్, స్ట్రీక్స్ సూపర్-ఫాస్ట్" అనే డైనమిక్ కొత్త ప్రచారం ద్వారా ఆవిష్కరించబడుతోంది. ఇది విశ్వాసం, వేగం, సులభమైన శైలిని వేడుక చేసుకుంటుంది. కేవలం రూ.10కే లభించే స్ట్రీక్స్ షాంపూ హెయిర్ కలర్, దక్షిణ భారతదేశానికి ఆవిష్కరణ, సౌలభ్యాన్ని తీసుకువస్తోంది. షాంపూ హెయిర్ కలర్‌కు అతిపెద్ద మార్కెట్ ఇది. అమ్మోనియా, సల్ఫేట్లు లేకుండా, బాదం నూనె, నోని సంగ్రహకాలతో సమృద్ధిగా ఉంటూ,




ఇది జుట్టును మృదువుగా, ఆరోగ్యంగా కనిపించేలా చేసే సున్నితమైన, కండిషనింగ్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ రూ.10 ప్యాక్ షాంపూ, హెయిర్ కలర్‌ను విస్తృత స్థాయి ప్రేక్షకులకు అందుబాటులో ఉంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది కేటగిరీ వ్యాప్తిని పెంచుతూ ఈ వినూత్న ఫార్మాట్‌కు అప్‌గ్రేడ్ కావడానికి వీలు కల్పిస్తుంది. "మైనే ఫాస్ట్, స్ట్రీక్స్ సూపర్ ఫాస్ట్" ప్రచార కార్యక్రమం టెలివిజన్, డిజిటల్, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో విస్తరించింది. బుమ్రాను ధైర్యంగా, నమ్మకంగా, సమకాలీన అవతారంలో ప్రదర్శించింది, ఇది వేగం, శైలి, స్వీయ-భరోసాను మిళితం చేసే స్ట్రీక్స్ దృష్టిని ప్రతిబింబిస్తుంది.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
మంగళవారం 20 జనవరి 2026


### యోగి వేమన బోధనలు

# సమాజానికి దిశానిర్దేశకాలు

**- జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి**



**విజయనగరం, (మనసులోమాట )జనవరి 19:** వేమన బోధనలు సమాజానికి దిశానిర్దేశకాలని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం యోగి వేమన జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యోగి వేమన చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలోని మూఢనమ్మకాలను ఖండిస్తూ, సమానత్వం, నైతికత, మానవ విలువలను తన పద్యాల ద్వారా ప్రజలకు అందించిన మహనీయుడు యోగి వేమన అని పేర్కొన్నారు. సత్యం, ధర్మం, ఆచరణాత్మక జీవన విధానమే వేమన బోధనల సారమని, యువత ఆయన సందేశాలను జీవితంలో అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహాకవి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెసి సేధు మాధవన్, డిఆర్వో ఇ.మురళి, సెట్విజ్ సీఈవో వి. విశ్వేశ్వర రావు, మేనేజర్ కె.వి.రమణ, ఇతర అధికారులు పాల్గొని నివాళులు అర్పించారు.



## స్పీకర్ అయ్యన్న పినతల్లి పెద్దపాత్రుని లక్ష్మికి ఘన నివాళి

**- నర్సీపట్నంలో పెద్దకర్మ కార్యక్రమం..**

**పాల్గొన్న చింతకాయల విజయ్, రాజేష్**

**నర్సీపట్నం రూరల్, జనవరి 19 ( మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుని పినతల్లి దివంగత పెద్దపాత్రుని లక్ష్మి దశదిన కర్మ సందర్భంగా సోమవారం ఘనంగా నివాళు లర్పించారు. నర్సీపట్నంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు తన తన తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ , వారి కుటుంబ సభ్యులు పాల్గొనగా, పలువురు బంధుమిత్రులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు.

### సినీ పాటల రచయిత "కాసర్ల శ్యామ్" కు

## 15 వ వేటూరి పురస్కారం



**పాయకరావు జనవరి 19 మనసులో మాట..** వేటూరి సాహితీ పీఠం, శ్రీ ప్రకాష్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వేటూరి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 29న ప్రముఖ సినీ పాటల రచయిత కాసర్ల శ్యామ్ కి వేటూరి పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నట్లు వేటూరి సాహితీ పీఠం వ్యవస్థాపక కార్యదర్శి కలగ రామజోగేశ్వర శర్మ తెలిపారు. ఇప్పటి వరకూ 14 మంది సినీ, సాహితీ రంగ ప్రముఖులకు వేటూరి పురస్కారాలను గత పద్నాలుగు సంవత్సరాలుగా ప్రధానం చేశారు. 15వ వేటూరి పురస్కారాన్ని ప్రముఖ సినీ పాటల రచయిత కాసర్ల శ్యామ్ కి ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ వేటూరి సాహితీ పీఠానికి శాశ్వత గౌరవ అధ్యక్షులుగా తనికెళ్ల భరణి, వ్యవస్థాపక అధ్యక్షులు గా చక్కా సూర్యనారాయణ, అధ్యక్షులు గా సిహెచ్.వి.కె నరసింహారావు వ్యవహరిస్తున్నారు. 15 వ వేటూరి పురస్కారాన్ని ఈ నెల 29 న తుని పట్టణంలో గల చిట్టూరి మెట్రో నందు నిర్వహిస్తున్నట్లు శ్రీ ప్రకాష్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సిహెచ్.విజయ్ ప్రకాష్ తెలిపారు.

### 'ఆటవెలది'ని ఈటెగా విసిరిన దిట్ట

# ఛాందస భావాలకు తొలి అడ్డుకట్ట

**- జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్**



**విజయనగరం (మనసులోమాట) జనవరి 19:** ప్రజాకవి, సంఘ సంస్కర్త యోగి వేమన జయంతిని జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ గారు పాల్గొని, యోగి వేమన చిత్ర పటానికి పూలమాల వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ – 'ఆటవెలది'ని ఈటెగా విసిరిన దిట్ట – ఛాందస భావాలకు తొలి అడ్డుకట్ట వేమన రచనలేనన్నారు. ప్రజలకు అర్థమయ్యే రీతిలో వేమన రచించిన నీతి పద్యాలు తెలుగు వారందరికి సుపరిచితమేనన్నారు. 'విశ్వదాభిరామ వినురవేమ' అనే ముక్తాయింపుతో ఆటవెలది పద్యాలు రాశారన్నారు. యోగి వేమన అద్భుతమైన కవిత్వంతో నీతి పద్యాలను రచించి, వాటిలో విలువలు, సలహాలు, సూచనలను ప్రజలకు అందించారన్నారు. మానవత ధర్మం, సర్వమానవ సమానత్వం, నైతికత, కుల వివక్ష, మూఢ నమ్మకాలను ఖండిస్తూ, మహిళలను గౌరవిస్తూ సంప్రదాయవాదిగా రచనలు చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపారన్నారు. ఆంగ్లేయుడైన ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ తెలుగు భాషపై ఆసక్తితో మాధుర్యాన్ని ఆస్వాదిస్తూ యోగి వేమన రచనల గురించి పరిశోధన చేసి, పలు వేమన పద్యాలను సేకరించి, వాటిని ఆంగ్లం, లాటిన్ భాషల్లోకి అనువదించా రన్నారు. తెలుగు కవిగా యోగి వేమన జయంతిని రాష్ట్ర ప్రభుతవం రాష్ట్ర వేడుకగా ప్రతీ ఏడాది జనవరి 19న నిర్వహిస్తున్నదని జిల్లా ఎస్పీ తెలిపారు. యోగి వేమన నేడు మన మధ్య లేకున్నా అతడి రచనలు ఎంతో స్ఫూర్తిగా నిలుస్తూ, మనలో చైతన్యం నింపుతున్నాయన్నారు. అటువంటి మహనీయుడిని స్మరించుకుంటూ, జిల్లా పోలీసు కార్యాలయంలో వేమన జయంతి వేడుకలను నిర్వహించుకోవడం మనందరి బాధ్యతని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు. అనంతరం, అదనపు ఎస్పీ పి. సౌమ్యలత, ఎఆర్ డిఎస్పీ ఈ.కోటి రెడ్డి మరియు ఇతర పోలీసు అధికారులు యోగి వేమన చిత్ర పటానికి పూల మాలలు వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి. సౌమ్యలత, ఎఆర్ డిఎస్పీ ఈ. కోటి రెడ్డి, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, రిజర్వు ఇన్స్పెక్టర్లు ఎన్. గోపాల నాయుడు, పి.శ్రీనివాసరావు, ఆర్.రమేష్ కుమార్, పలువురు ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, పోలీసు కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పంచాయితీ ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే సుందరపు సమావేశం



**అచ్యుతాపురం జనవరి 19 మనసులో మాట..**అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం ఎస్ టి బి ఎల్ వద్ద సోమవారం పంచాయతీ, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశమైన నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో నియోజకవర్గంలో గల 107 గ్రామాలలో ఎక్కడైనా నీటి ఎద్దడి కలిగే అవకాశం ఉన్న గ్రామాలపై ఆరా తీశారు.అవసరం ఉన్న చోట తగు జాగ్రత్తలు ఇప్పటి నుంచే తీసుకోవాలని సూచించారు.అదే విధంగా పంచాయతీ శాఖ అధికారులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గాను ఇప్పటివరకు ఏయే ప్రపోజల్స్ పెట్టారు.. ఎంతవరకు నిధులు మంజూరయ్యాయన్న విషయంపై సుదీర్ఘంగా చర్చించారు.ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ చెరువులు,కాలువల నిర్వహణకు ఎంత ఖర్చు అవుతుందనేది చర్చించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### అనకాపల్లి లో ఘనంగా ప్రముఖ సినీ దర్శకులు

# అనిల్ రావిపూడి కి సత్కారం



**అనకాపల్లి, జనవరి 19 (మనసు లో మాట):** అనకాపల్లి రామచంద్ర థియేటర్ ప్రాంగణంలో సోమవారం ప్రముఖ సిని దర్శకులు అనిల్ రావిపూడి కి అభిమానులు ఘనంగా సత్కరించారు. మెగా స్టార్ చిరంజీవి కథా నాయకుడు గా నటించిన "మన శంకర వరప్రసాద్" చిత్రం సంక్రాంతి విన్నర్ గా నిలచి అన్ని ఏరియాల్లో విజయవంతం గా ప్రదర్శించబడుతున్న సందర్భంగా చిత్ర దర్శకులు అనిల్ రావిపూడి కు అనకాపల్లి రామచంద్ర థియేటర్ లో ప్రేక్షకులను కలుసుకొని తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా దర్శకులు అనిల్ రావిపూడి మాట్లాడుతూ మన శంకర వరప్రసాద్ చిత్రం అన్ని ఏరియాల్లో కొత్త రికార్డులు నెలకొల్పుతుందన్నారు. ప్రతి చిత్రాన్ని ఆదరిస్తున్నందుకు కృతజ్ఞతలు అన్నారు. అనకాపల్లి రామచంద్ర థియేటర్ లో మొదటివారం టౌన్ రికార్డు కలెక్షన్ వసూలు చేయడం సంతోషం అని అన్నారు . ఈ సందర్భంగా థియేటర్ ప్రొప్రైటర్ డి.వీ.వి. గోపాలరాజు దర్శక నిర్మాతలు సాహు గారపాటి ,అనిల్ రావిపూడి ను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో పంపిణీ దారులు అన్నపూర్ణ ఫిలింస్ సుబ్బయ్య , సురేష్ మూవీస్ వేణుబాబు, వెంకటేశ్వర థియేటర్ అధినేత మళ్ల వెంకట్రావు, సత్య నారాయణ థియేటర్ బుద్ద శ్రీను, అనకాపల్లి చిరంజీవి అభిమాన సంఘం నాయకులు గల్లా కొండలరావు,మళ్ల శ్రీను,బోడ్డేడ శ్రీనివాసరావు,తాడి రామకృష్ణ,కొమ్మోజు రాజు వెంకటేష్ అభిమాన సంఘం నాయకులు పోలమరశెట్టి చందు, రోషన్ కుమార్, రాము,రాయి వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.



## యోగి వేమన జయంతి వేడుకలు

**చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**



**అనకాపల్లి, టౌన్ జనవరి 19 మనసులో మాట..** ప్రజా కవి, సామాజిక సంస్కర్త యోగి వేమన జయంతిని పురస్కరించుకుని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ వేమన చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. వేమన తన పద్యాల ద్వారా సమాజంలోని మూఢనమ్మకాలను పారద్రోలి, మానవతా విలువలను చాటిచెప్పారని కొనియాడారు. అతి సామాన్యమైన భాషలో గంభీరమైన జీవిత సత్యాలను బోధించిన గొప్ప దార్శనికుడు వేమన అని పేర్కొన్నారు. వేమన అందించిన సందేశాలు నేటి సమాజానికి, ముఖ్యంగా యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గంలో నడవడం మనందరి బాధ్యత అని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, రమేష్, ఎస్సైలు రమణయ్య, ప్రసాద్, సురేష్ బాబు, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొని యోగి వేమనకు నివాళులర్పించారు.

## విశాఖ ఉత్సవ్‌లో స్థానిక కళాకారులకు అవకాశాలివ్వండి

**- జిల్లా కలెక్టర్‌కు అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు లేఖ**



**నర్సీపట్నం రూరల్, జనవరి 19, ( మనసులో మాట) :** ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక 'విశాఖ ఉత్సవ్' సంబరాల్లో స్థానిక కళాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కు ఒక లేఖ రాశారు. విశాఖ ఉత్సవ్ జరగనుండటం పట్ల స్పీకర్ అయ్యన్న హర్షం వ్యక్తం చేస్తూ, గతంలో జరిగిన ఉత్సవాల్లో స్థానిక కళాకారులను ప్రోత్సహిస్తూ జిల్లా యంత్రాంగం వారికి అవకాశాలు కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. నిన్న ఆదివారం స్థానిక కళాకారులు తనను కలిసి, ఉత్సవాల్లో తమ కళను ప్రదర్శించేందుకు అవకాశం ఇప్పించాలని వినతిపత్రం సమర్పించినట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు. వేలాది కళాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉందని, వారి కోరిక సమంజసమని స్పీకర్ అభిప్రాయపడ్డారు. ప్రధాన వేదిక వద్ద వీలు కాకపోయినా, వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ఇతర వేదికల వద్దనైనా స్థానిక కళాకారులకు అవకాశం కల్పిస్తే బాగుంటుందని ఆయన సూచించారు. కళాకారులు ఇచ్చిన వినతిపత్రాన్ని పరిశీలించి, గతంలో మాదిరిగానే వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు.

## సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనం

**- జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ప్రారంభం**



**అనకాపల్లి, జనవరి 19 (మనసు లో మాట);** కలెక్టరేట్ ఆవరణలో సోమవారం మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనకాపల్లి లో నిర్వహిస్తున్న సఖి వన్ స్టా ప్ సెంటర్ కు కేటాయించిన ప్రత్యేక వాహనాన్ని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు మరియు బాలికలు ఎదుర్కొనే హింస, వేధింపులు, వివక్ష వంటి సమస్యలకు తక్షణ సేవలు అందించడంలో సఖి వన్ స్టాప్ సెంటర్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. కొత్తగా ప్రారంభించిన ఈ వాహనం ద్వారా బాధితులకు తక్షణ చేరువ, కౌన్సిలింగ్, వైద్య, పోలీస్, న్యాయ సహాయం వంటి సేవలను వేగవంతంగా అందించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు ఎస్ సూర్య లక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ మోహినుద్దీన్, సబ్ ఇన్స్పెక్టర్ రాములమ్మ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగులను అక్కున చేర్చుకున్న ఇచ్చా ఫౌండేషన్

**- సేవలకు పలువురు ప్రశంస**



**అనకాపల్లి, జనవరి 19 (మనసు లో మాట):** అనకాపల్లి జిల్లా కొండకర్ల ఇచ్చా ఫౌండేషన్ లోని మానసిక వికలాంగులను అక్కున చేర్చుకున్న సేవలకు పలువురు ప్రశంసలు అందుతున్నాయి. చిరంజీవి తేజస్విని పుట్టినరోజు సందర్భంగా సోమవారం కొండకర్ల ఇచ్చా ఫౌండేషన్ లో మాతృభూమి సేవా సంఘం ద్వారా కుటుంబ సభ్యులు సతీష్ , హేమ దంపతులు మధ్యాన భోజనాలు ఏర్పాటు చేసి ఆ బాల బాలికల మధ్య వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇచ్చా ఫౌండేషన్ నిర్వాహకురాలు మధు తుగ్నట్ చేస్తున్న సేవలకు గాను మాతృభూమి సేవా సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు అల్లక రాజు ఘనంగా సన్మానించి, భగవద్గీత ను బహుకరించడం జరిగింది. ప్రధాన నిర్వాహకులు ఫిజియోథెరపీ పవన్ కళ్యాణ్ ను కూడా సత్కరించారు . ఈ సందర్భంగా అల్లక రాజు మాట్లాడుతూ మానసిక వైకల్యం ఉన్న ఇలాంటి పిల్లలను కన్నా తల్లి దండ్రులు వద్దనుకున్న మధు తుగ్నెట్ అమ్మలా వారందరినీ ఆదరిస్తున్న తీరు నిజంగా అభినందనీయమన్నారు. అలాగే ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వారికి కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి ఆశ్రమాలు నిర్వహించడం ఆర్థికంగా కూడా చాలా ఖర్చు శ్రమ తో కూడుకున్నదన్నారు. ఇదిలావుంటే శుభకార్యలయాలు లోను ఇతర సందర్భాలలో వారికి సహాయం చేయాలనుకునే వారు ఆశ్రమ నిర్వాహులను గాని, అనకాపల్లి మాతృభూమి సేవా సంఘం నిర్వాహకులు అల్లాక రాజు 9866770224 నందు గాని సంప్రదించవలని కోరారు. ఈ కార్యక్రమంలో మాతృభూమి సేవా సంఘం సభ్యులు అల్లాడ త్రినాథ్, పడాల సతీష్ , అల్లక రాజు , అల్లక శ్రీనివాస్ , ఎర్రవరం సతీష్ తదితరులు పాల్గొన్నారు .



### ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను

# రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

### నర్సింగబిల్లి పశువైద్యాధికారిణి... డాక్టర్ అల్ఫోన్సా జార్జ్

కశింకోట, జనవరి 19 మనసులో మాట..

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 31వ తేదీ వరకు జరగనున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని నర్సింగ్ బిల్లీ పశు వైద్యాధికారిణి డాక్టర్ అల్ఫోన్సా జార్జ్ అన్నారు. మండలంలోని సోమవారం గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని పాల సంఘం అధ్యక్షులు గూడుపు సూర్యప్రకాష్ ప్రారంభించారు. ఈ పశు ఆరోగ్య శిబిరంలో 21 పశువులకు గర్భకోస వ్యాధుల చికిత్స, 40 పెద్ద పశువులకు 32 లేగదూడలు కు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు 52 పశు పోషకులు పాల్గొన్నట్లు పశువైద్యాధికారిణి తెలిపారు. రేపు మండలంలోని విస్సన్నపేట , ఉగ్గిన పాలెం గ్రామాలలో జరిగే పశు ఆరోగ్య శిబిరాలు పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి కోరారు.

### విద్యుత్ టారిఫ్ ప్రతిపాదనలపై

# బహిరంగ విచారణ

### ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ లక్ష్మణరావు



**విజయనగరం, (మనసులోమాట) జనవరి 19:** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విద్యుత్ టారిఫ్ ప్రతిపాదనలపై ప్రజా అభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు విజయనగరం సర్కిల్ ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్స్) ఎం.లక్ష్మణ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విచారణలను హైబ్రిడ్ విధానంలో (ప్రత్యక్షంగా మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా) నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

షెడ్యూల్ ప్రకారం.. ఈ నెల 20వ తేదీన తిరుపతిలో, 22 మరియు 23 తేదీలలో విజయవాడలో, అలాగే 27వ తేదీన కర్నూలులో బహిరంగ విచారణలు జరుగుతాయి. ప్రతిరోజూ ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ప్రత్యక్ష పద్ధతిలో, తిరిగి మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 4:30 గంటల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాలను స్వీకరిస్తారు. ప్రజలకు సౌకర్యార్థం ఈ విచారణలను ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్), వాట్సాప్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. ఆసక్తి గల వినియోగదారులు విజయనగరంలోని విద్యుత్ భవన్ లేదా బొబ్బిలిలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయాలకు వెళ్లి తమ సూచనలను తెలియజేయవచ్చు. మరిన్ని వివరాల కోసం సూపరింటెండింగ్ ఇంజనీర్ (9440812447), టౌన్ ఈఈ (9440812449), రూరల్ ఈఈ (73825 85451) లేదా బొబ్బిలి ఈఈ (9440812450) నంబర్లను సంప్రదించాలని అధికారులు కోరారు.

### రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో

# 5 పిజిఆర్ఎస్ దరఖాస్తులు స్వీకరణ



**ఎస్. రాయవరం, జనవరి19,(మనసులో మాట):** అడ్డురోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం లో 5 దరఖాస్తులు అందినట్లు ఎఓ నాగరాజు తెలిపారు. కోట ఉరట్ల తదితరమండలాలు నుండి భూ సంబంధింత సమస్యలుపై ఫిర్యాదు లు అందినట్లు తెలిపారు. వీటిపరిష్కారం కోసం సంబంధిత తహశీల్దారుకు పంపినట్లు ఎఓ తెలిపారు.

### 19నుండి31వరకు పశువైద్యశిబిరాలు

# విజయవంతం చేయండి

### - డాక్టర్...సి.హెచ్. చైతన్య మణి

**కశింకోట, జనవరి 19 మనసులో మాట..** రాష్ట్ర ప్రభుత్వం రైతులు పశు పోషకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది.పశువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వాటి అకార మరణం లో జరిగే నష్టాన్ని నివారించేందుకు పశు బీమా పథకాన్ని ఒకేసారి అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది.ఈ మేరకు కసింకోట మండలంలో 19వ తేదీ నుండి 31వ తేదీ వరకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నామని డాక్టర్ సిహెచ్ చైతన్యమని తెలిపారు. దానిలో భాగంగా సోమవారం వెదురుపర్తి గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని వెదురుపర్తి గ్రామ సర్పంచ్ శనివాడ అరుణ,



ఎంపీటీసీ కొత్తెం రాము, కూటమి నాయకులు పందల ఎల్లయ్య నాయుడు, సగరపు సన్యాసి నాయుడు,కుకల రమణ, మదిని నాయుడు, మదిని అప్పారావు, బండి రామారావు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ 13 రోజులు పశువులకు ఉచిత పశు వైద్య పరీక్షలు నిర్వహించడం వలన 85 పశువులకు జ్వరము, జీర్ణ సమస్యలు ,గాయాలు వంటి వాటిని చికిత్స అందజేసాము.పరాన్న జీవుల నియంత్రణ కోసం 88 ఆవులకు మరియు దూడలకు నట్టల నివారణమందు , అంటువ్యాధుల రక్షణ కోసం 123 పశువులకు వ్యాక్సినేషన్ చేసారు.గర్భధారణ మరియు పాల ఉత్పత్తి, పసు పోషణ పై అవగాహన కల్పించడం వలన పశువుల పాల ఉత్పత్తి పెరిగి రైతులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు.

### అందరి పండుగలను

# కూటమి పండుగగా చేయకండి

### - వైఎస్ఆర్సీపీ నాయకులు... బొడ్డెడ శివ, కె.ఏం. నాయుడు

**అనకాపల్లి టౌన్ జనవరి 19 మనసులో మాట..** గౌరీ పరమేశ్వరుల పండుగలు అందరివని కానీ కూటమి పండుగలుగా మార్చడం ఏమిటని వైయస్సార్ సిపి నాయకులు బొడ్డెడ శివ, కె.ఏం.నాయుడు అన్నారు. పార్క్ సెంటర్ లో సోమవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశం లో రాష్ట్ర గవర కార్పోరేషన్ మాజీ డైరెక్టర్..81 వ వార్డ్ ఇంచార్జ్ బొడ్డెడ శివ 80 వ వార్డ్ ఇంచార్జ్ కె .ఏం నాయుడు మాట్లాడుతూ అనకాపల్లి పట్టణం లో



గవర పాలెం.. వేల్పుల వీధి..కుంచా వారి వీధి ప్రాంతాలు లో ఎన్నో ఏళ్ళు గా గౌరీ పరమేశ్వరుల పండుగ లు ఎంతో వైభవంగా ఆయా ప్రాంతాల్లో చాలా ఘనంగా నిర్వహిస్తూ రాష్ట్రం లో అనకాపల్లి కి ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారు పండగలు నిర్వహిస్తున్న కమిటీల వారు... ఎప్పుడూ కూడా అన్ని పార్టీల నాయకులను గౌరవిస్తూ.. పండుగ పాంప్లెట్ లో కూడా గెలిచిన ఓడిన కూడా అధికార పార్టీ.. ప్రతి పక్ష పార్టీ నేతల పోటో లు కూడా వేల్పుల వీధి.. కుంచావారి వీధి పాంప్లెట్ లలో కూడా అదే గౌరవం పాటిస్తున్నారు.. లాస్ట్ ఇయర్.. యీ ఇయర్ కూడా మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ పోటో కానీ మాజీ ఎంపీ కాంద్రేగుల సత్యవతి పోటో కానీ వైఎస్ఆర్సిపి అనకాపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త మలశాల భరత్.. కానీ ప్రస్తుత అనకాపల్లి పార్లమెంట్ నియోజక వర్గ సమన్వయ కర్త బొడ్డెడ ప్రసాద్ పోటో కానీ వెయ్యక పోవడం వల్ల వైసీపీ నాయకులు గా మాకు ఎంతో ఆవేదన కలిగించింది...ఏ పార్టీ కి అధికారం శాశ్వతం కాదు... ఎవ్వరు అధికారం లో ఉన్నా కమిటీ సభ్యులు మాత్రం అన్ని పార్టీల నాయకులను గౌరవం గా చూడాలి.. యిది కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న పండగ కాదు.. మన గవర పాలెం పండగ. అందరి పండగ.. రాష్ట్రం లో ఎంతో పేరున్న పండగ.. యింత గొప్ప పండగ వివాద రహితం గా చూడవలసిన భాధ్యత అందరిది.. అని అన్నారు.. యీ పత్రికా సమావేశ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గవర పాలెం లో ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## కుశర్లపూడి పురవీధుల్లో గౌరీపరమేశ్వరుల సారె ఊరేగింపు

**రోలుగుంట మనసులో మాట, జనవరి 19..** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం కుశర్లపూడి, సాంప్రదాయ హైందవ ఉత్సవాల సందర్భంగా గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. సోమవారం సాయంత్రం ప్రారంభమైన ఈ కార్యక్రమం గ్రామ పురవీధులను దైవిక



భక్తి వాతావరణంతో నింపింది. తలపై ఘట్టాలతో సారెలు ధరించిన మహిళలు శక్తి వేషాల్లో మార్గదర్శకులుగా మారి, తీన్మార్ డప్పులతో, మేళతాళాలతో,బాణాసంచాల మధ్య ఊరేగించారు. పురవీధుల్లో భక్తి రాగాలతో ఎంతో ఉత్సాహంగా సాగింది. బంధుమిత్రులతో కుటుంబ సమేత యువతి యువకులతో, పిల్లలు, వృద్ధులు సహా గ్రామ అశేష జనవాహిని ఈ దైవిక ఊరేగింపు ఆదర్శంగా నిలిచింది. అనంతరం నిమజ్జనోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. "ఈ ఉత్సవం మా హైందవ సంస్కృతి సాంప్రదాయాలు గ్రామ ప్రజల మధ్య ఉట్టిపడేలా మహిళల భాగస్వామ్యం అద్భుతం అని గ్రామ సర్పంచ్ మడ్డు అప్పలనాయుడు తెలిపారు.ఈ సారె ఊరేగింపు గ్రామ సామరస్యాన్ని పెంచి, పురాతన సంప్రదాయాలను కొత్త తరానికి అందించే మైలురాయిగా నిలిచింది. అనంతరం గౌరీ పరమేశ్వరులను కోనేటి వద్ద సాగనంపడానికి వచ్చిన భక్తులకు సుమారు వెయ్యి మందికి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడ్డు అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ కొల్లి సన్యాసినాయుడు, పెద్దింటి అమ్మ తల్లి ఉత్సవ కమిటీ చైర్మన్ కిల్లాడ అప్పల జ్యోతి నాయుడు, గొర్లి రమణ, ఎస్ పెద్ది నాయుడు, కేతిరెడ్డి సుధాకర్ నాయుడు,సబ్బవరపు కాశి, గొల్లు గోవింద, గొర్లి నారాయణరావు పెద్దలు గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 19 నుండి 31వరకు ప్రత్యేక పశు ఆరోగ్య శిబిరాలు






**గూడెం/సీలేరు,జనవరి19:(మనసు లో మాట)..** గూడెం కొత్త వీధి న్యూస్ ప్రభుత్వం వారు ప్రత్యేక ఆదేశాల మేరకు రాష్టంలో జనవరి 19 నుండి 31 వరకు ప్రత్యేక పశు ఆరోగ్య శిభిరాలు నిర్వహణలో భాగంగా మండలంలో 3టీమ్లులుతో ప్రత్యేక వైద్యబృందాలను గా ఏర్పాటుచేది మండలం మొత్తం 13 మెగా పశువైద్య శిభిరాలు నిర్వహణ చేసే విదంగా ఆదేశాలు జరిచేయటం జరిగింది దీనిలో భాగంగా తేది 19-1-2026 న రింతాడ పంచాయితీ ముల్లమెట్ట గ్రామం లో మెగా పశువైద్య శిభిరంనిర్వహించటం జరిగింది, ఈ కార్యక్రమంలో 125 పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు, 128కోళ్లకు రానికెట్ వ్యాధి కీ సంబందించిన టీకాలు , 183 మేకలకు గోట్ పాక్స్, 90 గొర్రెలకు షీప్ పాక్స్,ముందస్తు టీకాలు వేయటం జరిగింది అలానే అన్ని పశువులకు పాముల మందు పంపిణి చేయటం జరిగింది. ఇందులో భాగంగా 10 పశు వులకు 30000 రూపాయలకు బీమా సౌకర్యం కేవలం 298(15% రైతువాటా) ( 85% ప్రభుత్వ సబ్సిడీ ) రూపాయలు తో 3 సంవత్సరాలకు, భీమాసౌకర్యం కలిపించటం జరిగింది అలానే మేకలకు గొర్రెలకు కేవలం 27రూపాయలుతో, 2000 రూ "బీమా ఒక సంవత్సరం పాటు 15 మేకలకు గొర్రెలకు కల్పించటం జరిగింది.పూర్తిగా 100% సబ్సిడీ తో పశుగ్రశాలను రైతులు తప్పకుండా గ్రామీణ ఉపాధి పథకం . ద్వారా సాగుచేసుకోవచ్చు అని పశు వైద్యాధికారి లోకుల రమేష్ తెలిజేశారు, ఈ వైద్య శిబిరాలను, మరియు బీమా సౌకర్యాన్ని రైతులందరు వినయోగించుకోవాలని తెలియజేసారు ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ మడపాల సోమేశ్ కుమార్ మరియు పిషా సెక్రెటరీ జనసేన నాయకులు గబుళంగి గణేష్ గారు పాల్గొన్నారు మరియు పశువైద్య సిబ్బంది జీయా జేబీవో,రజని, ఏ హెచ్ ఏ ఎస్ శశికాంత్, కృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు

# రింతడా తీములబంధలో వీధిలైట్లు ఏర్పాటు

**గూడెం/ సీలేరు జనవరి 19:(మనసు లో మాట).** గూడెం కొత్త వీధి మండలం న్యూస్ మండలంలో రింతడా పంచాయతీ కి చెందిన తీములబంధ,ఈదులబంధ గ్రామంలో సోమవారం నూతన వీధిలైట్లను పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది. రింతడా ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్, పెసా ఉపాధ్యక్షుడు గెమ్మెల కోటి బాబు సమక్షంలో పంచాయతీ విద్యుత్ సిబ్బంది అర్జున్ నూతన లైట్లు అమర్చారు.రాత్రి వేళల్లో గ్రామంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని గ్రామాలలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయనున్నామని ఉప సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నేత పాతున లక్ష్మణ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# రెల్లి కార్పొరేషన్ ప్రకటించకుండా ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ ప్రకటించడం అన్యాయం

### రాష్ట్ర రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు పాపారావు

**నర్సీపట్నం రూరల్, జనవరి 19, ( మనసులో మాట) :** రాష్ట్ర ప్రభుత్వం రెల్లీ కార్పొరేషన్ ప్రకటించకుండా ఎస్సీ కార్పొరేషన్ యాక్షన్ ప్లాన్ ప్రకటించడం తీరని అన్యాయమని, రెల్లి లకు న్యాయం జరిగే వరకూ ఆందోళనలు చేయడానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని రాష్ట్ర రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు ఎర్రంశెట్టి పాపారావు అన్నారు. సోమవారం మండలంలోని చెట్టుపల్లిలో రెల్లి నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ, రెల్లి లు వెనుకబడిన సంగతి తెలిసి కూడా ప్రభుత్వం ఎస్సీలలో మిగిలిన కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి చైర్మన్లను డైరెక్టర్లను ఏర్పాటు చేసిందన్నారు. వారితోపాటు రెల్లి లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం మరచి నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఇప్పటికైనా రెల్లిల వెనుకబాటు తనాన్ని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , సంబంధిత మంత్రులు వెంటనే రెల్లి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు , చైర్మన్, డైరెక్టర్లను ఏర్పాటు చేసి తగిన నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు బంగారి నాయుడు, బంగారి రాజు పాల్గొన్నారు.

# బీబీ పట్నంలో అంగరంగ వైభవంగా గౌరీ పరమేశ్వరుల తీర్థ మహోత్సవం



**రోలుగుంట మనసులో మాట జనవరి 19..** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం బివిపట్నం గ్రామ పెద్దలు సర్పంచ్ విశ్వేశ్వరావు ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ గౌరీ పరమేశ్వరుల తీర్థ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సంక్రాంతి పండుగ పురస్కరించుకొని గ్రామంలో బంధుమిత్రులతో కలిసి గ్రామస్తులు మహిళలు యూత్ యువతీ యువకులు భక్తులు ఆ గౌరీ పరమేశ్వరులకు మెక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎంతో ఆహ్లాదకరమైన పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు కోలాటాలు భజన బృందాలు బుర్రకథ నేల డ్యాన్సులు తీన్మార్ డప్పులతో డీజే స్టెప్పులతో స్వామివారిని సాగనంపారు. అనంతరం భక్తులకు గ్రామస్తులకు భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు గ్రామస్తులు యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం విద్యుత్ డివిజన్ ఈ ఈ గా రామకృష్ణ బాధ్యతల స్వీకరణ



**నర్సీపట్నం రూరల్, జనవరి 19, ( మనసులో మాట) :** నర్సీపట్నం డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఎస్ రామకృష్ణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన అనకాపల్లి జిల్లా కసింకోట నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటి వరకు నర్సీపట్నం విద్యుత్ శాఖ ఈఈ గా పనిచేసిన ఏ వి ఎస్ ఎం అప్పారావును అనకాపల్లికి బదిలీ చేశారు. సోమవారం పెద్ద బొడ్డేపల్లిలోని విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన ఆయనకు విద్యుత్ శాఖ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వినియోగదారుల నుండి అందిన ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. డి ఈ ఈ కె.వి త్రినాధరావు, ఏ ఈ మనోజ్, సిబ్బంది పాల్గొన్నారు.

# డిగ్రీ విద్యార్థులకు అవగాహన సదస్సు



**అచ్చుతాపురం జనవరి 19 మనసులో మాట..** అచ్యుత డిగ్రీ కళాశాలలో పీజీ చదువుల మీద మరియు రీసెర్చ్ మీద డిగ్రీ విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి ఐఐటి ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. సోమేశ్వరరావు విచ్చేశారు. వారు డిగ్రీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్నత చదువులతో మంచి భవిష్యత్తు ఉందని డిగ్రీ తర్వాత విద్యార్థులు విద్యను ఆపకుండా పీజీలో ఉన్న అవకాశాలు రీసెర్చ్ చేయడం వల్ల కలిగే లాభాలు వివరించారు ఏ పరీక్షకు ఏ ఏ ఎగ్జామ్స్ ఎలా ప్రిపేర్ అవ్వాలని తెలియపరిచారు తాను కూడా సామాన్య కుటుంబం నుంచి వచ్చి ఐఐటీలో ప్రొఫెసర్ గా ఉండి ఎంతో మంది విద్యార్థులను రీసెర్చ్ స్కాలర్స్ గా తయారు చేస్తున్నామని తెలియపరిచారు విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో అచ్యుత విద్యాసంస్థల కరస్పాండెంట్ పల్లి శేషగిరిరావు రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిహెచ్ మల్లేశ్వరరావు లెక్చరర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## గొల్లపాలెంలో ఉచిత పశు వైద్య శిబిరాలు

**- డాక్టర్ నూకేష్**

**రోలుగుంట మనసులో మాట జనవరి 19..** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలంలో పలు గ్రామాలలో ఉచిత ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెలాఖరు వరకు నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలును గొల్లలపాలెంలో ప్రారంభించారు. డా.నూకేష్,డా.దమయంతి, సర్పంచ్ విసారపు రమణాజీ ప్రారంభించారు.అందులో భాగంగా సోమవారం దిబ్బలపాలెం మరియు ఆర్ల గ్రామాల్లో రెండు బృందాలుగా వెటర్నరీ సిబ్బంది సుమారు 197 పశు వులకు మందులు పంపిణీ చేపట్టారు.శిబిరంలో మందులు, వాక్సినేషన్,నట్టల నివారణ,ఎద మందులు, వైద్య సేవలు ఉచితంగా అందచేస్తామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పశు వైద్య అధికారులు మాట్లాడుతూ ఈ పశు ఆరోగ్య శిబిరాలు ఈ నెలాఖరు వరకు వివిధ మారుమూల గ్రామాల్లో జరుగుతాయని ఈ సేవలును రైతులు సద్వినియోగం చేసుకునేలా పత్రికా ప్రతినిధులును,ప్రజా ప్రతినిధులు, అభ్యుదయ రైతులు సహకరించవలసినదిగా కోరారు.

## విద్యుత్ షాక్ నుంచి బయటపడ్డ లైన్మెన్ పరదేశి

**నడవలేని పరిస్థితిలో కుటుంబ ఆవేదన ప్రభుత్వ సహాయం కోరుతున్న గ్రామస్తులు**



**పాడేరు రూరల్, జనవరి 19 (మనసులో మాట)** పాడేరు మండలం వంట్లమామిడి పంచాయతీ పరిధిలోని మలకపాలెం గ్రామానికి చెందిన పోల్ల పరదేశి (55) విద్యుత్ షాక్కు గురై ప్రాణాపాయం నుంచి బయటపడిన ఘటన స్థానికంగా కలచివేసింది. పరదేశి గత 20 సంవత్సరాలుగా పాడేరు విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ విధానంలో లైన్మెన్గా పనిచేస్తూ, పంచాయతీ పరిధిలోని ప్రజలకు రాత్రి, పగలు తేడా లేకుండా విద్యుత్ సేవలు అందిస్తూ విధులు నిర్వహిస్తున్నారు. కుటుంబ సభ్యులు ముగ్గురు ఉండగా, ఆ కుటుంబం పూర్తిగా ఆయన ఆదాయంపైనే ఆధారపడి ఉంది. గత రెండు నెలల క్రితం రాత్రి సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో, ప్రజలకు వెంటనే వెలుగు అందించాలనే బాధ్యతతో చీకట్లో లైన్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురయ్యారు. తీవ్ర షాక్కు లోనైనా అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడి మృత్యుంజయుడిగా నిలిచారు.
అయితే ప్రస్తుతం ఆయన నడవలేని పరిస్థితిలో ఉండటంతో, కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి లైన్మెన్ పరదేశి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. ఈ ఘటనను తెలుసుకున్న అల్లూరి జిల్లా ఉద్యమకర్త జనపరెడ్డి అప్పారావు స్వయంగా పరదేశిని పరామర్శించి, ప్రభుత్వం నుంచి తగిన న్యాయం, సహాయం అందేలా కృషి చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు మంత్రి కొల్లు రవీంద్ర నేడు రాక ..

**రూ. 2 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన...**
**జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు : జూరెడ్డి**



**కె కోటపాడు, జనవరి 19 (మనసులో మాట):** పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రి కొల్లు రవీంద్ర వస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జూరెడ్డి రాము స్థానిక విలేకరులకు తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉదయం సుమారు రెండు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేందుకు భూగర్భగనుల మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లి రవీంద్ర వస్తున్నట్లు జూ రెడ్డి తెలిపారు. కింతాడ పంచాయతీ బొట్టవానిపాలెంలో మంగళవారం ఉదయం 10 గంటలకు 20 లక్షల రూపాయల సిసి రోడ్లను ప్రారంభిస్తారని, అనంతరం గొండుపాలెం గ్రామం నుండి రొంగల్ నాయుడుపాలెం రూ. 1 కోటి 65 లక్షల రూపాయలతో తారు రోడ్డు నిర్మాణపు పనులకు స్థానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి కూటమి నాయకులతో ప్రారంభిస్తారని అన్నారు. అనంతరం రొంగళి నాయుడు పాలెం గ్రామంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు జూ రెడ్డి రాము విలేకరులకు తెలిపారు.

## ఆలయాల నిర్మాణానికి దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత
# ఉచితంగా రాతి విగ్రహాల పంపిణీ



**కొయ్యూరు జనవరి 19 (మనసులో మాట):** భక్తి మార్గంలో నడవాలనుకునే గ్రామీణ ప్రాంత ప్రజలకు, నూతనంగా ఆలయాలు నిర్మించుకోవాలనుకునే భక్తులకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఒక తీపి కబురు అందించింది. ఏ గ్రామంలోనైనా ఆలయం ఉండి విగ్రహం లేకపోయినా, లేదా కొత్తగా హనుమంతుడు లేదా అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించాలనుకున్నా.. అటువంటి వారికి పూర్తి ఉచితంగా రాతి విగ్రహాలను అందజేయనున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు ప్రకటించారు.
**దరఖాస్తు చేసుకునే విధానం:** విగ్రహాలు కావాలనుకునే గ్రామస్థులు ఈ క్రింది సూచనలను పాటించవలసి ఉంటుంది
**వీడియో విన్నపం:** గ్రామస్థులందరూ కలిసి తమ గ్రామంలో విగ్రహం యొక్క ఆవశ్యకతను వివరిస్తూ ఒక వీడియో తీయాలి.
**పూర్తి వివరాలు:** వీడియోలో గ్రామం పేరు, మండలం, జిల్లా మరియు విగ్రహం ప్రతిష్ఠించబోయే స్థలం యొక్క పూర్తి వివరాలను స్పష్టంగా తెలియజేయాలి.
**సంప్రదింపు నంబర్లు:** వాట్సాప్ ద్వారా వీడియో పంపేటప్పుడు గ్రామానికి చెందిన ఇద్దరు లేదా ముగ్గురు ముఖ్య వ్యక్తుల ఫోన్ నంబర్లను తప్పనిసరిగా జతపరచాలి.
**సంప్రదించాల్సిన వివరాలు:** ఈ అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకునే వారు మరిన్ని వివరాల కోసం మరియు వీడియోలు పంపడం కోసం ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు:
**ఫోన్ నంబర్లు:** 9492673017, 6281748119
**ప్రతినిధి:** డి.వి.డి. ప్రసాద్, ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి, కొయ్యూరు మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా.
ధర్మ ప్రచారంలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని భక్తులు, గ్రామ పెద్దలు సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ సభ్యులు డివిడి ప్రసాద్ తెలిపారు.

# పర్యాటక అభివృద్ధికి రుణాలు ఇప్పించండి

**కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ల సమీక్ష సమావేశంలో డిసిసిబి చైర్మన్ కోరిన టిడిపి పాడేరు ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి**



**పాడేరు రూరల్ జనవరి 19 (మనుసులో మాట)..** పాడేరు డివిజన్ పూర్తిగా పర్యాటక సంబంధిత ప్రాంతమని ఇక్కడ పర్యాటక అభివృద్ధి కోసం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ) రుణాలు అందిస్తే ఆదివాసి రైతులకు మరింత మేలు చేసిన వాళ్ళు అవుతారని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. పాడేరులోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయంలో సోమవారం పాడేరు డివిజన్ 11 మండలాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉమ్మడి విశాఖ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కోన తాతారావు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఈశ్వరి మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కేవలం రైతులకు మాత్రమే రుణాలు ఇస్తాయని, రైతులు మాత్రమే ఇక్కడ ఖాతాదారులుగా ఉంటారని భ్రమలు ప్రజల్లో ఉన్నాయని వాటిని తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులతో పాటు సాధారణ ప్రజలకు కూడా ఇందులో ఖాతాలు తెరుచుకునే అవకాశం ఉందని విషయంపై అవగాహన కల్పించాలని అన్నారు. చాలామందికి దీనిపై అవగాహన లేకే డిసిసిబిలో ఖాతాదారుల సంఖ్య తక్కువగా ఉంటుందన్నారు. గిరిజన ప్రాంతంలో డీకేటి పట్టా, ఆర్ ఒ ఎఫ్ ఆర్ పట్టా భూములకు కూడా రుణాలు ఇస్తుందన్న విషయంపై రైతులకు తెలియజేయాలన్నారు. చాలాచోట్ల రీ సర్వే అయ్యి రాజముద్ర ఉన్న పాస్ పుస్తకాలు ఉంటేనే కొత్త లోన్లు మంజూరు చేస్తారనే విషయం విస్తృతంగా ప్రచారం జరుగుతుందని ఇది నిజం కాదనే దానిపై పిఎసిఎస్ చైర్మన్లు, కార్యదర్శులు, ఇతర సిబ్బంది విస్తృత స్థాయిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. లోన్ తీసుకున్న ప్రతి గిరిజనులు కచ్చితంగా తిరిగి చెల్లిస్తారని అయితే పర్యాటకంపై ఎక్కువ రుణాలు ఇస్తే రైతులకు ఆదాయం పెరుగుతుందని రుణాలు చెల్లించేందుకు కూడా వెసులుబాటు ఉంటుందన్నారు. ప్రజలతో ప్రజాప్రతినిధులకే ఎక్కువ సత్సంబంధాలు ఉంటాయని అందువల్లనే డిసిసిబికి రాజకీయ ప్రతినిధులను చైర్మ న్లుగా ప్రభుత్వం నియమిస్తుందన్నారు. మిగతా బ్యాంకుల మాదిరి కేవలం వ్యాపారం మాత్రమే కాకుండా రైతు ప్రయోజనాల కోసం పనిచేసే ఏకైక బ్యాంకు ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకులన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి సీఈఓ వర్మ , జనరల్ మేనేజర్ డి శ్రీనివాసరావు , పాడేరు మేనేజర్ వై. శ్రీనివాసరావు , జి సి సి డైరెక్టర్, డిసిసిబి మాజీ డైరెక్టర్ బొర్ర నాగరాజు , పాడేరు పి ఎస్ సి ఎస్ చైర్మన్ దప్పోడి వెంకటరమణ, చింతపల్లి పిఎసిఎస్ చైర్మన్ గెమ్మిలి అబ్బాయి నాయుడు డుంబ్రిగూడ పి ఏ సి ఏస్ చైర్మన్ పాంగి సుబ్బారావు,అరకు పెట్టెలి రాము, హుకుంపేట మోహన్ దాస్ జీకే విధి ముట్టడం నూకరాజు, కొయ్యూరు సాంబమూర్తి, పెదబయలు ప్రసాద్, ముంచంగిపుట్టు బాబ్జి గారు, తోపాటు ఇతర మండలాల చైర్మన్లు, కార్యదర్శులు, డ్వాక్రా సంఘాల సభ్యులు హాజరయ్యారు.

# నేడు ప్రసన్నాంజనేయ స్వామి వార్షిక మహోత్సవం

**- ముస్తాబైన దేవాలయం**



**నక్కపల్లి, జనవరి 19, మనసులో మాట..** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలోని ఉద్దండ పురం గ్రామంలో గల ప్రసన్నాంజనేయ వార్షిక మహోత్సవం నేడు జరగనున్నది. అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ చైర్మన్ పొడగట్ల రమణ (అబ్బాయి మాస్టర్) తోపాటు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ప్రసన్నాంజనేయ స్వామి జాతర మహోత్సవానికి జరిగే కార్యక్రమాల వివరాలు ఇలా 20వ తేదీ మంగళవారం ఉదయం 7 గంటల నుండి స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమం మొదలవుతుందని అన్నారు. ఉదయం 8-30 గంటల నుండి భజనలు, "కేరళ వాయిద్యాలుతో " స్వామివారి ఉత్సవ విగ్రహం గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం 4-00 గంటల నుండి రాత్రి 8-00 గంటల వరకు సీతంపాలెం గ్రామ వారిచే " శ్రీ కృష్ణ కోలాటం " కార్యక్రమము జరుగుతుందని, రాత్రి 8-30 గంటల నుండి ఎం వి ఆర్ డాన్స్ ఈవెంట్, ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో "డ్యాన్స్ ఈవెంట్ " కూడా ఉంటుందని తెలిపారు. రాత్రి 11-00 గంటల నుండి విజయనగరం వారిచే "బుర్రకథ " కార్యక్రమం లైటింగ్ ఏపీ సౌండ్స్, ఉద్దండపురం రాత్రి 11-30 గంటల నుండి ఉద్దండపురం, సామర్లకోట, సీతారామపురం, వేమగిరి, రాజుపేట, నెల్లిపూడి, జానకయ్యపేట గ్రామలు వారిచే "తప్పెడుగుళ్లు" కార్యక్రమాలు అత్యధిక వైభవంగా జరుగుతాయని చెప్పారు. అలాగే 21వ తేదీ బుధవారం ఉదయం నుండి కూడా స్వామివారి అన్న ప్రసాదం కార్యక్రమం భారీ ఎత్తున జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలన్నీ కూడా గ్రామంలో ఉన్న గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు, ప్రజలు సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందని ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అలాగే స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్వామివారిని దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు.

# రైతులకు అన్ని రకాల సేవలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**పాడేరు పరిధిలో 11 పీఏసీఎస్ అధ్యక్షులు, సీఈఓలతో డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు సమావేశం**



హుకుంపేట (పి ఏ సి ఎస్) సిబ్బందితో మాట్లాడుతున్న చైర్మన్

**పాడేరు రూరల్ జనవరి 19 (మనసులో మాట)..** ఉమ్మడి విశాఖపట్నం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డీసీసీబీ) చైర్మన్ కోన తాతారావు అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని పాడేరు బ్రాంచ్ పరిధిలో ఉన్న 11 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పి ఏ సి ఎస్) అధ్యక్షులు మరియు సీఈఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సూచనల మేరకు అల్లూరి జిల్లాలోని రైతులందరికీ అన్ని రకాల సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి రైతులకు మంచి గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటు, వారు పండించే అన్ని పంటలకు రుణ సదుపాయాలు కల్పించే విధంగా రైతుల అవసరాలను నేరుగా తెలుసుకుని (పి ఏ సి ఎస్ ల ద్వారా సేవలు అందించాలన్నా రు. క్రాప్ రుణాలు,(ఆర్ ఓ ఎఫ్ ఆర్) పట్టాల ఆధారిత రుణాలు, ఎస్ హెచ్ జి రుణాలు, కమర్షియల్ లోన్లు, ఉద్యోగి ష్యూరిటీ లోన్లు, అలాగే ఆప్కాబ్, నాబార్డ్ సహకారంతో స్వయం ఉపాధి పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి (పి ఎ సి ఎస్) ద్వారా ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్లు ( ఎఫ్ పి ఓ ఎస్) ఏర్పాటు చేసి రైతులకు మరిన్ని సేవలు అందించాలని తెలిపారు.
(పి ఏ సి ఎస్) లను లాభాల దిశగా నడిపించేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించేందుకు అన్ని (పి ఏ సి ఎస్ అధ్యక్షుల నుండి వారి విలువైన సూచనలు, సలహాలను సేకరించినట్లు చెప్పారు.
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన" కింద ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని గృహాలకు సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయాలని, అలాగే ఖాళీ స్థలాల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకు ద్వారా రుణ సదుపాయాలు అందిస్తామని వెల్లడించారు. అలాగే డ్రిప్ ఇరిగేషన్, ట్రాక్టర్ల కొనుగోలుకు కూడా రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు.
డీసీసీబీ మరియు (పి ఏ సి ఎస్ల ద్వారా రుణాలు పొందిన రైతులకు (ఎన్ సి డి సి) ఐ టి డి ఎ గిరిజన కార్పొరేషన్ ద్వారా సబ్సిడీలు పొందే అవకాశం ఉందని వివరించారు. డ్వాక్రా సంఘాలు, గ్రూపులకు తక్కువ వడ్డీ రేట్లతో రుణాలు అందిస్తున్నామని, ఇతర బ్యాంకులతో పోలిస్తే డీసీసీబీ ద్వారా అత్యల్ప వడ్డీతో, ఎటువంటి ప్రాసెసింగ్ ఫీజు లేకుండా రుణాలు మంజూరు చేస్తున్నామని స్పష్టం చేశారు.
ఈ పర్యటనలో భాగంగా హుకుంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించిన కోన తాతారావు అక్కడి గిరిజన రైతులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ డీవీఎస్ వర్మ, 11 (పి ఏ సి ఎస్ అధ్యక్షులు, జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, నోడల్ ఆఫీసర్ రామకృష్ణ, బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసరావు, ఫీల్డ్ ఆఫీసర్ సురేష్, చైర్మన్ తంగుల మోహన్ దాస్, డైరెక్టర్లు వంతల గాసన్న, కొర్ర సరస్వతి, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

**- 18 నుంచి 21 వరకు జరిగే ప్రచార ఆందోళనలను జయప్రదం చేయాలి**
**- సీపీఎం పార్టీ హుకుంపేట మండల కమిటీ పిలుపు**

**హుకుంపేట జనవరి 19 (మనసులు మాట )..** హుకుంపేట మండలం మేరకచింత గ్రామంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వి. లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో ఇంటింట ఉపాధి ప్రచార ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి, కొత్త చట్టాన్ని తీసుకురావడం ద్వారా భవిష్యత్తులో ఉపాధి హక్కునే పూర్తిగా రద్దు చేసే కుట్రకు పాల్పడుతోందని ఆరోపించారు. కొత్త చట్టం వల్ల గ్రామీణ కార్మికులకు భరోసా లేకుండా పోతుందని, అందువల్ల గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కపట నాటకాలను ప్రజలకు తెలియజేయడానికే సీపీఎం పార్టీ కేంద్ర కమిటీ ఇంటింట ఉపాధి ప్రచార ఆందోళన కార్యక్రమానికి పిలుపునిచ్చిందని తెలిపారు. ఆ పిలుపులో భాగంగా ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు హుకుంపేట మండలంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రచార ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను ప్రజలంతా జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి. నాగరాజు, దేవయ్య, బి. కొండబాబు, రామకృష్ణ, సింహాచలం, పందన్న, రాజారావు, తౌడమ్మ తదితరులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అప్పన్న వలస సెంట్రలో ఆర్టీసీ బస్సు బోల్తా

**పలువురికి గాయాలు**

**విజయనగరం (మనసులోమాట) జనవరి 19:** డ్రైవర్ కి ఫీట్స్ రావడం తో ఈ ప్రమాదానికి ప్రధాన కారణం... పలువురికి తీవ్ర గాయాలు రాజాం మీదుగా చీపురుపల్లి కి వస్తున్న ఆర్టీసీ బస్సు గరివిడి మండలం అప్పన్నవలస సెంటర్ కి వచ్చేసరికి ఆర్టీసీ డ్రైవర్ కి ఫీట్స్ రావడంతో ఆర్టీసీ బస్సు రోడ్డు పక్కన వున్నా పొలంలో బోల్తా పడింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న కొంతమంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి...వివరాలు వఅఝ్రుఅందవలసి వున్నాయ్.

## హుకుంపేట మండలంలో పశు ఆరోగ్య శిబిరాల నిర్వహణ



**హుకుంపేట జనవరి 19 (మనుసులో మాట)..** మండలంలోని స్థానిక పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో తేదీ 19-01-2026 నుండి 31-01-2026 వరకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు హుకుంపేట పశు సంవర్ధక అధికారి డా. చరణ్ సోమవారం తెలిపారు. హుకుంపేట మండలం గడికించుమండా పంచాయతీ పరిధిలోని నీలంపుట్టు గ్రామం మరియు భీమవరం గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. శిబిరాల ద్వారా 242 గొర్రెలకు షీప్ పాక్స్ టీకాలు, 246 చిన్న జీవాలకు, 101 పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ జరిగిందన్నారు. అదేవిధంగా రైతులను ఉద్దేశించి హుకుంపేట పశు సంవర్ధక అధికారి డా. చరణ్ మాట్లాడుతూ ప్రస్తుతం పశు సంవర్ధక శాఖ ద్వారా అమలులో ఉన్న పశు భీమా, బహువార్షిక పశుగ్రాస సాగు, పశు కిసాన్ క్రెడిట్ కార్డులు, నాణ్యమైన ఇన్పుట్స్ సరఫరా వంటి ప్రభుత్వ పథకాలపై వివరించారు. రైతులందరూ ఈ పథకాలను తప్పనిసరిగా వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు.

## ఉపమాక వెంకన్న పెళ్లికి ఘనంగా పెండ్లిరాట ఉత్సవం



**నక్కపల్లి జనవరి 19 మనసులో మాట..** తిరుమల తిరుపతి దేవస్థానముల అనుబంధ దేవాలయమైన అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతము పై స్వయం వ్యక్తం గా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి వార్షిక తిరు కళ్యాణ మహోత్సవములలో భాగంగా సోమవారం ఉదయం సాంప్రదాయబద్ధంగా నిర్వహించే పెండ్లి రాట ఉత్సవము ఘనంగా నిర్వహించారు. మాఘ శుద్ధ పాడ్యమి ఉత్తరాషాడ నక్షత్ర యుక్త మీన లగ్నముందు ముహూర్తాన్ని అనుసరించి ఉదయం 11 గంటలకు స్వామివారి ఆలయంలో పెండ్లిరాట ఉత్సవాన్ని దేవస్థానం అర్చక సిబ్బంది నిర్వహించారు.
ఫిబ్రవరి 27వ తేదీ శుక్రవారం స్వామివారి వార్షిక కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న నేపథ్యంలో ముందుగా ఈ పెండ్లి రాట ఉత్సవాన్ని నిర్వహించడం పూర్వం నుంచి వస్తున్న ఒక సాంప్రదాయమని ఆలయ ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు తెలిపారు. స్వామివారి ఆలయంలో జరిగే ఉత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## లేబర్ రవాణాకు గూడ్స్ వాహనాలు వినియోగం పై కేసు నమోదు



రాంబిల్లి జనవరి 19 ( మనస్సు లో మాట ) రాంబిల్లి మండల పరిధిలోని వివిధ కంపెనీలకు లేబర్ను రమణ చేసేందుకు గూడ్స్ వాహనాలు వినియోగించడంపై సోమవారం రాంబిల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా 5 వాహనాలను సీజ్ చేసి వాటిపై కేసులు నమోదు చేశారు. లేబర్ ను రవాణా చేసేందుకు గూడ్స్ క్యారియర్ వాహనాలు వినియోగం చట్ట విరుద్ధమని స్టేషన్ హెడ్ ఆఫీసర్ నర్సింగరావు అన్నారు. భవిష్యత్తులో లేబర్ క్యారేయింగ్ కోసం గూడ్స్ వాహనాలను వినియోగించే కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లేబర్ భద్రతను దృష్టిలో పెట్టుకుని అన్ని నీమాలను పాటిస్తూ అనుమతితో కూడిన వాహనాలనే కార్మిక రవాణాకు వినియోగించాలని ఆయన సూచించారు.



## ఘనంగా వేమన 163 వ జయంతి

### జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

పాడేరు జనవరి 19 ( మనసులో మాట ):
పాడేరు కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి ప్రజా కవి, సమాజ సంస్కర్త యోగి వేమన 163వ జయంతి ఉత్సవాలను కలెక్టర్,జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ శ్రీ ఏ.ఎస్. దినేష్ కుమార్ వేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక చైతన్యం, వేమన పద్యాలు కేవలం సాహిత్యం మాత్రమే కాదని, అవి సమాజంలోని మూఢనమ్మకాలను పారద్రోలే ఆయుధాలని కొనియాడారు. అలాగే సరళమైన భాష అతి సామాన్యుడికి కూడా అర్థమయ్యే రీతిలో, ఆటవెలది పద్యాల ద్వారా లోకరీతిని బోధించిన గొప్ప దార్శకుడు యోగి వేమన అని పేర్కొన్నారు. నేటి తరానికి స్ఫూర్తిదాత ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు, యువతకు వేమన పద్యాలలోని అంతరార్థాన్ని గ్రహించి, నైతిక విలువలతో కూడిన జీవనాన్ని గడపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ కె. సాహిత్,జిల్లా ఇంచార్జి రెవెన్యూ అధికారి అంబేద్కర్, ఇన్చార్జ్ ఆర్డిఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏం వి ఎస్ లోకేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రసాదరావు,వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ జిందాల్ కంపెనీకి మునగపాక నుండి చెత్త తరలింపు

### దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తున్న గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు





**మునగపాక, జనవరి 19, మనసులో మాట,..** మండల కేంద్రం మునగపాక మేజర్ పంచాయతీలో రోజురోజుకు చెత్త పేరుకుపోవడంతో గ్రామంలో సేకరించిన చెత్తను బరియల్ గ్రౌండ్లో నిలువు చేస్తున్నారు. అయితే ఇది కుప్పలు తెప్పలుగా పెరిగిపోవడంతో గ్రామ సర్పంచ్ ప్రత్యేక రోజుకి 8 ట్రాక్టర్లు చెత్త చొప్పున విశాఖపట్నం ఐదు లారీల్లో జిందాల్ కంపెనీకి తరలించడం జరిగిందని గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు తెలిపారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి






**రావికమతం జనవరి 19 (మనసులో మాట):** గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడిన యువకుడు చికిత్స పొందుతూ సోమవారం మరణించారని కొత్తకోట ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. మండలంలో జెడ్ బెన్నవరం పంచాయతీ కిత్తంపేటకు చెందిన కర్రీ శ్రీను21 ఈనెల 17న గడ్డి మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు ఆపస్మారక స్థితికి చేరుకున్న యువకుడును చికిత్సకై ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. తల్లి తండ్రి తరచూ గొడవలు పడుతుండడం పై మనస్థాపానికి గురై ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నమణి ఎస్ఐ చెప్పారు

## కోడిపందాల శిబిరాలపై పోలీసుల ఉక్కుపాదం

### - రెండు వేర్వేరు దాడుల్లో 9 మంది అరెస్ట్ నగదు, కోడిపుంజుల స్వాధీనం





**మాకవరపాలెం / నర్సీపట్నం, జనవరి 19:( మనసులో మాట)..** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలపై పోలీసు శాఖ నిఘాను మరింత కఠినతరం చేసింది. ఈ క్రమంలో మాకవరపాలెం మరియు నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన రెండు వేర్వేరు దాడుల్లో అక్రమంగా నిర్వహిస్తున్న కోడిపందాల శిబిరాలను ధ్వంసం చేసి, మొత్తం 9 మందిని అరెస్ట్ చేశారు. వజ్రగడలో మెరుపు దాడి మాకవరపాలెం పీఎస్ పరిధిలో మాకవరపాలెం మండల పరిధిలోని వజ్రగడ గ్రామంలో అక్రమంగా కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు, మాకవరపాలెం ఎస్సై దామోదర్ నాయుడు తన సిబ్బందితో కలిసి మెరుపు దాడి నిర్వహించారు.
ఈ దాడిలో పందెంలో పాల్గొన్న 6 మందిని అదుపులోకి తీసుకోగా, ఘటన స్థలంలో నుండి 13 కోడిపుంజులు మరియు రూ.12,150 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తామరం గ్రామ శివారులో దాడి నర్సీపట్నం రూరల్ పరిధిలో అదేవిధంగా నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ, ఎస్సై రాజారావు తమ సిబ్బందితో కలిసి తామరం గ్రామ శివారులో అక్రమంగా నిర్వహిస్తున్న కోడిపందాల స్థావరంపై దాడి చేశారు. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రెండు కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నారు.
చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, జిల్లాలో జూదం, కోడిపందాలు వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగ సీజన్ ముగిసినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఇంకా ఈ అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతుండటంపై పోలీసు శాఖ సీరియస్‌గా ఉందని స్పష్టం చేశారు.
గ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు తిరుగుతూ అనుమానాస్పద కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లయితే వెంటనే డయల్ 100 / 112 కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని అధికారులు భరోసా ఇచ్చారు.

### జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో

## మండల స్థాయి రక్తదాన శిబిరం సమావేశం





**పెదబయలు జనవరి 19 మనసులో మాట:** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యొక్క ఆధ్వర్యంలో మండల స్థాయిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయుటకు కో ఆర్డినేషన్ సమావేశంమండలంలో ఉన్న అన్ని శాఖల అధికారులతో పంచాయతీ కార్యదర్శులతో మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ అయినటువంటి సోనాయి. గంగరాజు. మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన రక్తదాన శిబిరము మండల పరిషత్ కార్యాలయం పెదబయలు లో నిర్వహించుటకు నిర్ణయించి నట్టు తెలియజేశారు.మండల శాఖ అధికారులతో శాఖకు సంబంధించిన సిబ్బంది ని రక్తదాన శిబిరమునకు రక్తం దానం చేయుటకును మోటివేట్ చేసి తీసుకురావలని .అదేవిధంగా పంచాయతీ కార్యదర్శులు అందరుకు సచివాలయ సిబ్బందిని కూడా రక్తదాన కార్యక్రమంనకు రక్తము దానం చేయుటకు మోటివేట్ చేసితీసుకు రావాలని కోరారు . ఈ కార్యక్రమంలో తాసిల్దార్,వంజంగి. త్రినాథ నాయుడు , సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి. వెంకటేష్, డిప్యూటీ. ఎంపీడీవో ఎం.సత్య ప్రసాద్ , జిఎస్ డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ , ఇతర మండల శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాల పర్యటనలో మంప ఎస్ఐ శ్రీనివాస్

## ప్రజల సమస్యలు, భద్రతపై ప్రత్యేక దృష్టి

### - సాకులపాలెం, నూకరాయితోట, బాలరేవులలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ



**కొయ్యూరు జనవరి 19 (మనసులో మాట):** మంప పీఎస్ పరిధిలోని బూధరాళ్ళ పంచాయతీకి చెందిన సాకులపాలెం గ్రామాన్ని మంప ఎస్ఐ శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ముఖాముఖి సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఏవైనా అక్రమ కార్యకలాపాలు జరిగితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. అనంతరం గ్రామస్తులకు సైబర్ నేరాలు, మహిళలపై నేరాలు అంశాలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా బూధరాళ్ళ పంచాయతీ పరిధిలోని నూకరాయితోట గ్రామాన్ని కూడా ఎస్ఐ శ్రీనివాస్ సందర్శించారు. అక్కడ గ్రామస్తుల సామాజికఆర్థిక పరిస్థితులు, గ్రామంలో ఉన్న ప్రాథమిక మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, నాటు సారా నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇదే పర్యటనలో భాగంగా బాలరేవుల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎస్ఐ శ్రీనివాస్ సందర్శించారు. చిన్నారులకు ఆరోగ్యకరమైన విద్యా వాతావరణం కల్పించాలని, పరిశుభ్రమైన వేడిగా వండిన భోజనం అందించాలని అంగన్‌వాడీ టీచర్‌కు సూచించారు. అనంతరం చిన్నారులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంశంపై అవగాహన కల్పిస్తూ వారి భద్రతకు సంబంధించిన ముఖ్య సూచనలు చేశారు.గ్రామాల్లో శాంతి భద్రతలు, ప్రజల సంక్షేమం కోసం ప్రజలుపోలీసుల సమన్వయం అత్యంత అవసరం అని పేర్కొన్న ఎస్ఐ శ్రీనివాస్, ఎలాంటి సమస్య ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని ప్రజలను కోరారు.

## పశు ఆరోగ్య శిబిరాలును రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**చీడికాడ, జనవరి 19, (మనసులో మాట)..** మండలంలోని బి. సింగవరం గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.
ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ శరగడం సన్యాసినాయుడు హాజరు అయ్యారు ఈ కార్యక్రమాన్ని గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షులు శరగడం శివ ప్రారంబించారు పాడి పశువులకు, పెయ్యలకు, గొర్రెలు మేకలకు స్వయంగా నట్టల నివారణ మందులు పట్టారు.
ఈ కార్యక్రమంలో భాగంగా 10పశువులకు సాదారణ చికిత్సలు , 19 పశువులకు గర్భ కోశ వ్యాధుల చికిత్స లు, 15 పశువులకు చూడి పరీక్షలు, 43 పశువులకు, 24 పెయ్యలకు మరియు 334 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు . అదేవిధంగా 100 కోళ్ళకు టీకాలు వేశారు . ఈ కార్యక్రమంలో మొత్తం 48 మంది రైతులు ఈ సేవలు వినియోగించుకున్నారని పశు వైద్యాధికారి గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కండివరం, పశు వైద్యులు గణేష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుభాష్ పశు వైద్య సిబ్బంది సంతోష్, పశు వైద్య సహాయకులు రాజేష్ , రమేష్,శ్రీనివాసరావు, నరసింహనాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారుద.

## అంగరంగ వైభవంగా గ్రామ దేవతల తీర్థాలు

### - అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



**దేవరాపల్లి, జనవరి 19, (మనసులో మాట) :** మండలంలోని పలు గ్రామాలలో సోమవారం గ్రామ దేవతల తీర్థాలు అంగరంగ వైభవంగా జరిగాయి. కాశీ పురంలో పరిదేశమ్మ తల్లి, ముసిడిపల్లిలో దుర్గాలమ్మ, కలిగొట్లలో పైడితల్లమ్మ, తినిగిపోడులో సామలమ్మ తల్లి తీర్థాలతో పల్లెలన్నీ కోలాహలంగా మారాయి. ఆయా గ్రామాల అమ్మవార్ల తీర్థాలు సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ నాలుగు గ్రామాలలో తీర్థ మహోత్సవాలకు అధిక సంఖ్యలో ప్రజలు తరలి రావడంతో గ్రామీణ ప్రాంతాలు కిటకిటలాడాయి. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా ఆయా గ్రామాల కమిటీలు అన్ని ఏర్పాట్లు చేశారు. తీర్థ మహోత్సవాల సందర్భంగా ఆయన గ్రామాలలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, కూటమి శ్రేణులు పాల్గొని ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ తీర్థాలను పురస్కరించుకొని కలిగొట్లలో గుర్రం పందెం పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 15 గుర్రాలు పాల్గొన్నాయి. అనంతరం ఆయా గ్రామాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు భారీ నగదు బహుమతులను అందజేశారు. తీర్థాలు సందర్భంగా గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ఐ వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



## అప్పలరాజును బేసరతుగా విడుదల చేయాలి

### - సిపిఎం నేత డాక్టర్ బి గంగారావు డిమాండ్

**ఎస్. రాయవరం, జనవరి19,(మనసులో మాట):** రైతులు మత్స్యకారులు, నిర్వాసితులు సమస్యల పై నిరంతరం పోరాడుతున్న సిపిఎం కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు పై రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా పిడియాక్ట్ పెట్టి నిర్బంధించడం దారుణమని విశాఖ జివిఎంసి సిపిఎం ఫ్లోర్ లీడర్, 78 వార్డ్ కార్పొరేటర్ డాక్టర్ బి. గంగారావు అన్నారు . రాష్ట్ర కూటమి ప్రభుత్వం,రాష్ట్ర హోం మంత్రి స్పందించి వెంటనే అప్పలరాజును బేసరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సోమవారంధర్మవరం గ్రామంలో అప్పలరాజు కుటుంబ సభ్యులును పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడీతూ అప్పలరాజు ని అరెస్టు చేసి 27 రోజులు గడుస్తున్నా నేటికీ క కుటుంబ సభ్యులను కలవనీయకపోవడం దుర్మార్గ చర్యని, వెంటనే అప్పలరాజుని వాళ్ళ కుటుంబం సభ్యులు కలిసే విధంగా జిల్లా ఎస్పీ చొరవ తీసుకోవాలని కోరారు. అప్పలరాజు విడుదల అయ్యే వరకు సిపిఎం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మనబాల రాజేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్, ఎస్ఎఫ్ఐ విశాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి అజయ్, డి వెంకటరమణ, కొర్ర ప్రసాద్, ఊరుకుటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## రైతులకు అండగా డీసీసీబీ సేవలు



**హుకుంపేట జనవరి 19 (మనుసులో మాట)..** మండలంలోని ఉమ్మడి విశాఖ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కోన తాతారావు పర్యటించారు సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు దళారీ వ్యవస్థను నిర్మూలించి, రైతులకు గిట్టుబాటు ధర, మెరుగైన రుణాలు అందించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. క్రాప్ రుణాలు, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా రుణాలు, ఎస్ హెచ్ జి, సోలార్ యూనిట్లు, ట్రాక్టర్ల కొనుగోలుకు రాయితీతో కూడిన రుణాలు అందజేస్తామన్నారు. ముఖ్యంగా ఇతర బ్యాంకుల కంటే తక్కువ వడ్డీతో, ఎటువంటి ప్రాసెసింగ్ ఫీజు లేకుండా డ్వాక్రా మహిళలకు రుణాలు మంజూరు చేస్తామని వెల్లడించారు. అనంతరం గిరిజన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తంగుల మోహన్ దాస్, డైరెక్టర్ లు వంతల గాసన్న, కొర్ర సరస్వతి, జనసేన మండల అధ్యక్షుడు బలిజ. కోటేశ్వర పడాల్, జనసేన నాయకులు సురేష్ , సొసైటీ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు

## ఈనెల 24 నుండి 26 వరకు గౌతమ పట్టణ మందిరం వార్షికోత్సవ వేడుకలు

### - కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు



**మునగపాక, జనవరి 19, మనసులో మాట..** మండలంలో గల మునగపాక సంత బయలు గల గౌతమ పటణ మందిరం 51వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఈనెల 24 నుండి 26 వరకు స్కూల్ పిల్లలకు వ్యాచారచన వకృత్వ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, 26న ఉదయం 9 గంటలకు జెండా వందన కార్యక్రమం అదే రోజు రాత్రి ఏడు గంటలకు ఆదర్శ రైతులకు సన్మాన కార్యక్రమం బహుమతులు అందజేయడం, రాత్రి 8 గంటలకు మంచి మనసులు అను నాటిక ప్రదర్శించబడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెలగా శ్రీనివాసరావు, దాడి సాంబ, కే రామ్మోహన్రావు, దాడి శ్రీరామమూర్తి, కోనపల్లి రామ్మోహన్రావు, ఏ రామారావు, కెవిఎల్ రమేష్ నాయుడు, టెక్కలి దేవకి, మారిశెట్టి అప్పారావు పలువురు పాల్గొన్నారు.

## ఆంగ్ల ప్రావీణ్యత పై విద్యార్థులు కి మండల్ లెవెల్ ఇంగ్లీష్ స్పెల్ - బి పోటీలు



**మునగపాక, జనవరి 19, మనసులో మాట..** తేదీ 19 జనవరి 2026న మునగపాక మండలంలో ఉన్న ప్రాథమికోన్నత మరియు ఉన్న పాఠశాలలో చదివే విద్యార్థులు 6 నుండి 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ వరకు విద్యను అభ్యసించే విద్యార్థులకు ఇంగ్లీషులో వారి యొక్క సామర్థ్యాలను గుర్తించుటకు మండల విద్యాశాఖ అధికారులు ఆధ్వర్యంలో 'స్పెల్ బి టెస్ట్" నిర్వహించటం జరిగింది. దీనిలో భాగంగా ప్రతి విద్యార్థికి స్పెల్లింగ్ తోపాటు (సెంటెన్స్ ఫార్మేషన్) వాక్యాల్ని తయారు చేయడం మరియు (ప్రొనౌన్సియేషన్) చదివే విధానం మొదలగు వాటిలో ఒక్కొక్క తరగతి నుండి ఒక్కొక్కరిని ఎంపిక చేయగా... వారిలో ఎం డిస్మిత సిక్స్ క్లాస్ జడ్పీ హైస్కూల్ నాగులపల్లి, బి లాస్య సిక్స్ క్లాస్ జడ్పీ స్కూల్ మునగపాక, బి వర్షిని సెవెంత్ క్లాస్ జడ్పీ హైస్కూల్, మునగపాక, ఏ భవ్య శ్రీ ఎయిత్ క్లాస్ జడ్పీ స్కూల్ మునగపాక, మీ ధనలక్ష్మి నైన్త్ క్లాస్ జడ్పీ స్కూల్ తోటాడ, ఏపీ ఎంఎస్ పాటి పల్లి, మరియు కేజీబీవీ ల నుండి ఇంటర్ చదివే విద్యార్థులు నీ ఎంపిక చేసి నిర్ణయించుట జరిగింది. ఈ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల్ రావు మరియు మండల విద్యాశాఖ అధికారి బి శివ నాయుడు , ఎంవైరాము మరియు సిఆర్పిలు నూకేశ్వరరావు, గోవింద, అచ్యుతకృష్ణ, సత్తిబాబు , కర్రి.లక్ష్మి నారాయణ , రామ లక్ష్మి, అప్పారావు, వీర మొదలవారు పాల్గొన్నారు.



## కంచర్ల మీడియా గ్రూపు వారి మనసులో మాట దినపత్రికకు అభినందనలు

### మునగపాక ఎస్ ఐ పి ప్రసాద్ రావు

**మునగపాక, జనవరి 19, మనసులో మాట..** కంచర్ల మీడియా గ్రూప్ వారిచే నిర్వహించబడుతున్న మనసులో మాట దినపత్రికకు అభినందనలు తెలియజేస్తున్నామని మునగపాక ఎస్ ఐ పి ప్రసాద్ రావు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ప్రతిబింబించడంలో మనసులో మాట దినపత్రిక అనునిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తుందని, ఈ పత్రిక దినదినాభివృద్ధి చెంది ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి గట్టిగా కృషి చేస్తుందని ప్రసాదరావు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు మునగపాక పోలీస్ స్టేషన్లో క్యాలెండర్లను ఆవిష్కరించారు.

## కష్టపడిన కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

### - టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు



**దేవరాపల్లి, జనవరి 19, (మనసులో మాట) :** కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని జిల్లా పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు అన్నారు. మండలంలోని కాశీపురం గ్రామం పరదేశమ్మ తీర్థం సందర్భంగా పార్టీ నాయకులు, మాజీ టిడిపి మండల అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ ఆహ్వానం మేరకు సోమవారం ఆయన నివాసానికి వచ్చారు. ముందుగా పరదేశమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సూర్యనారాయణ నివాసం వద్ద స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. త్వరలో జిల్లా రాష్ట్రస్థాయి కమిటీలు ఏర్పాటు కానున్నాయని అందులో పార్టీకి కష్టపడిన వారికి ప్రత్యేక స్థానం ఉంటుందని తెలిపారు. ఎవరు నిరాశ చెంది పార్టీకి దూరంగా ఉండవద్దని పిలుపునిచ్చారు. మనస్పర్ధలు పక్కనపెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, సత్యవతి, పోతల నాయుడు, నియోజవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు కర్రి నాయుడు, అనకాపల్లి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు చల్లా నానాజీ, పార్టీ నాయకులు సిహెచ్ బాబ్జి, దేవరాపల్లి గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు గొర్లి దేముళ్ళు, ముక్కు ఈశ్వరరావు, ప్రసాదరావు, శ్రీరామమూర్తి, కొట్యాడ శంకర్, కొరుపోలు చంద్రరావు,జాన దేముడమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బత్తుల తాతయ్య బాబును మర్యాదపూర్వకంగా కలిసిన జగ్గప్పారావు



**మునగపాక, జనవరి 19, మనసులో మాట..** తిమ్మరాజుపేట పిఏసిఎస్ పర్సన్ ఇన్చార్జిగా నూతనంగా నియమించబడ్డ శరగడం జగ్గప్పారావు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతీయబాబును మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో సత్కరించారు. తిమ్మరాజుపేట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘానికి ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందాల చర్యలు చేపట్టాలని సెరగడం జగ్గప్పారావు ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవరకార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు

## 77వ ఘనతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై

# జిల్లా అధికారులతో సమీక్ష

### - జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



పాడేరు , జనవరి 19( మనసులో మాట ): జిల్లాలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా గతంలో ఎన్నడూ లేని విధంగా నిర్వహించాలని జిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు.

కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల జనవరి 26న నిర్వహించనున్న 77వ గణతంత్ర దినోత్సవ (=వజూబఎశ్రీఅవ ఖుఎ) వేడుకల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల, పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలను అట్టహాసంగా, క్రమశిక్షణతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.
గణతంత్ర దినోత్సవ వేడుకలు జరగబోయే వేదిక మరియు పరేడ్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ (మైదానం)లో వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, పోలీసు దళాల గౌరవ వందనం, శకటాల ప్రదర్శన ప్రభుత్వ పథకాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఆకర్షణీయమైన ఎగ్జిబిషన్ స్టాళ్లను, శకటాలను సిద్ధం చేయాలని సంబంధిత శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.
సాంస్కృతిక కార్యక్రమలు దేశభక్తిని చాటిచెప్పేలా పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్,విద్యాశాఖ అధికారులకు సూచించారు.

ఉత్తమ గ్రామపంచాయతీల సర్పంచులకు, ఉత్తమ ఆదర్శ రైతులకు, విద్యలో ప్రతిభ కనబరిచిన ఉత్తమ విద్యార్థినీ విద్యార్థులకు, ప్రాధాన్యత ఇస్తూ, అవార్డుల ప్రధానంలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాల ఎంపిక పారదర్శకంగా జరగాలని డిఆర్ఓ, సంబంధిత శాఖ అధికారులకు తెలిపారు.
మౌలిక సదుపాయాల ఏర్పాటుకు సంబంధించి ఘనతంత్ర దినోత్సవ వేడుకలకు వచ్చే ముఖ్య అతిథులకు, స్వతంత్ర సమరయోధులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యక్రమంలో పాల్గొనే ప్రజలకు, విద్యార్థినీ విద్యార్థులకు ఎండ తగలకుండా షామియానాలు, తాగునీరు ఏర్పాటుకై రెవెన్యూ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆదేశించారు. అత్యవసర వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు, పారిశుద్ధ్యం సంబంధించి జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారులకు ఆదేశించారు.

ఈ నెల జనవరి 25న జరగనున్న జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం నియోజకవర్గస్థాయిలో, మండల స్థాయిలో ర్యాలీ నిర్వహించి, ప్లే కార్డ్స్ ద్వారా స్లొగన్స్ ద్వారా అవేర్నెస్ క్యాంప్ నిర్వహించలని తెలిపారు. జిల్లాలో గల అన్ని కళాశాలలో 18 సంవత్సరాలు నిండిన విద్యార్థిని విద్యార్థులకు ఓటర్ ఎన్రోల్మెంట్ అవేర్నెస్ క్యాంపు నిర్వహించి ఓటర్ ఐడి లేని ప్రతి ఒక్కరికి ఓటర్ ఐడి కార్డు అప్లికేషన్ ద్వారా నమోదు జరిగే విధంగా చూడాలని, అలా నమో చేసుకున్న ఓటర్లకు ఐడి కార్డులు ఇచ్చే విధంగా చూడాలన్నారు. కొత్తగా నమోదైన వాళ్లకు, ఎక్కువసార్లు ఓటర్ ప్రక్రియలో పాల్గొన్న సీనియర్ సిటిజనులకు, ఓటర్ నమోదు ప్రక్రియ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బూత్ లెవెల్ అధికారులకు, సిబ్బందికి, నేషనల్ ఓటర్స్ డే ర్యాలీ సమావేశం అనంతరం వారిని సత్కరించాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ కె.సాహిత్, జిల్లా ఇంచార్జి డిఆర్ఓ అంబేద్కర్, ఇంచార్జి ఆర్డీఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏం వి ఎస్ లోకేశ్వరరావు, ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ పి బి కె పరిమళ, పిడి ఐ సి డి ఎస్ ఝాన్సీరామ్ పాడల్ , డివిజనల్ పంచాయతీ అధికారి, డి ఈఇ ఆర్డబ్ల్యూఎస్, డిఇఓ, అసిస్టెంట్ డైరెక్టర్ పరిశ్రమల శాఖ ఆర్ వి రమణ రావు, పిడి డిఆర్డిఏ వి మురళి, అడిషనల్ డి ఏం అండ్ హెచ్ ఓ డా. టి ప్రతాప్, వ్యవసాయ, డి ఎస్ ఓ, ఉద్యానవన,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక వారదికి సేవ పురస్కారం




**దేవరాపల్లి, జనవరి 19, (మనసులో మాట) :** సేవా రంగంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దేవరాపల్లి మండలం రైవాడకు చెందిన 'హెల్ప్ ఫుల్ హాండ్స్ సామాజిక వారధి (హెచ్ హెచ్ ఎస్ వి) సంస్థకు జాతీయ స్థాయి పురస్కారం లభించింది. తమిళనాడులోని తిరుపూర్‌లో ఈ నెల 12న జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఇండియన్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఈ పురస్కారాన్ని అందజేశారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సామాజిక సేవ విభాగంలో ఈ సంస్థను ఎంపిక చేశారు. రైవాడ గ్రామంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అబోతు రమణను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.గత పదేళ్లుగా 20 మంది యువకులతో కూడిన ఈ సంస్థ గ్రామంతో పాటు మండల వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. శంకర్ ఫౌండేషన్ సహకారంతో కంటి వైద్య శిబిరాలు, రక్తదానం, పేద విద్యార్థులకు ఫీజుల చెల్లింపు వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్య మెరుగుదల, బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాల సాధనపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. జాతీయ స్థాయిలో తమకు గుర్తింపు రావడం పట్ల సంస్థ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంస్థ ఫౌండర్, ప్రెసిడెంట్ అబోతు రమణ మాట్లాడుతూ.. నిస్వార్థంగా చేస్తున్న సేవకు జాతీయ గుర్తింపు లభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు తమపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. తమ ప్రయాణంలో సహకరించిన సభ్యులకు, ప్రోత్సహించిన గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# చోడవరం చెరకు రైతుల బకాయిలు చెల్లించండి

### -జిల్లా కలెక్టర్ కు జనసేన నాయకులు వినతి



**చోడవరం, జనవరి 19( మనసులో మాట ):** అనకాపల్లి జిల్లా చోడవరం చక్కెర కర్మాగారం సభ్యరైతుల బకాయిలు తక్షణమే చెల్లించాలని జనసేన చోడవరం అసెంబ్లీ ఇన్చార్జ్ పివిఎస్ఎన్ రాజు, అల్లం రామ అప్పారావు తదితరులు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు . సోమవారం నాటి ప్రజా ఫిర్యాదుల వేదిక ద్వారా వినతిపత్రం అందచేశారు. చెరకు రైతుల బకాయిల చెల్లింపు విషయం లో హై కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు .2024-25 క్రషింగ్ సీజన్ లో సభ్యరైతులు సరఫరా చేసిన చెరకు నకు 32 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉండగా కేవలం 5కోట్ల 83 లక్షల రూపాయలు మాత్రమే చెల్లించారన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం పట్ల రైతులు హైకోర్టును ఆశ్రయించారు గత ఫిబ్రవరి నెల 20న కోర్టు రైతు బకాయిలు చెల్లించాలని ఆదేశాలు జారీ చేసిన సంగతి గుర్తు చేశారు . పంచదార నిల్వలు అమ్మకం చేసినా రైతులకు ఆ మొత్తాన్ని పూర్తిగా చెల్లించ లేదన్నారు . కలెక్టర్ ను కలసిన వారిలో జనసేన ప్రతినిధులు పీలా మహేష్ , పిల్లా నూకునాయుడు, ఏడువాక నూకరాజు, గోగుల సతీష్, ముమ్మిడిశెట్టి రాజు, ఆడారి రమణ మాలినాయుడు, దొడ్డి ప్రసాద్, వేగి మహాలక్ష్మి నాయుడు కాళ్ల పరమేష్ తదితరులు పాల్గొన్నారు .

# సమాజంలో ఉచితంగా వైద్య సేవలు చేసినందుకు సత్కారం



**మునగపాక, జనవరి 19, మనసులో మాట..** మండలంలోని గవర్ల అనకాపల్లి గ్రామంలో శ్రీ బాలాజీ మెడికల్ షాపు (మళ్ల గోవిందరావు ) జంక్షన్ వద్ద నెహ్రూ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య వృత్తి ద్వారా ఉచితంగా ప్రజలకు సమాజ సేవ చేస్తున్న గ్రామానికి చెందిన దాడి భాస్కరరావును గ్రామస్తులు ఘనంగా సన్మానించి అభినందించారు. గవర్లఅనకాపల్లి చుట్టూ ప్రక్కల గ్రామాలలోని కొందరు డాక్టర్లు గా అవ్వడంతో వారిని కూడా సత్కరించి అభినందించారు. డాక్టర్లుగా వృత్తిలో కొనసాగుతున్న గవర్లఅనకాపల్లి గ్రామం నుండి దాడి లోహిత, దొడ్డి జ్యోత్స్న, బొడ్డేడ ప్రవళికలను ఘనంగా నిర్వాహకులు సత్కరించి అభినందించారు. డాక్టరుగా భాస్కరరావును స్ఫూర్తిగా, ఆదర్శంగా తీసుకుని మిగతా డాక్టర్లు పేద ప్రజలకు ఉచితంగా సేవలందించేందుకు సహకరించాలని ఉపయోగపడాలని వక్తలు డాక్టరుకు సూచించారు. తోటాడ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని బొడ్డేడ మహిష మహాలక్ష్మి, పదవ తరగతిలోహైస్కూల్ ఫస్ట్ రావడంతో ఆమెను నిర్వాహకులు ఘనంగా సత్కరించి అభినందించారు. .సత్కరించారు.గౌరీ సేవా సంఘం తోటాడ క్లస్టర్ అధ్యక్షులు పొలమరశెట్టి ఆనందరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా పొలమరశెట్టి జోషిత భరతనాట్యం,ఆర్కెస్ట్రా సంక్రాంతి సందర్భంగా గవర్లఅనకాపల్లి గ్రామ వాస్తవ్యులు పొలమరశెట్టి జోషిత ప్రదర్శించిన భరతనాట్యం అత్యంత అద్భుతంగా తన ప్రతిభ పాటవాలు ప్రజలను ఆకట్టుకుంది. పొలమరశెట్టి చంద్రరావు(చందు) బృందం ఆలపించిన గీతాలు ప్రజలను అమితంగా ఆకర్షించాయి. ఈ నేపథ్యంలో సంక్రాంతి శోభను కొంతవరకు తీసుకువచ్చిన పొలమరశెట్టి జోషిత భరతనాట్యం, పొలమరశెట్టి చందర్రావు (చందు) బృందం)ఆర్కెస్ట్రా, దాడి జగ్గఅప్పారావు (శ్రీ సింహాద్రి అప్పన్న స్వామి వారి గరిడి సేవ)లను నిర్వహకులు ఘనంగా సత్కరించారు నిస్వార్థ సేవా కార్యక్రమాలు, ఉన్నతమైన కార్యక్రమాలు చేస్తున్న గౌరీ సేవా సంఘం తోటాడ క్లస్టర్ అధ్యక్షులు పొలమరశెట్టి ఆనందరావును ఘనంగా సత్కరించారు.
ఈ సంక్రాంతి పండుగ మహోత్సవ కార్యక్రమంలో గవర్లఅనకాపల్లి, తోటాడ,
మూలపేట, టి.సిరసపల్లి, నారాయుడుపాలెం గ్రామాల ప్రజలతో పాటు చుట్టూ ప్రక్కల అనేక గ్రామాల ప్రజలు స్థానిక ఎం.పి.టి.సి. కాండ్రేగుల వెంకటలక్ష్మి,, టి. సిరసపల్లి ఎం.పి.టి.సి. మద్దాల వీరునాయుడు, మాజీ జెడ్.పి.టి.సి. కొయిలాడ వెంకటరావు, ఆళ్ళ ఈశ్వరావు, పి.రమణబాబు, దాడి రమణబాబు, పొలమరశెట్టి సత్య జగ్గారావు,దాడి శ్రీనివాసరావు,దొడ్డి కిరణ్, కోటేశ్వరావు, పొలమరశెట్టి బాగేశ్వరరావు,బుద్ధ కృష్ణ మోహన్



## మనసులో మాట దినపత్రికకు అభినందనలు

### దినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న బొడ్డేడ ప్రసాద్, వైసీపీ శ్రేణులు

**మునగపాక, జనవరి 19, మనసులో మాట..** దినపత్రిక నిజాన్ని నిర్భయంగా రాసి ప్రజా సమస్యలపై అనునిత్యం దండయాత్ర చేస్తూ వాటి పరిష్కారానికి విశేషంగా కృషి చేస్తున్న మనసులో మాట దినపత్రిక యాజమాన్యానికి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త, అరకు పార్లమెంటరీ నియోజకవర్గం పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ అభినందనలు తెలియజేశారు. బొడ్డేడ ప్రసాద్ క్యాంపు కార్యాలయంలో కంచర్ల మీడియా వారి మనసులో మాట దినపత్రిక క్యాలెండర్ ను ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు కోనపల్లి రామ్మోహన్రావు, కర్రి వెంకట సత్యనారాయణ, మొల్లేటి నారాయణరావు, బొడ్డేడ బుజ్జి, ఆడారి కృష్ణ, పెంటకోట శ్రీనివాసరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు స్పెల్ బీ విజేతలు



**చోడవరం , జనవరి19 (మనసులో మాట):** మండల స్థాయి పోటీల్లో విజేతలైన విద్యార్థులు జిల్లా స్థాయి లో జరిగే పోటీలో పాల్గొనడానికి అర్హత సాధించారని విజేతలను మండల విద్యాశాఖ అధికారులు పాండురంగారావు, కె.సింహాచలం అభినందించారు. మండల కేంద్రం చోడవరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి స్పెల్ బి పోటీలు ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు . మండలంలోని పలు పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన పోటీ విజేతలకు మండల స్థాయి పోటీ నిర్వహించారు. విద్యార్థి దశలో ఆంగ్ల భాషపై మక్కువ చూపాలని మౌఖికం వ్రాత పూర్వక నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని వారన్నారు. ఈ పోటీల్లో 6వ తరగతి స్థాయి లో బాలికోన్నత పాఠశాల విద్యార్థిని వి.జోస్యశ్రీ, 7వ తరగతిలో లక్ష్మిపురం ఉన్నత పాఠశాల విద్యార్థిని బి.లక్ష్మీప్రసన్న, 8వ తరగతిలో దుడ్డుపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థి సిహెచ్.చందు, 9వ తరగతిలో బాలికోన్నత పాఠశాల విద్యార్థిని ఆర్.లేఖన, 10వ తరగతి విభాగంలో జ్యోతి రావు పూలే బాలికల పాఠశాల విద్యార్థిని ఆర్.జ్యోత్స్న స్పెల్ బీ పోటీల్లో విజేతలు గా నిలిచారు. వీరు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎంఈవోలు తెలిపారు. ఆంగ్ల ఉపాధ్యాయులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు సిఆర్ఎంటిలు పాల్గొన్నారు .

## ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోటవురట్ల (మనసులో మాట) జనవరి 19:** పశువుల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి డాక్టర్ హరిప్రియ పాడి రైతులకు విజ్ఞప్తి చేశారు.సోమవారం కోటవురట్ల మండలం బీకే పల్లిలో పశు వైద్య శిబిరాన్ని మండల టిడిపి అధ్యక్షుడు లింగన్నాయుడు ప్రారంభించారు.పశువులకు గర్భకోస వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. అధిక పాల దిగుబడి కి మేలు జాతి అయిన పశువులను ఎంపిక చేసుకోవాలని పశు వైద్యాధికారి డాక్టర్ హరిప్రియ పాడి రైతులకు సూచించారు. పాడి పశువులకు సోకే వ్యాధులను సకాలంలో గుర్తించి చికిత్స చేయించాలన్నారు. ఈనెల 31వ తేదీ వరకు ప్రతిరోజు ఓ గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పశువులకు తాగించేందుకు మినరల్ మిక్సర్ ప్యాకెట్స్ ఉచితంగా అందజేశారు.

### సిపిఎం నాయకుడు ఎం.అప్పలరాజు పై పెట్టిన పిడి యాక్టును ఉపసంహరించి

## వెంటనే విడుదల చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి జి. కోటిశ్వరరావు తదితరులు పోస్టర్స్ అవిష్కరణ




**అనకాపల్లి, జనవరి 19 (మనసు లో మాట):** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న రైతు నేత, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు పై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన పీడీ యాక్ట్ ను వెంటనే ఎత్తివేసి విడుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శంకరరావు, గంటా శ్రీరామ్, జిల్లా కమిటీ సభ్యులు వివి శ్రీనివాసరావు లు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా నిర్వాసితులు, రైతులు, కార్మికులు, ప్రజల సమస్యలపై పనిచేస్తున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేడిబోయిన అప్పలరాజు పై అక్రమంగా పి.డి చట్టం పెట్టి విశాఖ సెంట్రల్ జైల్ కు తరలించడం అన్యాయమన్నారు. ప్రజల సమస్యలపై నిజాయితీతో పనిచేస్తున్న ఎం.అప్పలరాజు పై రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి పిడీ యాక్టను పెట్టడం సమంజసం కాదన్నారు. అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాతంత్ర వాదులు, మేధావులు ఎం. అప్పలరాజు ను జైల్లో పెట్టడాన్ని అప్రజాస్వామిక చర్యగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళారన్నారు. పిడి యాక్టును ఉపసంహరించుకొని తక్షణమే ఎం.అప్పలరాజును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల్లో భూములు, ఇళ్లు, ఉపాధి కోల్పోయిన నిర్వాసితులు, మత్స్యకారులకు నష్టపరిహారం చెల్లించనందుకు నిర్వాసితుల పక్షాన నిలబడి వారికి న్యాయం చేయాలని అడగడం ఎం.అప్పలరాజు చేసిన నేరమా? బల్క్ డ్రగ్ పార్కు వస్తే మత్స్యకారులకు ఉపాధి పోతుందని వారిని చైతన్యం చేసి పోరాటాలు చేస్తున్నారనే ఉక్రోషంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ దుర్మార్గానికి పాల్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎం.అప్పలరాజుపై పెట్టిన పిడి యాక్టును తక్షణమే రద్దుచేసి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
మంగళవారం 20 జనవరి 2026


# తత్వవేత్త వేమన

## -ఎస్పీ డీ నరసింహ కిశోర్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 19:** సమ సమాజ నిర్మాణానికి తన జీవితాన్నే అంకితం చేసిన మహానుభావుడు, తత్వవేత్త మహాయోగి వేమన అని జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్ నివాళు లర్పించారు. సోమవారం వేమన జయంతిని జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వేమన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఎస్పీ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ డీ నరసింహ కిశోర్ మాట్లాడుతూ వేమన జయంతి సందర్భంగా ఆయనకు వినమ్ర నివాళులు అర్పిస్తూ, నేటి యువత వేమన చెప్పిన 108 శతక పద్యాల నుంచి తీసుకోవాల్సిన సారాంశాలను ఒకే వాక్యంలో చెప్పారు. "మనిషి మారితే సమాజం మారుతుంది." అని జిల్లా ఎస్పీ అభిప్రాయపడ్డారు. మూఢ నమ్మకాలకు యువత బానిస కాకూడదని, యువత భయంతో కాదు, ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ఇది వేమన బోధించిన సామాజిక న్యాయం అన్నారు. వేమన దృష్టిలో సంపద కాదు సద్గుణమే నిజమైన సంపద అని, స్త్రీని అణగదొక్కే సమాజాన్ని ఆయన తీవ్రంగా ఖండించారని ఎస్పీ వివరించారు. వేమన జయంతి సందర్భంగా నేటి యువతీ యువకులు తప్పనిసరిగా కొన్ని మంచి పనులు, నిర్ణయాలు చేపట్టేలా సంకల్పం చేయాలని ఎస్పీ నరసింహ కిశోర్ సూచించారు. కులవివక్షకు వ్యతిరేకంగా నిలబడతామని, అంధ విశ్వాసాలను తిరస్కరిస్తాం అని, స్త్రీ గౌరవాన్ని కాపాడతామని, అవినీతికి దూరంగా ఉంటామని, ప్రశ్నించే పౌరులమవుతాం.. సోషల్ మీడియాలో కుల ఘర్షణలు కాదు – సామాజిక ఐక్యతను నిర్మిస్తాం అని యువత సంకల్పం చేసుకోవాలన్నారు. ఇదే వేమనకు మనమిచ్చే నిజమైన నివాళి అని ఎస్పీ నరసింహ కిశోర్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ (ఎస్ బీ) బీ రామకృష్ణ, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని యోగి వేమన చిత్ర పటం వద్ద నివాళులర్పించారు.



# పోలవరం ప్రాజెక్ట్ చేరుకున్న విదేశీ నిపుణుల బృందం

## స్వాగతం పలికిన అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు

**పోలవరం, జనవరి 19(మనసులో మాట)..** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పురోగతిని పరిశీలించేందుకు విదేశీనిపుణుల బృందం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతానికి సోమవారం చేరుకుంది.వీరు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతంలో ఆరో విడత పర్యటిస్తున్నారు. వీరి వెంట కేంద్ర జల సంఘంలోని వివిధ విభాగాల అధికారులు సరబ్జిత్ సింగ్ బక్షి , మనీష్ రాథోర్, గౌరవ్ తివారి, హేమంత్ గౌతమ్, సిఎస్ఎంఆర్ఎస్ అధికారులు మనీష్ గుప్తా,రవి అగర్వాల్ , సీడబ్ల్యూపీఆర్ఎస్ ప్రతినిధి వి ఎస్ రామారావు, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సభ్య కార్యదర్శి ఎం రఘురాం, డైరెక్టర్ కె శంకర్,ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ సలహాదారు ఎం వెంకటేశ్వర రావు,ఎన్ ఐ ఆర్ ఎం డైరెక్టర్ అజయ్ కుమార్ నైతాని,సీడీఓ చీఫ్ ఇంజనీర్ ఉన్నారు. వీరికి జలవనరుల శాఖ ఈ ఎన్ సి కే నరసింహమూర్తి , పోలవరం ఎస్ ఈ రామచంద్ర రావు, ఏం ఈ ఐ ఎల్ జనరల్ మేనేజర్ గంగాధర్,.డి జి ఎం మురళి పమ్మి స్వాగతం పలికారు. ప్రాజెక్ట్ పనుల పురోగతిని నిపుణుల బృందానికి వివరించిన జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ ఏం ఈ ఐ ఎల్ ప్రతినిధులు.

## కాకినాడ అభివృద్ధిలో

# మరో ముందడుగు

- జగన్నాధపురంలో బోటింగ్ అభివృద్ధిపై...
- సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పరిశీలన

**కాకినాడ (మనసులో మాట) జనవరి 19..** కాకినాడ నగరాన్ని పర్యాటకవినోద కేంద్రంగా తీర్చిదిద్దాలనే దిశగా సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మరో కీలక ముందడుగు వేశారు. బ్రిటిష్ పాలన కాలం నుంచే ప్రాధాన్యత కలిగిన కాకినాడను, 2014లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చామని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ స్మార్ట్ సిటీ పథకం కింద ప్రజల అభిప్రాయాలతో రూపొందించిన సమగ్ర ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి, సుమారు రూ.1000 కోట్ల నిధులతో కాకినాడ నగరాభివృద్ధికి అవకాశం కల్పించిందని ఎమ్మెల్యే వనమాడి పేర్కొన్నారు. సోమవారం కాకినాడ నగరంలోని జగన్నాధపురం లో రెండు వంతెనల మధ్య ఉన్న ప్రాంతాన్ని నగర పాలక సంస్థ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బోటింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బలరాం నాయుడుతో కలిసి బోటింగ్ అభివృద్ధిపై చర్చించారు. పర్యాటక, క్రీడా, వినోద వసతులతో పాటు భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని బోటింగ్ వంటి కార్యక్రమాలను విస్తరించాలనే ఆలోచనతో ఈ ప్రాంతాన్ని అనువైనదిగా గుర్తించినట్లు ఆయన తెలిపారు.నగర పాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే వనమాడి, అధికారులతో సమన్వయంతో పనులు త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, ఎస్.ఇ. పి. వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, ఇఈ ఆదినారాయణ, ఆర్కిటెక్ట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా యోగి వేమన జయంతి

## - నిర్వహించిన పల్నాడు జిల్లా పోలీసులు

**పల్నాడు, జనవరి 19,(మనసులో మాట):** విశ్వదాభిరామ వినురవేమా అంటూ సమాజాన్ని జాగృతం చేసిన మహానుభావుడు యోగి వేమన అని, ఆయన బోధించిన నీతి సూత్రాలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు తెలిపారు.యోగి వేమన జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాలతో పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు,జిల్లా పోలీస్ అధికారులు, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, యోగి వేమన ప్రజాకవిగా, సామాజిక సంస్కర్తగా సమాజంలో విశిష్ట స్థానం సంపాదించుకున్నారని అన్నారు. కుల,మత భేదాలు, మూఢనమ్మకాలను రూపుమాపేందుకు ఆయన తన పద్యాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపారని తెలిపారు. సమానత్వం, మానవ విలువలు, నైతికతలను సమాజంలో పెంపొందించడంలో వేమన చేసిన సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. వేమన శతకంలోని సందేశాలు నేటికీ ప్రాసంగికంగా ఉండి,ప్రతి ఒక్కరూ ఆచరించదగినవని తెలిపారు.అటువంటి మహనీయుడిని స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు.యోగి వేమన బోధనలను నిత్యజీవితంలో ఆచరించాలని, ముఖ్యంగా యువత ఆయన సందేశాలను ఆదర్శంగా తీసుకుని సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడాలని తెలిపారు. నైతిక విలువలు,మానవత్వం పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు ట్రైనీ ఐపిఎస్ నిరంజన్, అదనపు ఎస్పీ జేవి.సంతోష్, అదనపు ఏఆర్ ఎస్పీ వి.సత్తిరాజు, నరసరావుపేట మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఎం.వెంకటరమణ,ఏ ఆర్ డిఎస్పీ మహాత్మా గాంధీ రెడ్డి,ఎస్ బి సిఐ-1 సురేష్ బాబు, మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుభాషిణి, వెల్ఫేర్ ఆర్ ఐ గోపీనాథ్,అడ్మిన్ ఆర్ ఐ కృష్ణ తదితర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# యోగి వేమన బోధనలు నేటికీ దారి చూపుతున్నాయి

- వేమన జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో ఘన నివాళులు
- ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 19:** యోగి వేమన జయంతిని పురస్కరించుకుని సోమవారం రాజమహేంద్రవరం జిల్లా కలెక్టరేట్‌లో యోగి వేమన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ (ఎఫ్ఏసీ), జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ పాల్గొని వేమన సందేశాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు యోగి వేమన జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వేమన పద్యాలు తెలుగు ప్రజల జీవితంలో ఒక భాగమని, అవి సులభంగా అర్థమయ్యేలా ఉండటంతో నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. అందుకే వేమన బోధనలు కాలాతీతంగా నిలిచిపోయాయని అన్నారు. ఈ సందర్భంగా యోగి వేమన పద్యాన్ని పలువురు విద్యార్థులు ఆలపించారు. మన ఆలోచనలు మంచిగా ఉంటే, మన కార్యాచరణ కూడా మంచిగా ఉంటుందని, నిజాయితీతో పనిచేస్తే మంచి ఫలితాలు తప్పక లభిస్తాయని వేమన బోధనలను ఇన్చార్జి జిల్లా కలెక్టర్ మేఘా స్వరూప్ వివరించారు. ఇది ప్రజాసేవలో ఉన్న ప్రతి ఒక్కరికీ అనుసరణీయమైన బోధన అని తెలిపారు. యోగి వేమన గొప్పతనాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన సీపీ బ్రౌన్ సేవలు మరువలేనివని, మన భాష, సంస్కృతి విలువలను ప్రపంచం గుర్తించడం గర్వకారణమని ఇంచార్జి జిల్లా కలెక్టర్ అన్నారు. వేమన పద్యాలు, సూక్తులు భావితరాలకు చేరేలా చూడటం మన అందరి బాధ్యత అని, ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నవారు వేమన బోధనలను తమ ఉద్యోగ బాధ్యతల్లో అమలు చేయాలని సూచించారు. నిజాయితీతో విధులు నిర్వహించడం, ప్రజల పట్ల సేవాభావంతో పని చేయడమే వేమనకు అర్పించే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామ మూర్తి, ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ పీ శ్రీనివాస్ రావు, సత్యసాయి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గురువా రెడ్డి, పాఠశాల విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

## రాజమండ్రి ప్రెస్ క్లబ్ వద్ద

# మరోసారి ఉద్రిక్తత

- ▸▸ వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ నిరసన శిబిరంలో ఉత్కంఠ
- ▸▸ పరిస్థితిని పరిశీలించడానికి దీక్షా శిబిరానికి వచ్చిన సీఐ, డిప్యూటీ తహసీల్దారు
- ▸▸ ప్రెస్ క్లబ్ సీజ్ చేయడానికి రెవెన్యూ అధికారులు వచ్చారని వదంతులు
- ▸▸ పాత్రికేయులలో ఇరువర్గాల మధ్య దాదాపు అర్ధ గంటకు పైగా ఘర్షణ వాతావరణం..
- ▸▸ పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చిన ప్రకాశ్ నగర్ సీఐ





**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 19:** తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కేంద్రం రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్ వివాదం రోజు రోజుకూ శృతిమించుతోంది. రాజమండ్రి ప్రెస్ క్లబ్ కు గత ఏడు సంవత్సరాలుగా ఎన్నికలు నిర్వహించడం లేదు. గత ఏడేళ్ళ ఆర్థిక లావాదేవీలు ప్రకటించడం లేదు. ఈ నేపథ్యంలో ప్రెస్ క్లబ్ బైలా నిబంధనలు మేరకు ప్రతీ సంవత్సరం ఎన్నికలు నిర్వహించాలని డిమాండు చేస్తూ వర్కింగ్ జర్నలిస్టుల జేఏసీ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న సంగతి విదితమే. అధికారుల ఆదేశాల మేరకు సంక్రాంతి ముందు నుండి తాత్కాలికంగా రిలే దీక్షలు వాయిదా వేసిన జేఏసీ సోమవారం నుండి మళ్ళా రిలే దీక్షలను ప్రారంభించింది. సోమవారం రిలే దీక్షలలో పాత్రికేయులు పొక్కులూరి రామమూర్తి, ముక్కపాటి రామమూర్తి శర్మ (రాంబాబు), సింగంశెట్టి సూర్య రాఘవేంద్ర పాల్గొన్నారు. వీరికి జేఏసీ కన్వీనర్ డీ అబ్రహం లింకన్ పూలమాలలు వేసి దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. సాయంత్రం దీక్షలను సీనియర్ పాత్రికేయులు కిరణ్ కుమార్ రాజు నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు.

**శిబిరాన్ని సందర్శించిన సీఐ, డిప్యూటీ తహసీల్దారు..**

పోలీసులకు అందిన సమచారమో, ఫిర్యాదో..మొత్తంపై ఎస్ఐ, పోలీసు సిబ్బంది వచ్చి పరిస్థితిని సమీక్షించారు. జేఏసీ రిలే దీక్షల శిబిరాన్ని పరిశీలించారు. మరికొద్ది సమయానికే ప్రకాశ్ నగర్ సీఐ, డిప్యూటీ తహసీల్దారు రిలే దీక్షా శిబిరానికి చేరుకున్నారు. డిప్యూటీ తహసీల్దారు నిరసన దీక్షా శిబిరంలోనికి రాగానే "వుయ్ వాంట్ జస్టిస్, ప్రెస్ క్లబ్ ఎన్నికలు జరిపించాలి, ఏడేళ్ళ ప్రెస్ క్లబ్ జమా ఖర్చులపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి".. అంటూ బిగ్గరగా నినాదాలు చేశారు. ఈ లోగా మరొక వర్గం నుంచి వివరాలు సేకరించేందుకు డిప్యూటీ తహసీల్దారు జై గణేష్ చౌక్ వద్దకు (ప్రెస్ క్లబ్ ఎదురుగా) వెళ్ళి, ఇద్దర్ని రమ్మనమని కబురు పంపారని తెలిసింది. అయితే అప్పటికే జేఏసీకి వ్యతిరేక వర్గం తమ అనుచర వర్గంతో మొహరించింది. ప్రెస్ క్లబ్ వద్ద పాత్రికేయులు రెండు వర్గాలుగా మొహరించడం, మరో వైపు పోలీసులు, ఇంకో వైపు రెవెన్యూ శాఖ అధికారులు చేరుకోవటంతో..పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

**ప్రెస్ క్లబ్ కు తాళాలు వేయబోతున్నారు!..**

సోమవారం మధ్యాహ్నం ప్రెస్ క్లబ్ వద్ద పాత్రికేయులలోని ఉభయ వర్గాలలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. రెవెన్యూ ఉన్నతాధికారుల ఆదేశాలతో " సీజ్ ఆర్డర్" తో డిప్యూటీ తహసీల్దారు ప్రెస్ క్లబ్ వద్దకు వచ్చారనే ప్రచారం జరిగింది. స్పష్టమైన ఆదేశాలతోనే డిప్యూటీ తహసీల్దారు సంఘటనా ప్రాంతానికి వచ్చారని టాక్ వినవచ్చింది. ఒక దశలో జేఏసీకి వ్యతిరేక వర్గం డిప్యూటీ తహసీల్దారు పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసినట్టు చెబుతున్నారు. ఇదేమీ ప్రభుత్వ కార్యాలయం కాదు..తాళాలు ఎలా వేస్తారో అదీ చూస్తామని విచారణకు వచ్చిన డిప్యూటీ తహసీల్దారు పై కొందరు తీవ్ర స్వరంతో రంకెలు వేశారని జేఏసీ ప్రతినిధులు చెబుతున్నారు.

ఒక అధికారి విధులకు ఆటంకం కల్గించడం ఎంత వరకూ సమంజసమని, ఇది చట్టరీత్యా నేరమని జేఏసీ ప్రతినిధులు వ్యాఖ్యానించారు. కాగా డిప్యూటీ తహసీల్దారు, సీఐ సమక్షంలో ఇరువర్గాలూ వాగ్వాదానికి దిగడంతో ప్రెస్ క్లబ్ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఇరువర్గాలను శాంతింపజేయడానికి సీఐ జోక్యం చేసుకోక తప్పలేదు. పరిస్థితిని ఎప్పటికప్పుడు తమ పై ఉన్నతాధికారులకు డిప్యూటీ తహసీల్దారు వివరిస్తూ..వారి సూచనలకు అనుగుణంగా చర్యలకు ఉపక్రమించారు.

**21న ఇరువర్గాలతో తహసీల్దారు సమావేశం..**

రాజమండ్రి ప్రెస్ క్లబ్ ఎన్నికలు తదితర డిమాండ్ల విషయంలో చర్చించేందుకు రాజమహేంద్రవరం అర్బన్ తహసీల్దారు పీహెచ్జీఆర్ పాపారావు రెండు వర్గాలకు నోటీసులు జారీ చేశారు. రెండు వర్గాల నుండి చెరొక అయిదుగురు సభ్యులు చొప్పున ఈ నెల 21వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు రికార్డులతో సహా హాజరు కావాలని అర్బన్ తహసీల్దారు ఆ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 21వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు రాజమండ్రి ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో ఏ విధమైన కార్యకలాపాలు, మీటింగ్ లు నిర్వహించరాదని ఆ నోటీసులో అర్బన్ తహసీల్దారు స్పష్టంగా పేర్కొన్నారు.

## సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు 40 గంటల మధ్యవర్తిత్వ

# శిక్షణా తరగతులు

- న్యాయవాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత





**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 19:** సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు మధ్యవర్తిత్వ విధానాన్ని మరింత ప్రభావవంతంగా అమలు చేయడంలో భాగంగా 40 గంటల మధ్యవర్తిత్వ శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతోందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో సుప్రీం కోర్టు మధ్యవర్తిత్వం- రాజీ ప్రాజెక్టు కమిటీ (ఎంసీపీసీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మధ్యవర్తిత్వ శిక్షణా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ సివిల్ ప్రొసీజర్ కోడ్89 ప్రకారం వివాదాలను నాలుగు ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా పరిష్కరించే అవకాశం ఉందని, వాటిలో మధ్యవర్తిత్వం ఒక ముఖ్యమైన విధానమని అన్నారు. న్యాయాధికారులు ఒక కేసు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కార సాధ్యం అవుతుందని నిర్ధారించినప్పుడు, ఆ కేసులను మధ్యవర్తిత్వ కేంద్రానికి సిఫారసు చేయడం జరుగుతుందని గంధం సునీత తెలిపారు. నియమ నిబంధనల ప్రకారం జ్యుడీషియల్ అధికారి లేదా న్యాయవాదిని మధ్యవర్తిగా నియమించి తదుపరి సమస్యలు తలెత్తకుండా సహేతుకమైన పరిష్కారం చూపించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. లోక్ అదాలత్ ద్వారా సివిల్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, భూసేకరణ కేసులు, ఎగ్జిక్యూటివ్ కేసులు, మోటార్ వాహన ప్రమాదాలకు సంబంధించిన ఎంవీఓపీ కేసులు పరిష్కారానికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ విధంగా కేసులు పరిష్కారమైతే కోర్టు ఫీజు కూడా తిరిగి లభిస్తుందని చెప్పారు. మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారమైన కేసులపై తిరిగి అప్పీల్‌కు అవకాశం ఉండదని స్పష్టం చేశారు. దీని వల్ల కోర్టులపై 25 నుండి 50 శాతం వరకు భారం తగ్గే అవకాశం ఉందని తెలిపారు. నిజమైన కేసులను మాత్రమే మధ్యవర్తిత్వానికి తీసుకురావాలని, శిక్షణ పొందిన బృందానికి ఆయా కేసులు రిఫర్ చేయడం జరుగుతుందని చెప్పారు. అందరికీ ఆమోదయోగ్యంగా, సమరసతతో వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం ఒక చక్కటి వేదికగా నిలుస్తుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం సోమవారం నుండి ఈ నెల 23వ తేదీ వరకు "మధ్యవర్తిత్వం యొక్క భావన -సాంకేతికతలు" అంశంపై తూర్పు గోదావరి జిల్లా న్యాయవాదుల కోసం, రాజమహేంద్రవరంలోని జిల్లా న్యాయ సేవల అథారిటీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్ శ్రీ లక్ష్మి, మీడియేషన్ మాస్టర్ ట్రైనర్ (ఢిల్లీ) ఎస్ హెచ్ సురేందర్ సింగ్, మీడియేషన్ మాస్టర్ ట్రైనర్ (కేరళ) పీఎం మొహమ్మద్ షిరాజ్, ఇతర న్యాయమూర్తులు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన 35 మంది న్యాయవాదులు పాల్గొన్నారు.



## పుట్టకొండలో లక్ష్మీనరసింహస్వామి కల్యాణ ఉత్సవాలకు శ్రీకారం

**పెదపూడి, (మనసులో మాట) జనవరి 20;** రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన పెదపూడి మండలం పుట్టకొండలోని స్వయంభు లక్ష్మీనరసింహస్వామి కల్యాణ ఉత్సవాలకు సోమవారం శ్రీకారం చుట్టారు. ఆలయ ఈవో వడ్డాది సత్యనారాయణ, ధర్మకర్త అనంత ఆచార్యుల ఆధ్వర్యంలో అర్చకులు పీసపాటి గోపాల ఆచార్యులు, ఇతర ఆచార్య బృందం శ్రీ అధ్యయనోత్సవాలకు, కల్యాణోత్సవలకు శ్రీకారం చుట్టారు. సాక్షాత్తు శ్రీ లక్ష్మీనరసింహస్వామి తుల్యాబాగ నదీ తీరాన అటవీ క్షేత్రములో గల ఒక పుట్ట లో ఉధ్భవించటంతో ఈ క్షేత్రం వాల్మీకాద్రి క్షేత్రం గా ప్రసిద్ధి చెందింది. స్వయంభు లక్ష్మీ నరసింహ స్వామిని సకల దేవగణాలు స్తోత్ర పటణాలతో శాంతింప చేయడంతో స్వామి లక్ష్మీ స్వరూపుడిగా మారినట్లు ఆలయ చరిత్ర వివరిస్తుంది. జనవరి 29న స్వామి వారి రథోత్సవం, 30వ తేదీ తెల్లవారుజామున స్వామి వారి దివ్య కళ్యాణం నిర్వహిస్తామని ఈవో వడ్డాది సత్యనారాయణ తెలిపారు. స్వామి వారి ఉత్సవాలను జనవరి 19 నుండి ఫిబ్రవరి 2 వరకు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పాలకవర్గ సహకారంతో నిర్వహించనున్నట్లు వడ్డాది సత్యనారాయణ తెలిపారు

## యోగి వేమనకు నివాళులర్పించిన జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్



**కాకినాడ (మనసులో మాట) జనవరి 19..** ప్రజా కవి, సామాజిక సంస్కర్త యోగి వేమన జయంతిని పురస్కరించుకుని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ వేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వేమన తన పద్యాల ద్వారా సమాజం లోని మూఢనమ్మకాలను పారద్రోలి, మానవతా విలువలను చాటి చెప్పారని ఆయన సేవలను కొనియాడారు. యోగివేమన తెలుగు సాహితీ, సామాజిక చరిత్రలో తనదైన ముద్ర వేసిన మహనీయుడని పేర్కొన్నారు. అతి సామాన్యమైన భాషలో గంభీరమైన జీవిత సత్యాలను బోధించిన గొప్ప దార్శనికుడు వేమన అని పేర్కొన్నారు. వేమన అందించిన సందేశాలు నేటి సమాజానికి, ముఖ్యంగా యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఎస్పీ కొనియాడారు. యోగివేమన జయంతిని రాష్ట్ర వేడుకగా నిర్వహించడం భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ బ్రాంచి డియస్పి సత్యన్నారాయణ, ఎఆర్ డి యస్ పి శ్రీహరి రావు, డి.పి.ఓ. అడ్మినిస్ట్రేటివ్ అధికారి మూర్తి, ఇతర పోలీస్ అధికారులు, డిపిఓ. సిబ్బంది పాల్గొని యోగి వేమనకు నివాళులర్పించారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో పీజీఆర్ఎస్

**- జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్న ఎస్పీ డీ నరసింహ కిశోర్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 19:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని సోమవారం తూర్పు గోదావరి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ డీ నరసింహ కిషోర్ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చారు. నేటి పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం" కార్యక్రమానికి 20 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులను ఎస్పీ డీ నరసింహ కిశోర్ స్వీకరించారు.

# కుంతిదేవి అమ్మవారి జాతర మహోత్సవాలకు కంబాల రూ. లక్ష విరాళం

**- 200 మంది దళిత మహిళలకు పట్టు చీరలు పంపిణీ**



**గోకవరం (మనసులో మాట), జనవరి 19:** గోకవరం మండలం తంటికొండ గ్రామంలోని సంజీవయ్య నగరలో సోమవారం నిర్వహించిన మాతృశ్రీ కుంతిదేవి అమ్మవారి జాతర మహోత్సవాల్లో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలిత కంబాల డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దళితులు పూలవర్షం కురిపిస్తూ తీన్మార్ డప్పులతో జై,జై లు పలుకుతూ కంబాల శ్రీనివాసరావుకి ఘన స్వాగతం పలికి, పూలమాలలతో సత్కరించారు. కంబాల శ్రీనివాసరావు విరాళంతో నూతనంగా నిర్మించిన కుంతిదేవి అమ్మవారి ఆలయాన్ని ఆయన ప్రారంభించారు. జాతర సందర్భంగా 200 మంది దళిత మహిళలకు పట్టు చీరలు పంపిణీ చేశారు. అలాగే కుంతిదేవి అమ్మవారి జాతర మహోత్సవాలకు లక్ష రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మనమందరం భారతీయులమని, కులమత బేధాలు లేకుండా అన్నదమ్ముల్ల, కలిసి జీవించాలని కోరారు. తాను దళితులకు ఎప్పుడు అండగా ఉంటానని అన్నారు. కులమతా, రాజకీయాలకు అతీతంగా మూడు నియోజకవర్గాల్లో పేద ప్రజలకు సొంత డబ్బుతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, దళితులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు

# సులోచన పాల్ పదవీ అభినందన విరమణ సభ



**గోకవరం (మనసులో మాట), జనవరి 19:** గోకవరం మండలం మల్లవరం డివిపిఆర్ స్కూల్ ఆవరణంలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో శారా సులోచన పదవీ విరమణ అభినందన సభ ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ మోర్త శారా సులోచన 1963 వ సంవత్సరంలో గోకవరంలో యోహాను, జోషి భాయ్ దంపతులకు ఏడవ సంతానముగా జన్మించారు. సులోచన టీచర్ ఎలిమెంటరీ విద్య నుండి పదవ తరగతి వరకు గోకవరంలో, ఇంటర్ కోరుకొండ లో, డిగ్రీ ఉమెన్స్ కాలేజీ రాజమహేంద్రవరం లో, బిఈడి 1988 సం.లో విజయనగరం ఎంఆర్ కాలేజీలో పూర్తి చేశారు. బిఈడి పూర్తి చేసిన వెంటనే 1988 సం.లో స్వర్గీయ యాళ్ళ ప్రసాదరావు కాంతమ్మ స్థాపించిన డివిపిఆర్పే యూపీ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా బాధ్యతలు స్వీకరించి సుమారు 38 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేశారు. 1992 ఏప్రిల్ 27వ తేదీన అదే పాఠశాలలో పనిచేస్తున్న యాళ్ళ అబ్రహం పాల్ ని వివాహం చేసుకున్నారు. వీరికి ఇరువురు సంతానం పెద్ద కుమార్తె సైనిశ్రీ పాల్ కెనడా దేశంలో రీసెర్చ్ ఇంజనీర్ గా ఉద్యోగం చేయుచున్నారు. రెండవ కుమార్తె సోఫీ శ్రీపాల్ ఎంబిబిఎస్ డాక్టర్ గా రాజమండ్రి బొల్లినేని హాస్పిటల్ లో పనిచేయుచున్నారు. శారా సులోచన 2015 సం.లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్నారు. సైన్స్ ఫైర్ ఐటమ్స్ తయారు చేయుటకు మంచి ఆలోచనతో వర్కింగ్ మోడల్ తయారు చేయడం. యుటిఎఫ్ వారు ఏర్పాటు చేసిన సైన్స్ ఫైర్ లో రెండవ స్థానం, మండలంలో అనేకసార్లు ప్రథమ బహుమతులు సాధించడం లో వీరు కృషి ఎంతో ఉన్నతమైనదని, పోటీ పరీక్షలకు విద్యార్థులను తయారు చేయడం, బెత్తం వాడకుండా విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచడంలో సులోచన టీచరుకు ఎవరూ సాటిరారని పలువురు పేర్కొన్నారు. అమ్మాయిల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించడం, బాలిక విద్యను ప్రోత్సహించడం ఆమె ప్రత్యేకత. ఉద్యోగంలో చేరినప్పటి నుండి అంకితభావంతో పనిచేస్తూ, జాతీయ పర్వదినాలలో అనేక మంది విద్యార్థులను నాయకులుగా, విచిత్ర వేషాలు వేయించడం, పాఠశాల క్రిస్మస్, పాఠశాల వార్షికోత్సవానికి సంస్కృత కార్యక్రమాలు చేయించడంలో సులోచన పాల్ ముందుండే వారన్నారు. పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, , యుటిఎఫ్ , ఎస్ టి యు నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు శారా సులోచన టీచర్ ను శాలువాలతో, బొకేలతో, గజమాలలతో, మెమొంటోలతో, నూతన వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఓల్డ్ స్టూడెంట్స్ అందరూ కలిపి ఎడ్ల బండి మీద సులోచన టీచర్ ను కూర్చోబెట్టి, పువ్వులు జల్లుకుంటూ స్కూల్ నుండి ఇంటి వరకు లాగి వారి ప్రేమను చూపించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత సులోచన టీచర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సుధీర ప్రాంతాల నుండి విచ్చేసి సన్మానించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు, ఆశీస్సులు తెలియజేశారు

# ఆంధ్ర రాష్ట్ర రాజకీయాల్లో త్వరలో పెను మార్పులు?!

**- మౌనంగా ఉండటానికి నెలకు రూ.45 కోట్లుకు బేరం కుదుర్చుకున్న ఆ రాజకీయ పార్టీ అధినేత ఎవరు??**

**- 2026 - ఉగాది కి ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ వారసుడు ముఖ్యమంత్రి కాబోతున్నారా??**

**- చంద్రబాబు కూటమితో మరో 15 ఏళ్లు స్నేహానికి తిరుగు లేదంటున్న రాజకీయ రహస్యం అదేనంటారా !**

**- రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 19:** పవన్ కళ్యాణ్ తో ఆంధ్ర రాష్ట్రానికి ఏమైనా ఉపయోగం వుందంటారా ..అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ) ప్రధాన కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ వారాంతపు సమావేశంలో ఆర్పీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ సూటిగా ప్రశ్నించారు.

ధనమే ప్రధాన అజెండాగా ఆంధ్ర రాష్ట్ర రాజకీయాలు పెనవేసుకు పోతున్నాయా అంటే అవును అనే సాంకేతాలు ఆంధ్రులను భయాందోళనకు గురి చేస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు సంక్షేమం కోసం ప్రస్తుత ఆంధ్ర పాలకులకు అక్కరలేకపోతుందని, రోజు రోజుకు ఓటర్లను బిక్షగాళ్లుగా మార్చటమే నేటి కార్పొరేట్ రాజకీయ పార్టీల విష వ్యూహంగా కనపడుతోందన్నారు. యావత్ ఆంధ్ర రాష్ట్రం మొత్తం రాజకీయాలు అన్ని

ఆ రెండు కుటుంబాల మధ్యనే జరిగే విధంగా అదే నిత్యం ప్రజలు చర్చించుకునే విధంగా గంజాయి కన్నా ప్రమాదకరమైన వ్యూహ రచనతో కార్పొరేట్ ప్రచారాన్ని నిత్యం మనుషుల మెదడుల్లో చొప్పిస్తున్నారన్నారు. గజ దొంగలు కన్నా ప్రమాదకరమైన ఆర్థిక నేరగాళ్లు ఆంధ్ర రాష్ట్రాన్ని నేడు శాసిస్తున్నారు పాలిస్తున్నారన్నారు. నేటి గెలుపోటములు ఓటరు వేసే ఓట్లలో లేదని,

ఈవీఎంలలో మాత్రమే ఆ రహస్యం దాగి వుందన్నారు. దొంగలు దొంగలూ ఊళ్ళు పంచుకునే పాత సామెత వలే ప్రస్తుత పాలకులు అధికారాన్ని సొంత ప్రయోజనాలకు అమ్మేసుకుంటున్నారన్నారు. ఆంధ్ర రాష్ట్ర అధికారాన్ని సైతం ప్రజలు ఊహించని విధంగా ముందు ముందు ఆంధ్ర రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించడం ఖాయం అన్నారు. ఈ మార్పులు ఆంధ్రుల భవిష్యత్తుకు పెను ప్రమాదంగా సంభవిస్తాయని ఆయన తీవ్ర ఆందోళన చెందారు. ఆంధ్ర రాష్ట్రంలో ప్రశ్నిస్తానని తెలంగాణా రాష్ట్రం నుండి వచ్చి ఆంధ్ర ప్రజలను నమ్మించి అధికారంలో భాగస్వామ్యంగా కొనసాగుతున్న ఒక రాజకీయ పార్టీ మౌనంగా ఉండటానికి, అవసరం అయినప్పుడల్లా సందర్భానుచితం మరో 15 ఏళ్లు చంద్రబాబు కూటమి జెండానే మోయాలని సాంకేతాలు ఇస్తున్న ఆ పార్టీ అధినేతతో భారీ ఒప్పందం కుదిరిందని గుసగుసలు వినిపిస్తున్నాయన్నారు. చెప్పిన చోట సంతకాలు పెట్టు, మాట్లాడమన్న చోట మాట్లాడు, రెచ్చి పోయే చోట రెచ్చిపో, కూర్చోమన్న చోట కూర్చో అనే ఒక రహస్య ఒప్పందానికి ప్రతి నెల రూ.45 కోట్లు ఇచ్చుటకు బారి ఒప్పందం కుదిరిందంటున్నారన్నారు. "ఆశ్చర్యంగా వుంది కదూ.. ఈ సొమ్ము మొత్తం ఆంధ్రుల శ్రమ దోపిడీ అని గుర్తుంచుకోండి ఆంధ్రులరా !.. ఈ మొత్తం అప్పులు మనమే కాదు మన బిడ్డలు, వారి బిడ్డలు, మరో తరం బిడ్డలు సైతం తీరుస్తు ఉండటమే.., ఈ భయంకరమైన ద్రోహం , మోసాన్ని నేటి యువత ప్రశ్నించకుండా వారి యుక్త వయస్సును మాదక ద్రవ్య లకు బానిసలుగా మార్చేస్తున్నారని" మేడా ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో ఆ రెండు కుటుంబాల వారసులు మాత్రమే సంపదను అనుభవించాలని, రాజకీయాలను శాసించాలనే మహా కుట్రలో భాగమే నేటి ఆంధ్రా పాలకుల వ్యూహం అని విమర్శించారు. మహా భారతంలో ద్రోణుడు రచించిన పద్మవ్యూహాన్ని మించిన చక్ర వ్యూహం సుడి గుండంలో ఆంధ్రుల భవిష్యత్తు ఇరుక్కు పోయిందని ఆయన తీవ్ర మనస్థాపం చెందారు.

2026 - ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకుని గడియలు అనుకూలంగా వుంటే ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ వారసుడును ముఖ్యమంత్రిని చేసే విధంగా పాచికలు సిద్ధం అవుతున్నాయా! ముహూర్త బలం అనుకూలించక పోతే 2027 - రాజమండ్రి పుష్కరాలకు ఖాయం అని విశ్వాసనీయ వర్గాల భోగట్టా అన్నారు. నెలకు రూ.45 కోట్లు మాత్రం ఈ ఉగాది నెల నుండే ప్రారంభం అన్నట్టు రహస్యం ఒప్పందంలో ప్రధాన ఘట్టం అని, ఆంతర్య నిఘా వర్గాల సమాచారం అంటున్నారని అన్నారు. ప్రజల భవిష్యత్తు కోసం, ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతి కోసం, యువత అభివృద్ధి కోసం నేటి పాలకులకు అవసరం లేక పోతోందన్నారు. చంద్రబాబు కూటమి సర్కార్ కు మరో 15 ఏళ్లు తిరుగు లేదు అంటున్న పవన్ కళ్యాణ్ మాటల్లో నిగూఢ రహస్యాన్ని ఆంధ్రులు ఇప్పుడిప్పుడే గ్రహిస్తున్నారన్నారు. చంద్రబాబు కూటమి ఇప్పటి వరకు చేసిన అప్పులకు అందుకు జరిపిన అభివృద్ధి, పనులపై ఖచ్చితమైన శ్వేత పత్రం ప్రభుత్వం అధికారికంగా ప్రకటించగలదా అంటూ ఆయన సూటిగా ప్రశ్నించారు.

తెలంగాణా కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న పవన్ కళ్యాణ్ తో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు, భద్రత కు, ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఏమైనా ఉపయోగం వుందా అని మేడా ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి ప్రవేశించిన నుండి నేటి వరకు ఏ ఒక్క మాటనైనా నిలబెట్టుకున్నారా..పవన్ కళ్యాణ్ అంటే మోసం , అబద్దం , దగా అన్నట్టు నేడు ఆంధ్రులు అసహ్యంచుకుంటున్నారన్నారు. ఆంధ్రుల అమాయకత్వాన్ని పవన్ కళ్యాణ్ వంటి కాలక్షేప రాజకీయాలు ఆంధ్ర రాష్ట్ర యువత భవిష్యత్ కు ప్రమాదంగా మారాయన్నారు. పవన్ కళ్యాణ్ అధికారానికి ముందు, అధికారం తర్వాత ఆంధ్రప్రదేశ్ కు మేలు జరిగే ఏ ఒక్క పనైనా పవన్ కళ్యాణ్ చేయగలిగారా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ మన ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు అవసరం వుందంటారా..అని నేడు మెజార్టీ ఆంధ్రులు ఆలోచనలో పడ్డారని ఆర్పీసీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ అన్నారు.

సభకు ఆర్పీసీ సీనియర్ నేతలు పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. సమావేశంలో ఆర్పీసీ నేతలు డీవీఆర్ మూర్తి, సిమ్మా దుర్గారావు, వర్ధనపు శరత్ కుమార్, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్, ఆకుల మణికాంత్, వల్లి శ్రీనివాసరావు, బసా సోనియా, కందివలస రమణ, యర్రా బాల మురళీకృష్ణ, చల్లా సాంబశివరావు, మాసా అప్పాయమ్మ , కూరాకుల నాగమణి, అడపా శేషగిరి, చల్లా వంశీ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ విరాళం

**ఐ. పోలవరం, (మనసులో మాట)డిసెంబర్ 19..** మురమళ్ళ లో నిత్యకల్యాణం పచ్చతోరణం గా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన ట్రస్ట్ కి ఆదివారం రాత్రి భక్తుడు విరాళం అందించారు. కాకినాడ కి చెందిన శ్రీ కళ వెంకట శ్రీ సాయి భార్గవ్ రు 10,116 శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ కి అందజేశారు. ఈసందర్భంగా దాత కు అర్చకులు ప్రత్యేక దర్శనం అందించారు. శేష వస్త్రం, స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందించి సత్కరించారు. దాతను చైర్మన్ శ్రీ దాట్ల రామకృష్ణం రాజు, సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి వి. సత్యనారాయణ అభినందించారు. నిత్యం స్వామి వారి ఆలయంలో రాత్రి కల్యాణానికి విచ్చేసే భక్తులకు శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ ద్వారా నిత్యాన్నదాన పథకాన్ని దేవస్థానం ఏర్పాటు చేసింది. ప్రతిరోజూ వందల మంది భక్తులు నిత్యాన్నదానంలో పాల్గొంటూఉంటారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి మాట్లాడుతూ స్వామి వారికి సమర్పించే కానుకలు, మొక్కుబడులు, అలాగే నిత్యాన్నదాన విరాళాలు ఆన్లైన్ ద్వారా చెల్లించే అవకాశం ఉందని దేవాదాయశాఖ అధికారి తెలిపారు.

## 2026-27 విద్యుత్తు ఛార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ

**- నేటి నుంచి నిర్వహణ**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 19 :** ఈ ఆర్థిక సంవత్సరానికి (2026-27) అమలు చేయనున్న విద్యుత్తు ఛార్జీల (టారిఫ్)పై ప్రజా భిప్రాయాలను తెలుసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ నుంచి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తూర్పు గోదావరి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కే తిలక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ విద్యుత్తు పంపిణీ సంస్థలు సమర్పించిన టారిఫ్ పిటీషన్లపై విద్యుత్తు వినియోగదారులు, రైతులు, పరిశ్రమలు, వ్యాపారులు, వినియోగదారుల సంఘాల అభిప్రాయాలు సేకరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు రాజమహేంద్రవరం గోదావరి గట్టు వద్ద ఉన్న సర్కిల్ కార్యాలయం, నిడదవోలు, రాజమండ్రి డివిజన్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చని పేర్కొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జనవరి 20న తిరుపతిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. జనవరి 22, 23 తేదీల్లో విజయవాడలో, జనవరి 27న కర్నూలులో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు https://www.eliveevents.com/aperc2026 లింక్ ద్వారా ఆన్లైన్లో చూడవచ్చని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభిప్రాయాలు వ్యక్తం చేయదలచుకున్న వారు ముందస్తుగా సంబంధిత సర్కిల్, నిడదవోలు, రాజమండ్రి డివిజన్ కార్యాలయాలను సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని తిలక్ కుమార్ సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ కే తిలక్ కుమార్ కోరారు.

## ఆక్రమణలు పెంటకుప్పల అడ్డగా పంట కాలువ



**పెదపూడి, (మనసులో మాట) జనవరి 19;** పెదపూడి మండలం కరకుదురు గ్రామంలోని ఒక పంట కాలువను కొందరు ఆక్రమించగా, మరికొందరు పెంటకుప్పల అడ్డగా మార్చివేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టి పట్టినట్లు, చూసి చూడనట్లు వ్యవహరించడంతో కాలువ కనుమరుగవుతుంది. కరకుదురు కెనాల్ గా పిలిచే ప్రధాన కాలువకు అనుబంధంగా ఉన్న పంట కాలువను అనేకమంది ఆక్రమించడంతో పరిస్థితి ప్రమాదగంటికలు మ్రోగిస్తోంది. ఈ కాలువపై సుమారు 250 ఎకరాల పంట పొలాలు ఆధారపడి ఉన్నాయి. తొలకరి సంగతి ఎట్లా ఉన్నా దాల్వా సీజన్లో పరిస్థితి ఇబ్బందికరంగా ఉంటుందని రైతులు వాపోతున్నారు. అధికారులకు, నీటి సంఘాల అధ్యక్షులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో పరిస్థితి మరింత దుర్భరంగా మారిందని రైతులు వివరించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పంట కాలువపై ఉన్న ఆక్రమణలను తొలగించి, పంట పొలాలకు సక్రమంగా సాగినీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. కాలువ దుస్థితిపై ఇరిగేషన్ జేఈఈ నీ వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులో లభించకపోవడం విశేషం.

## జాతీయస్థాయిలో జాతీయ యువజన విధానం ముసాయిదా తయారు పై కసరత్తు...

**కాకినాడ యువజన సంక్షేమ శాఖ**

**ముఖ్య కార్యనిర్వాణాధికారి కె ఎస్ వి కాశీ విశ్వేశ్వరరావు**

**కాకినాడ (మనసులో మాట) జనవరి 19..** జాతీయ స్థాయిలో జాతీయ యువజన విధానం, 2025 ముసాయిదాను తయారు చేసి, పబ్లిక్ డొమైన్లో యువజన వ్యవహారాల శాఖ అప్లోడ్ చేసింది. పౌరుల మరియు వివిధ భాగస్వామయముగల వారి నుండి సలహాలు మరియు సూచనల కోసం https://yas.nic.in/en/national`youth`policy లింక్లో అందుబాటులో ఉందని యువజన సంక్షేమ శాఖ సెట్ రాజ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె ఎస్ వి కాశీ విశ్వేశ్వరరావు సోమవారం తెలిపారు.. ముసాయిదాపై రాష్ట్ర కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ సూచనలను మరియు సలహాలు యువజన వ్యవహారాల శాఖ, భారత ప్రభుత్వం సూచన మేరకు తెలియజేయవలసినదిగా మరియు విస్తృత ప్రచారం చేయవలసినదిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ కమీషనర్ వారు తెలియజేసినారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లో గల యూత్ క్లబ్ సభ్యులు మరియు ఈ విభాగంతో అనుసందానంకాబడిన సంస్థలు "ముసాయిదా జాతీయ యువజన విధానం 2025" పై వారి యొక్క అభిప్రాయాలు మరియు సూచనలను ఈ క్రింది ఈ-మెయిలు అడ్రసునకు పంపించవలసినదిగా కోరడమైనది.



## వైసీపీ అధికారంలోకి రాగానే నారా లోకేశ్ ను అరెస్ట్ చేస్తాం

- ఎన్టీఆర్ పై చంద్రబాబుకు గౌరవం లేదన్న లక్ష్మీపార్వతి
- ఎన్టీఆర్ కు భారతరత్న ఇప్పించడంలో వెనకడుగు వేస్తున్నారని మండిపాటు
- తమ ప్రభుత్వం రాగానే లోకేశ్ పై ఎంక్వైరీ కమిషన్ వేస్తామని వ్యాఖ్య చేసిన లక్ష్మీపార్వతి.

**కాకినాడ (మనసులో మాట) జనవరి 19..** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పై వైసీపీ నేత లక్ష్మీపార్వతి సోమవారం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న మోసాలు, వెన్నుపోటు రాజకీయాలు పై ఆమె మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుకు కొత్తకాదని, ఇవన్నీ ఆయనకు అలవాటేనని దుమ్మెత్తి పోసారు . ఎన్టీఆర్ పేరుతో రాజకీయాలు చేయడం తప్ప, నిజంగా ఆయన పై ప్రేమ, గౌరవం చంద్రబాబుకు లేవని ఆరోపించారు. ఎన్టీఆర్ భారీ విగ్రహం ఏర్పాటు చేస్తామని ఇస్తున్న హామీలు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకేనని లక్ష్మీపార్వతి అన్నారు. ఇతర రాష్ట్రాల నాయకులు తమ రాష్ట్రానికి చెందిన మహానీయులకు భారతరత్న ఇప్పించేందుకు కేంద్రంపై పోరాటం చేస్తుంటే ఎన్టీఆర్ లాంటి మహానాయకుడి విషయంలో చంద్రబాబు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. నిజంగా ఎన్టీఆర్‌పై గౌరవం ఉంటే, కేంద్రంపై ఒత్తిడి చేసి భారతరత్న ఇప్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో హత్యలు, దౌర్జన్యాలు జరుగు తున్నాయని, దీనికి కూటమి ప్రభుత్వమే కారణమని అన్నారు. మంత్రి నారా లోకేశ్ పై కూడా తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ, వైసీపీ అధికారంలోకి రాగానే ఆయనపై ఎంక్వైరీ కమిషన్ వేసి అరెస్టు చేస్తామని ఆమె హెచ్చరించారు. లోకేశ్ ను జైల్లో పెడతామని అన్నారు. కూటమి ప్రభుత్వ అరాచకాల పై ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాస్తానని చెప్పారు. దుర్మార్గులకు అండగా నిలవడం అన్యాయమని, ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని లక్ష్మీపార్వతి పేర్కొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ముమ్మర వాహన తనిఖీలు

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

- జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ మీనా



**అమలాపురం(మనసులో మాట) జనవరి 19..** ప్రజల రక్షణే ప్రాధాన్యతగా రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిరంతరం ముమ్మరంగా కొనసాగుతాయని ముఖ్యంగా యువత మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్, హెల్మెట్ మరియు వాహన పత్రాలను కలిగి ఉండాలి నిబంధన అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా హెచ్చరించారు. కోనసీమ జిల్లా సోమవారం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు. జిల్లాలోని ఎస్.హెచ్.ఓలు మరియు పోలీస్ సిబ్బంది ప్రధాన కూడళ్లలో తనిఖీలు చేపట్టి, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీసులు ప్రధానంగా వయసు నిండకుండా వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

మద్యం సేవించి వాహనం నడపడం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి, మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు.

బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ లేని వారికి జరిమానా విధించడంతో పాటు ప్రాణ రక్షణలో హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా అతి వేగంగా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకున్నారు. కేవలం జరిమానాలు విధించడమే కాకుండా, రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీసు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. రహదారి నిబంధనలు పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలను, ప్రమాదాల వల్ల కుటుంబాలు ఎదుర్కొనే ఇబ్బందులను వివరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని కోరారు.

## ఘనంగా ప్రారంభమైన కోటి కుంకుమార్చన..

భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన మహిళలు - బ్రహ్మశ్రీ వడలి కుమార్ శర్మ నేతృత్వంలో నిర్వహణ





**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 19:** మాఘమాస దశమ వార్షికంగా సోమవారం నుంచి ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం వరకు నిర్వహించే సూర్యారాధన పూర్వక మహాలక్ష్మి సహిత ఉచిత సౌభాగ్య కోటి కుంకుమార్చన కోలమూరు హెచ్పీ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న పద్మాక్షి నగర్ లో బ్రహ్మశ్రీ వడలి కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఈ మహత్తర క్రతువులో భాగంగా తొలి రోజు గణపతి పూజ, పుణ్యాహవచనం, అంకురారోపణ, దీక్షాధారణ, రక్షాబంధనం, గోపూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మహిళలతో ఉచితంగా కుంకుమార్చన కార్యక్రమాన్ని ఆరంభించారు. ఈ సందర్భంగా వడలి కుమార్ శర్మ మాట్లాడుతూ మహిళలకు సర్వ శుభాలు, సౌభాగ్యం కలిగేందుకు ఈ కుంకుమ పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలకు పూజా ద్రవ్యాలు కూడా యాగశాల వద్దనే ఉచితంగా అందజేస్తున్నామని, అందరూ విచ్చేసి స్వయంగా కుంకుమ పూజలు చేసుకుని మహాలక్ష్మి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని అభిలాషించారు. పద్మాక్షి నగర్ ప్రాంత పరిసరాలు వేద మంత్రాలతో మార్మోగడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం 11.30 గంటలకు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం 4 గంటలకు లక్ష్మీదేవికి ప్రీతికరమైన పద్మాలు (తామర పువ్వులతో) మహాలక్ష్మి హోమం జరిగింది. 25వ తేదీన రథ సప్తమి పర్వదినం రోజున విశేష పూజలు, సూర్య కల్యాణం, 1వ తేదీన లక్ష్మీ నారాయణ కల్యాణం, మహా పూర్ణాహుతి అన్న సమారాధనతో పరిపూర్ణమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో రాజశేఖర్, పీఎల్ఎన్ ప్రసాద్, నాడి జ్యోతిష్యం తాడి కేదారనాథ్, ప్రశాంత్, దేవీ ప్రకాష్, రమేష్, మూర్తి కొండబాబు, సూర్యనారాయణ, వరహాల బాబు, కాలెపు జయ, శ్యామల, నాగేశ్వరి, భక్తులు పాల్గొన్నారు.

## గాది నాగరాజు ఆధ్వర్యంలో పేదలకు బియ్యం బస్తాలు నగదు పంపిణీ

- ముఖ్యఅతిథిగా హాజరైన తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట (మనసులో మాట) జనవరి 19..** జగ్గంపేట మండలం గుర్రంపాలెం పంచాయతీ సగర పేట, గుర్రంపాలెం గ్రామాలలో పలు పేద కుటుంబాలకు బియ్యం బస్తాలు నగదు తన సొంత ఖర్చుతో పంపిణీ చేసిన గుర్రంపాలెం పంచాయతీ జనసేన అధ్యక్షుడు గాది నాగరాజు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ముందుగా సగరపేటలో ఉన్న భగీరధుని విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం పేదలకు బియ్యం బస్తాలు నగదు అందజేసారు. ఈ సందర్భంగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ సహృదయంతో పేదలకు తన సొంత ఖర్చుతో బియ్యం బస్తాలు, నగదు పంపిణీ చేస్తున్న గుర్రంపాలెం పంచాయతీ జనసేన అధ్యక్షుడు గాది నాగరాజు ఈ సందర్భంగా అభినందిస్తున్నామని అన్నారు. గాది నాగరాజు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సహాయ గుణంతో మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ సహకారంతో ఈ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని పేదలకు సహాయం అందించడంలో నేను ఎప్పుడు నా వంతు సహాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సగర పేట జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## జగ్గంపేటలో పీ.హెచ్.సి లేక ప్రజల ఆరోగ్యంతో చెలగాటం

- తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలి - ఒమ్మి బిందుమాధవి రఘురామ్



**జగ్గంపేట (మనసులో మాట) జనవరి 19..** జగ్గంపేట మండలంలోని జగ్గంపేట గ్రామంలో ప్రస్తుతం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్.సి) లేకపోవడం వల్ల ప్రజలు తీవ్రమైన ఆరోగ్య, ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకుడు ఒమ్మి రఘురామ్ మరియు జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి అన్నారు. జగ్గంపేట శ్రీ స్వామి వివేకానంద విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో జగ్గంపేటలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి హెచ్ సి) కారణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్ సి)తొలగించడం జరిగిందని ఆపై జగ్గంపేటలో ఉన్న అదే సి హెచ్ సి ని గండేపల్లి మండలం జెడ్. రాగంపేటకు తరలించడం వల్ల నేడు జగ్గంపేట గ్రామం పూర్తిగా ప్రభుత్వ వైద్య సేవల నుంచి దూరమైందని అన్నారు.

సుమారు 24,000 మంది జనాభా కలిగిన పెద్ద గ్రామంలో ఒక్క ప్రభుత్వ ఆసుపత్రి కూడా లేకపోవడం పాలనా వైఫల్యానికి నిదర్శనం అని అన్నారు. ఈ రోజు ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా రాజపూడి పీహెచ్ సి కి వెళ్ళవలసిన పరిస్థితి వచ్చిందన్నారు. జగ్గంపేటలో పీహెచ్ సి లేకపోవడం వలన జగ్గంపేట మండలంలో రింగ్ రోడ్డు గ్రామాలు అన్నీ రామవరం తదితర గ్రామాలు ఎన్నో వ్యయ ప్రయాసలతో రాజపూడి వెళ్ళవలసిన పరిస్థితి అని అన్నారు. పీహెచ్ సి ఉండడం వల్ల గర్భిణీ స్త్రీలకు నిత్యం వైద్య పరీక్షలు, సురక్షిత ప్రసవ సేవలు, చిన్నపిల్లలకు టీకాలు, పోషణ కార్యక్రమాలు, జ్వరం, వైరల్ ఫీవర్, డయేరియా వంటి సాధారణ రోగాలకు తక్షణ చికిత్సలు, షుగర్, బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణకు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణ రక్షణ అందుతుందన్నారు. పేద ప్రజలకు ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో వైద్యం గ్రామస్థాయిలోనే జరిగేవి అన్నారు. ఈ రోజు పీహెచ్ సి లేకపోవడం వల్ల చిన్న అనారోగ్యాలకే ప్రక్క మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి అని, అత్యవసర సందర్భాల్లో విలువైన ప్రాణాలు ప్రమాదంలో పడే పరిస్థితి ఉందన్నారు.

గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, చిన్నపిల్లలు ఎక్కువగా బాధితులుగా ఉన్నారని, పీహెచ్ సి లేక ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడడంతో భారీ ఆర్థిక భారం అని, పేద ప్రజలు వైద్యం చేయించుకోలేని స్థితి అని అన్నారు. ఇది ప్రజల ఆరోగ్య హక్కుల ఉల్లంఘన క్రిందకు వస్తుందని అన్నారు. జగ్గంపేట గ్రామంలో వెంటనే ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి) ఏర్పాటు చేయాలని, పాత సి హెచ్ సి భవనంలో అయినా వెంటనే వైద్య సేవలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ అంశం మీద బుధవారం జరిగే జిల్లా పరిషత్ సమావేశంలో కలెక్టర్ ఇతర ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువెళతానన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ సమస్యపై దృష్టి సారించి పిహెచ్ సి ఏర్పాటుకు సహకరించాలన్నారు. ఈ సమస్య పరిష్కారంలో ఆలస్యం జరిగితే ప్రజా ఉద్యమాలకు పాలనా యంత్రాంగమే బాధ్యత వహించాలని, ప్రజల ప్రాణాల కోసం రాజీ పడేది లేదన్నారు. కార్యక్రమంలో వై యస్ ఆర్ పార్టీ శ్రేణులు పలువురు పాల్గొనడం జరిగింది.

## సమస్యల రహిత కాకినాడ నగర నిర్మాణానికి ప్రజల సహకారం అవసరం

- నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ



**కాకినాడ (మనసులో మాట) జనవరి 19..** కాకినాడ నగరాన్ని సమస్యల రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఆయన కాకినాడ నగరంలోని 9వ డివిజన్ పల్లంరాజునగర్లో పవన్ గార్డెన్స్ ప్రాంతాన్ని సందర్శించారు. ఆ ప్రాంతంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పరిసరాలు, పార్కులు, అలాగే ఆ ప్రాంతంలోని పారిశుద్ధ్య నిర్వహణ పనులను ఆయన పరిశీలించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో డ్రైనేజీపై ఏర్పాటు చేసిన రాళ్లు శిధిలావస్థకు చేరుకున్నాయని గుర్తించిన ఇంచార్జ్ కమిషనర్, వాటి స్థానంలో వెంటనే కొత్త రాళ్లు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

కాలనీ వాసులు ముందుకు వచ్చి తమ ప్రాంతాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని, ప్రజలు చొరవ చూపినప్పుడే సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం స్థానికులను పలకరించి పారిశుద్ధ్య నిర్వహణ పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, కాకినాడ నగరాన్ని సమస్యల రహిత నగరంగా, క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజలు నగరపాలక సంస్థ అధికారులకు పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. నగర అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వాములుగా మారాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు, ఏఈ రత్నమాల, శానిటేషన్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా జగ్గంపేట క్రీడా వికాస కేంద్రం



**జగ్గంపేట (మనసులో మాట) జనవరి 19..** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన క్రీడా వికాస కేంద్రం నేడు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయం తో నిర్మించిన ఈ క్రీడా వికాస కేంద్రం ప్రారంబానికి నోచుకోలేదు. దీనితో ఆ ప్రాంగణం మందుబాబులకు, జూదక్రీడలకు అడ్డాగా మారింది. క్రీడా వికాస ప్రాంగణం లో మందు బాటిల్లు దర్శనమిస్తున్నాయి. సంబంధిత అధికారులు ఇప్పటికైనా ఈ విషయంపై స్పందించకపోతే క్రీడా వికాస కేంద్రం జూద క్రీడా వికాస కేంద్రంగా మారిపోనుంది.

## బంగారయ్య తల్లిదండ్రులు పరామర్శించిన యనమల రామకృష్ణుడు



**కోటనందూరు (మనసులో మాట) జనవరి 19..** వైసీపీ నేతల దాడిలో అసువులు బాసిన టీడీపీ కార్యకర్త లాలం బంగారయ్య తల్లిదండ్రులనుపరామర్శించిన మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, ఘటనలో గాయపడిన మరో టీడీపీ కార్యకర్త రుత్తల దుర్గాప్రసాద్ లను పరామర్శించారు. లాలం బంగారయ్యకుటుంబానికిపార్టీ అండగా ఉంటుందని, ఆయన భరోసా ఇచ్చారు. వైకాపా అరాచకాలను ఉపేక్షించేది లేదని రాజకీయ కక్షలను పెంచి పోషించే వారిపై ఉక్కు పాదం మోపుతామన్నారు. ఇలా దాడులు చేస్తే అధికారం రాబోదని, ప్రజలకు సేవ చేస్తేనే రాజకీయంగా ప్రజలు ఆదరిస్తారని యనమల పేర్కొన్నారు. రాయలసీమ సంస్కృతిని పెంచి పోషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని యనమల అన్నారు. బంగారయ్యతల్లిదండ్రులకు ఎమ్మెల్యే యనమల దివ్య పాతిక వేల రూపాయల ఆర్థిక సాయాన్ని మండల టీడీపీ సీనియర్ నేతలు యనమల రాజేష్ గాడి రాజబాబు, చింతంనీడి అబ్బాయి, పోతల సూరిబాబు, పెంటకోట భాస్కర సత్యనారాయణ, వెలగా వెంకట కృష్ణారావు అంకంరెడ్డి బుల్లిబాబు, రుత్తల శ్రీనివాస్ లతో కలిసి అందజేసారుబి

## ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం



**జగ్గంపేట (మనసులో మాట) జనవరి 19..** స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈ వారం దాత పెద్ద రాంబాబు మనవడు, జీను వెంకటేష్ రాఘవీ దంపతుల కుమారుడు సాయి కార్తీక్ శ్రీరామ్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఎమ్మెల్యే నెహ్రూ, నవీన్ ఆధ్వర్యంలో ధాత సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈ వారం రావులమ్మ అమ్మవారి ఆలయ ధర్మకర్త జీను పెద్ద రాంబాబు మనవడు సాయి కార్తీక్ శ్రీరామ్ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో 500 మందికి అన్నదానం నిర్వహించామని త్వరలోనే గోకవరం రోడ్డులోని పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ వద్ద ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షుడు జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, దాపర్తి సీతారామయ్య, వేములకొండ జోగారావు, పీలమహేష్, బద్ది సురేష్, జీను సోంబాబు, నలమాటి ఆనంద్, తుమ్మల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21 తేది న జడ్పీ సర్వసభ్య సమావేశం
## స్టాండింగ్ కమిటీ సమావేశాలు

జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి.వి.ఎస్ లక్ష్మణ్ రావు వెల్లడి

**కాకినాడ (మనసులో మాట) జనవరి19..** ఈనెల 21న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జడ్పీ సర్వసభ్య(బడ్జెట్) సమావేశం, స్టాండింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించనున్నట్లు జడ్పీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.వి.వి.ఎస్. లక్ష్మణరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఈనెల 21వ తేదీ ఉదయం 10.30 గంటల నుంచి మ.1.15 వరకు జడ్పీ సర్వసభ్య సమావేశం ( బడ్జెట్ ) జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం 2.15 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఒకటి నుంచి ఏడో స్థాయి సంఘాల సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో జడ్పీ 2026-27 సం.బడ్జెట్ పై సమీక్ష,ఆయా శాఖలు అమలు చేయనున్న పథకాలపై సమీక్ష మరియు అధ్యక్షులచే ప్రతిపాదించు ఇతర అంశాలపై సమీక్షించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశాలకు అందరూ ప్రజాప్రతినిధులు(ఎక్స్ అఫిషియో సభ్యులు),గౌరవ సభ్యులు,గౌరవ శాశ్వత ఆహ్వానితులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని జిల్లాల ఆయా శాఖల అధికారులు,సంబంధిత సభ్యులంతా,తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.



## ప్రమాదవశాత్తు ప్రైవేట్ ట్రావెల్స్

# బస్సు బోల్తా

- పదిమందికి గాయాలు
- శ్రీకాకుళం నుండి భీమవరం వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు

**పిఠాపురం, ( మనసులో మాట) జనవరి 19:** గొల్లప్రోలు మండలం చేబ్రోలు పరిధి నేషనల్ హైవే 216పై ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో సుమారు 10 మంది ప్రయాణికులు కి గాయాలయ్యాయి. పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్ కథనం మేరకు శ్రీకాకుళం నుండి భీమవరం వెళ్తున్న సాయి ట్రావెల్స్ (శ్రీ విజయ కృష్ణ ట్రావెల్స్) కు చెందిన స్లీపర్ బస్సు (AP 39 UZ 3255), ఆదివారం అర్ధరాత్రి సుమారు 1:00 గంట సమయంలో ప్రమాదానికి గురైంది. కత్తిపూడి నుండి పిఠాపురం వైపు వెళ్తున్న ఈ బస్సు, దుర్గాడ జంక్షన్ సమీపంలోని కోటసత్తెమ్మ గుడి ఎదురుగా ఉన్న బోనస్ రాజులు అనే రైతు పంట పొలాల్లోకి అదుపుతప్పి దూసుకెళ్లి, పక్కకు బోల్తా పడింది. ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉండగా, వారిలో 10 మందికి స్వల్ప గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు, పోలీసులు వెంటనే స్పందించి క్షతగాత్రులను పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం బాధితులను వారి వారి స్వస్థలాలకు పంపించారు. ఈ ఘటనపై గొల్లప్రోలు ఎస్సై ఎన్. రామకృష్ణ ప్రయాణికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ జి. శ్రీనివాస్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గౌరీ శంకర్ సంఘటనా స్థలాన్ని సందర్శించి ప్రమాద కారణాలను పరిశీలించారు.

# పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి

- ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్ ఆదేశాలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 19:** గ్రీవెన్స్ ద్వారా అందిన అర్జీలు మళ్లీ రీఓపెన్ కాకుండా ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సర్వే శాఖకు సంబంధించిన రీఓపెన్ కేసులు అధికంగా ఉన్నాయని చెబుతూ వాటిని అత్యవసర ప్రాతిపదికన పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్)తో పాటు ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరై, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి, వాటిపై తక్షణ పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మేఘా స్వరూప్ మాట్లాడుతూ అన్ని అర్జీలను నిర్ణీత గడువులో ఎస్ఎల్ఏ పీరియడ్‌లోపే నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీ పరిష్కారం అనంతరం తప్పని సరిగా ఎండార్స్మెంట్ జారీ చేయాలని, క్షేత్ర స్థాయిలో జారీ చేసే ఎండార్స్మెంట్లు నాణ్యతతో ఉండేలా సంబంధిత హెచ్ఓడీలు పర్యవేక్షించాలని తెలిపారు. పీజీఆర్ఎస్‌లో మొత్తం 147 అర్జీలు దరఖాస్తులు వచ్చాయన్నారు. శాఖల వారీగా పరిశీలిస్తే రెవెన్యూ (రెవెన్యూ క్లినిక్ 62), పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి (59), హోం శాఖ (9), వైద్య – ఆరోగ్య శాఖ తదితర శాఖల (17), అర్జీలు నమోదయ్యాయన్నారు. అదే విధంగా రెవెన్యూ క్లినిక్‌లో స్వీకరించిన అర్జీల్లో ప్రధానంగా రెవెన్యూ (62) లో భూ ఆక్రమణ ఫిర్యాదులో, రికార్డ్ ఆఫ్ రైట్స్- ఆర్ఓఆర్(14), రీ సర్వే, ఎస్ఎస్ఎల్ఆర్ (11), 22(ఏ) జాబితా నుండి తొలగింపు అభ్యర్థనలు (8), రీ సర్వే సంబంధిత ఫిర్యాదులు (6), అసైన్‌మెంట్లు, జనరల్ సర్వే, జీఎస్డబ్ల్యూఎస్, మీ సేవ, ఎన్క్రోచ్‌మెంట్లు, దేవదాయచౌల్ట్రీ పరిపాలన, ఎఫ్‌లైన్ (సరిహద్దు నిర్ధారణ) తదితర అంశాలకు చెందిన 23 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామమూర్తి, కేఆర్ఆర్ సీ ఎస్డీసీ కే భాస్కర్ రెడ్డి, ఎస్డీసీ వీ భాగ్యవతి, డీఎస్పీ భవ్య కిషోర్, డీఎల్ డీఓ పీ వీణా దేవి, ఏ స్లివా రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం

# అత్యంత వైభవంగా నిర్వహించాలి

- కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం(మనసులో మాట) జనవరి 19:** కోనసీమ జిల్లాకే తలమానికమైన అంతర్వేదిలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు కళ్యాణ ఉత్సవాల నిర్వహణపై మూడవ దఫా సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ భక్తుల సౌకర్యాలు త్రాగు నీరు బారికేడింగ్ మరుగుదొడ్లు, తాత్కాలిక షెడ్లు ఏర్పాట్లు క్యూలైన్లు, దర్శన ఏర్పాట్లు, వృద్ధులు వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆర్టీసీ వారు భక్తుల రాక పోకల కొరకు 125 బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న ఐదు ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు.
వాహనాల పార్కింగ్ స్థలాల కేటాయింపు ట్రాఫిక్ నియంత్రణ, మార్గదర్శక బోర్డులు లైటింగ్ ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. భక్తుల రక్షణ, భద్రత కొరకు పోలీస్ బందోబస్తు ప్రణాళిక రచించాలన్నారు. డ్రోన్ కెమెరాలు సీసీటీవీ నిఘా వ్యవస్థల నడుమ పర్యవేక్షణ చేపట్టాలన్నారు.అగ్నిమాపక శాఖ సన్నద్ధత ఏర్పాట్లు, 6 చోట్ల వైద్య శిబిరాలు మరియు వైద్య సదుపాయాలు అంబులెన్సులు, అత్యవసర సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. రథోత్సవం కల్యాణోత్సవం చక్రస్నానం తెప్పోత్సవ ఈవెంట్లు ఘనంగా నిర్వహించాల న్నారు.సుమారు 380 పారిశుధ్య కార్మికులతో పారిశుధ్యం & శుభ్రత కొరకు చెత్త సేకరణ డంపింగ్ నిర్వహణ పక్కా గా నిర్వ హించాలన్నారు.విద్యుత్ నిరంతరాయంగా సరఫరా తాగునీరు సరఫరా వంటి చర్యల ద్వారా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికార యంత్రాంగం పూర్తి సమన్వయం వహించాలన్నారు. విపత్తు నిర్వహణ కొరకు రెండు రాష్ట్రస్థాయి విపత్తుల స్పందన నిర్వహణ బృందాలు నియమించామన్నారు.దేవాదాయ శాఖ, పోలీస్, ఆర్టీసీ, వైద్య, శాఖల మధ్య మరింత సమన్వయం అవసరమన్నారు. ప్రచారం సమాచార వ్యవస్థ భక్తులకు అవసరమైన సమాచారం కోసం అనౌన్స్‌మెంట్లు,హెల్ప్‌డెస్క్‌లు, రెండు కమాండ్ కంట్రోల్ రూమ్ లు నిర్వహించాలన్నారు ఈ ఆధ్యాత్మిక కేంద్రంలో భక్తుల రక్షణ, అన్నదానం, దర్శన ఏర్పాట్లు, సాగర సంగమ ప్రాంతంలో భద్రతా ప్రణాళిక 1300 మంది పోలీసులతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మహోత్సవం జరగాలని సూచించారు. గతంలో ఉత్పన్నమైన సమస్యలు పునరావృతం కాకుండా అధికారులు తమ అనుభవాన్ని జోడించి ప్రశాంత వాతావరణంలో కళ్యాణోత్సవాలు విజయ వంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి డిఆర్ఓ కే మాధవి ఆర్డిఓ లు పి శ్రీకర్ దేవరకొండ అఖిల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రోడ్లు డ్రైనేజీల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్న ఎమ్మెల్యే



**పల్నాడు, జనవరి 19,(మనసులో మాట):** గ్రామంలోని రోడ్లు,డ్రైనేజీల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అధికారులను ఆదేశించారు. 34వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని అమరావతి మండలం జూపూడిలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయం పట్టే సమస్యలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని సూచించారు. గ్రామస్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో వీధి లైట్లు,విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పనిచేయాలన్నారు. గ్రామ నాయకులతో సమావేశమై కలిసి కట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. గ్రామంలోని కార్యకర్తల ఇళ్లలో జరిగిన కార్యక్రమాల నేపథ్యంలో వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాలతో మాట్లాడారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య తలెత్తినా వారికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డు డ్రైనేజీ లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమరావతి మండల పార్టీ అధ్యక్షుడు మంచినేని రాజా,మునగోడు పి ఎ సి ఎస్ చైర్మన్ నాగోతు నాగార్జున, ఎమ్మార్వో,ఎంపిడిఓ,మండల,గ్రామ అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ తో పేద, మధ్యతరగతి వర్గాలకు ఆర్థిక చేయూత

- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట (మనసులో మాట) జనవరి 19..** ప్రజారోగ్యానికి భరోసాగా సీ ఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని, సీఎం రిలీఫ్ ఫండ్ తో పేద,మధ్యతరగతి వర్గాలకు చెందిన రోగులకు ఆర్థికంగా చేయూత లభిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. వాడపాలెం ఎమ్మెల్యే గారి కార్యాలయం వద్ద జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ అనేది పేదలకు అందని ద్రాక్షగా ఉండేదన్నారు. తమకు కావలసినవారికి మాత్రమే రిలీఫ్ ఫండ్ అందజేసేవారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలందరికీ మేలు జరుగుతుందన్నారు. అటు ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, ఇటు ఇన్సూరెన్స్ కవర్ కాని రోగులకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన ముగ్గురికి (రెండు చెక్కులు, ఒక ఎల్వోసీ) రూ.97,339లు, రావులపాలెం మండలానికి చెందిన ఇద్దరికి రూ.2,21,845లు, కొత్తపేట మండలానికి చెందిన 4గురికి రూ.2,73,168లు, ఆలమూరు మండలానికి చెందిన 8మందికి(6 చెక్కులు, 2 ఎల్వోసీలు) రూ.12,25,559లు, మొత్తం 17 మందికి రూ.18,17,911లు విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

# అనపర్తి లో విశ్వహిందూ పరిషత్ సమావేశం



**అనపర్తి (మనసులో మాట) జనవరి 19:** స్థానిక శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం, విశ్వహిందూ పరిషత్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి అయినవిల్లి రాజ రాజేశ్వర రుద్రశర్మ అర్చకులు తొలి పలుకులు పలకగా, గంధం గోవిందు విశ్వహిందూ పరిషత్తు ఆవిర్భావం గురించి విశ్వహిందూ పరిషత్ చేసే సేవా కార్యక్రమాలు గురించి వివరించారు. ఒంగోలుకు చెందిన శివ శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని దేవాలయాల విశిష్టత, దేవాలయాల ఆధారంగా బాల సంస్కార కేంద్రాలు గా నడిపించాలని, దేవాలయాల ఆధారంగా సమాజంలో ఎన్నో మార్పులు తీసుకురావచ్చునని, దేవాలయాలు శక్తి కేంద్రాలు జాగరణ కేంద్రాలు ఉండాలని సూచించారు. అర్చకుల కు దేవాలయాలపై బాధ్యత తెలియజేశారు. ఈ సమావేశంలో రెడ్డి రామ మోహన్ రావు, జిఎల్ రవిశంకర్ కిషోర్, కాళ్లకూరి వీరయ్య శాస్త్రి, నాగదేవర చందు శర్మ, రెడ్డి సీతారామ బుజ్జి, అత్తిలి సుబ్రమణ్య శర్మ, డి శ్రీ ని ఎా ౕ వ ు వా రి_ , బీ.కామేశ్వరరావు, యలమంచిలి సుబ్రహ్మణ్య శర్మ, జే నవీన్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం 10 మంది యువకులు ఈరోజు జరిగిన సమావేశంలో విశ్వహిందూ పరిషత్తు సంస్థలో జాయిన్ అయ్యారు.

# ఉపాధ్యాయులు సర్వీస్ ను రెగ్యులర్ చెయ్యాలి



**ముమ్మిడివరం (మనసులో మాట) జనవరి 19:** కోనసీమ జిల్లా లో పనిచేయుచున్న కొంతమంది ఉపాధ్యాయులకు యాంటిసిడెన్స్ వెరిఫికేషన్ అవ్వకపోవడం వల్ల వారి సర్వీసు రెగ్యులరైజేషన్ కాలేదని అటువంటి ఉపాధ్యాయులను రెగ్యులర్ సర్వీస్ ఇవ్వాలని కోరుతూ ఫ్యాప్టో సోమవారం డీ ఈ ఓ కి మెమోరాండం అందజేశారు. యాంటీసిడెంట్ వెరిఫికేషన్ నిమిత్తం సదరు ఉపాధ్యాయులు అనేకసార్లు యాంటీసిడెంట్స్ వెరిఫికేషన్ ప్రపోజల్స్ డీఈఓ కార్యాలయానికి సమర్పించారు కానీ సదరు ఉపాధ్యాయులకు యాంటీసిడెంట్స్ వెరిఫికేషన్ ఉత్తర్వులు వెలువడలేదు యాంటిసిడెన్స్ వెరిఫికేషన్ పూర్తికాని కారణంగా రెగ్యులరైజేషన్ మరియు ప్రొఫెషనల్ డిక్లరేషన్ జరగలేదు ఈ ఉపాధ్యాయులకు ఎనిమిది సంవత్సరాల పైబడి సర్వీస్ పూర్తి చేసి ఉన్నారు కావున ఎనిమిది సంవత్సరాలు సర్వీస్ పూర్తిచేసిన ఉపాధ్యాయులకు వారి సర్వీసును రెగ్యులర్ చేస్తూ ఉత్తర్వులు ఇప్పించవలసిందిగా ఫ్యాప్టో ద్వారా కోరుచున్నాము.

ఈ కార్యక్రమం లో ఫ్యాప్టో చైర్మన్ ఎం టివి సుబ్బారావు సెక్రెటరీ జనరల్ పోతంశెట్టి దొరబాబు ఎపిటిఎఫ్ 1938 జిల్లా అధ్యక్షులు ఎస్ ఎన్ మునేశ్వరరావు,ఎస్టియు ప్రధాన కార్యదర్శి కే కళ్యాణ్ బాబు, యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు పెంకే వెంకటేశ్వరరావు,ఏపీ టఫ్ నాయకులు ఎన్ సత్యనారాయణ, యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు కెవిఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు



# తక్షణ పరిష్కారం

## మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనవాణి లో పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే పంతం నానాజీ

**కాకినాడ (మనసులో మాట) జనవరి 19..** జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలమేరకు మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమం లో కాకినాడ రూరల్ ఎం ఎల్ ఏ పంతం నానాజీ సోమవారం పాల్గొన్నారు. ఈ జనవాణి కార్యక్రమం లో ప్రజలు నుంచి వచ్చిన వినతులు ఆయన స్వీకరించారు. రాష్ట్రము లోని వివిధ ప్రాంతాలు, వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల అర్జీలు ఆయన స్వీకరించి వాటిని సత్వరమే పరిష్కరించేందుకు వివిధ శాఖ అధికారులకు ఆదేశించారు.ప్రజలు చెప్పిన సమస్యలను నమోదు చేసుకుని, తక్షణ పరిష్కారం అవసరమైన సమస్యలను వెంటనే సంబంధిత అధికారులకు కాల్ చేసి సమస్యలను తెలిపి వెంటనే పరిష్కారం అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకురాలు అనిత గండి చిరంజీవి మరియు లీగల్ సెల్ నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

## శ్రీ రామారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక




**అనపర్తి (మనసులో మాట) జనవరి 19:** విద్యాబుద్ధులు నేర్చుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం చదువులమ్మ సన్నిధిలో ఒకటయ్యారు. నాటి విద్యార్థులు నేడు వ్యాపార, ఉద్యోగ, వివిధ రంగాలలో దేశ, విదేశాలలో స్థిరపడి తరగతి గదిలో నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా గ గడిపారు. రామారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1969 నుండి 1972 మధ్య పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆనందంగా గడిపారు. అనపర్తి లో చదువుకుని అగ్ర దేశమైన అమెరికాలో రోగ నివారణ శాస్త్ర విభాగాధిపతిగా, శశీభర సూర్య ప్రకాష్ సుదీర్ఘ సేవలందించి, తెలుగు రాష్ట్రాలలోని ప్రత్యేక గుర్తింపు పొందారు, పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సూర్య ప్రకాష్ ను ఘనంగా సత్కరించారు, ప్రముఖ వ్యాపారవేత్తలు తేతలి త్రినాథ రెడ్డి, కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి (కొసరెడ్డి), టీవీ సత్యనారాయణ రెడ్డి, కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి ( కాకినాడ), కర్రి బసివి రెడ్డి, ద్వారంపూడి మంగిరెడ్డి, చాగంటి సుబ్రహ్మణ్యం, ఐ ఆర్ కె ప్రసాద్, సన్యాసిరావు, పి వీరభద్రరావు, మాచిరాజు ల పర్యవేక్షణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. వివిధ వ్యాపార వాణిజ్య రంగాలలో నిత్యం బిజీ బిజీగా గడిపే వీరందరూ, నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ధనిక పేద తా రతమ్యం లేకుండా ఆనందంగా గడిపారు. ప్రధానోపాధ్యాయులు పులగం వెంకటరెడ్డి కోరిన వెంటనే పూర్వ విద్యార్థులు స్పందించి ప్రింటర్ తో కూడిన స్కానర్ ఉచితంగా అందించటం, మరుగుదొడ్లు మరమ్మతులు చేసేందుకు ముందుకొచ్చారు, గతంలో వీరు హై స్కూల్ కు రక్షణ గేట్లు ఏర్పాటు చేయడం పట్ల హెచ్ఎం వెంకట రెడ్డి కమిటీ చైర్ పర్సన్ మల్లిడి పార్వతి అభినందించారు.

## అంతిర్వేది లక్ష్మీనరసింహస్వామి వారి

# కళ్యాణ ఉత్సవ కమిటీ ప్రమాణస్వీకారం

- హాజరైన ఎంపీ హరీష్ బాలయోగి



**అమలాపురం(మనసులో మాట) జనవరి 19..** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం సఖినేటిపల్లి మండలం అంతర్వేదిలో సోమవారం జరిగిన లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ ఉత్సవ కమిటీ ప్రమాణస్వీకారానికి అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి, స్థానిక ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ , ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, బీజేపీ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ హరీష్ మాట్లాడుతూ ఉత్సవ కమిటీ ఛైర్మెన్ గా ప్రమాణస్వీకారం చేసిన దెందుకూరి రమేష్ (రాంబాబు రాజు) కు మరియు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జరగబోయే స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు కృషి చేయాలని కమిటీకి ఎంపీ హరీష్ బాలయోగి సూచించారు.

## వాడపల్లి వెంకన్న ఆలయ నిత్య అన్నదాన పథకానికి

# రూ 50 వేలు విరాళం



**కొత్తపేట (మనసులో మాట) జనవరి 19..** ఏడు శనివారాల వెంకన్నగా పేరుపొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ నిత్య అన్నదాన పథకానికి తాడేపల్లిగూడెం మండలం కృష్ణయ్య పాలెం గ్రామానికి చెందిన రెడ్డి గోపాలం సుబ్బలక్ష్మి దంపతులు రూ 50 వేలు 116 విరాళాన్ని ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు కు అందజేశారు, దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ధరఖాస్తులు పరిష్కారంలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే

# చర్యలు తప్పవు

- అర్జీదారుల వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్న కలెక్టర్
- పిజిఆర్ యస్ లో అందిన అర్జీలు 206.
- జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...

**ఏలూరు, జనవరి 19(మనసులో మాట)..** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భాను ప్రతాఫ్ లు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ మన దగ్గరకు వచ్చిన ఫిర్యాదుదారులతో ఆప్యాయతతో పలకరించి సమస్యలను పూర్తిగా విని చక్కని పరిష్కారం చూపాలని అన్నారు. పిజిఆర్ యస్, రెవిన్యూ క్లినిక్ లలో ప్రజలు సమర్పించిన అర్జీలుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయిలో అర్జీదారులతో స్వయంగా మాట్లాడి నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. ఏ శాఖకు వచ్చిన అర్జీలు ఆయా శాఖ వారు మాత్రమే పరిష్కారం చూపాలని, వేరే శాఖకు పంపినట్లయితే కాలయాపనలు జరిగి సమస్యలు ఉత్పన్నం అవుతాయన్నారు. క్షేత్రస్థాయిలో ఉత్పన్నమయ్యే సమస్యలకు క్షేత్రస్థాయిలోనే పరిష్కారం చేసి అర్జీలు రీఓపెన్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపినప్పుడు అర్జీదారులు సంతృప్తి చెందుతారని అటువంటి పరిష్కారాలను విజయగాథలుగా జిల్లా కార్యాలయంకు పంపించాలని అన్నారు.పిజిఆర్ యస్ పట్ల ప్రజల్లో మరింత నమ్మకం, గౌరవం కలిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. భూ సమస్యలు రెవిన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు.

**అందిన అర్జీలలో కొన్ని.** నిడమర్రు మండలం పెదనిండ్రకొలను గ్రామ నివాసి శేషాపు రాంబాబు కాలనీ రహదారిని ఆక్రమించుకున్నారు. ఆక్రమణలు తొలగించి సీసీ రహదారిగా నిర్మాణ చెయ్యాలని కోరారు, దెందులూరు మండలం దెందులూరు గ్రామానికి చెందిన జ్యోసుల చంద్రశేఖర్ పశువుల కొరకు జిల్లాలో ఒక అంబులెన్స్ ఏర్పాటు చెయ్యాలని కోరారు, ఏలూరు మండలం శాంతినగర్ నివాసి యర్రమిల్లి అచ్యుత రామారావు గతంలో ధాన్యాన్ని తోలినాను. కాస్త కిరాయి ఇప్పించాలని కోరారు, కామవరపుకోట మండలం బిసికాలనీ చెందిన మిడత నాగరాజు నా స్థలం ఆక్రమించుకున్నారు, పైగా దౌర్జన్యం చేస్తున్నారు విచారణ చేసి న్యాయం చెయ్యాలని కోరారు.ఈ సందర్భంగా అర్జీదారుల వద్దకు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అర్జీల రిజిస్ట్రేషన్ సిబ్బంది వద్దకు వెళ్లి ఆర్జీలో సక్రమంగా నమోదు చేస్తున్నారా లేదా అని కలెక్టర్ పరిశీలించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు సూపరెంటెంట్లు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 32 అర్జీలు




**పిఠాపురం, (మనసులో మాట) జనవరి 19:** పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ పాడా కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం యధావిధిగా జరిగింది. ప్రజా సమస్యల వేదిక కార్యక్రమంలో భాగంగా పాడా ఇంచార్జ్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు సహా అధికారులు పాల్గొని ప్రజల నుండి అర్జీలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 32 అర్జీలు అందాయన్నారు. వాటిని సంబంధిత శాఖ అధికారులకు పరిష్కారం నిమిత్తం ఆదేశించినట్లు తెలిపారు. అర్జీదారులు కొత్తగా అర్జీలను నమోదు చేసుకునేందుకు మరియు వాటి యొక్క స్థితి సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు డబల్ వన్ డబల్ జీరో (1100) కు నేరుగా కాల్ చేయవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో పాడా ఏపీడి వసంత మాధవి, మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు, పిఠాపురం నియోజకవర్గ మూడు మండలాల ఎంపీడీవోలు, తహసీల్దారులు, మున్సిపల్ కమిషనర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో ముద్దాయిలను

# వెంటనే అరెస్టు చేయాలి



**అమలాపురం (మనసులో మాట) జనవరి 19..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఎస్సీ ఎస్టీ కేసుల్లో నమోదైన ముద్దాయిలను వెంటనే అరెస్టు చేయాలని బిఎస్పి నాయకులు సోమవారం జిల్లా ఎస్పీ రాహుల్ మీనాను కలిసిన డిమాండ్ చేసారు. ఇటీవల జిల్లాలో గత నెలలో రాజోలు లో మైనర్ బాలిక మృతి పై రాజ నా అట్రాసిటీ కేసు నమోదు చేసినప్పటికీ ముద్దాయిలను ఇంకా అరెస్టు చేయకపోవడంపై బిఎస్పీ నాయకులు అసహనం వ్యక్తం చృసారు. ముద్దాయిలను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలాగా సహకరించాలని పలు అంశాలపై ఎస్పీ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ గెడ్డం సంపత్ రావు రాష్ట్ర కార్యదర్శి బత్తుల లక్ష్మణరావు జిల్లా అధ్యక్షులు భూషి జాన్ మోషే, పట్నాల విజయ్ కుమార్ జిత్తిక సత్యనారాయణ కోణాల ప్రకాష్, కాంద్రేగుల గంగరాజు సాకా రాజారావు అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరిమోహన్ బాబు వాకపల్లి హరీష్ కుమార్ ఆకుమర్తి భూషణం జనిపెల్ల నాని తదితరులు పాల్గొన్నారు.

## మీడియాకు కృతజ్ఞతలు తెలిపిన కానిస్టేబుల్ జయ శాంతి



**సామర్లకోట (మనసులో మాట) జనవరి 19..** విధి నిర్వహణలో ఏ పరిధి అడ్డంకి కాదని నిరూపిస్తూ చంటి బిడ్డను చంకన ఎత్తుకొని ట్రాఫిక్కును క్లియర్ చేసే విషయంలో రంగంపేట పోలీస్ స్టేషన్ కు చెందిన మహిళా ఏ జయ శాంతి జిల్లా ఎస్పీ నుంచి రివార్డు పొందున విషయం తెలిసిందే. అయితే ఈ రివార్డు రావడానికి కారణమైన జర్నలిస్ట్ "బ్రేకింగ్ న్యూస్ అధినేత నూతాటి అశోక్ ను సోమవారం సామర్లకోటలో ఉన్న ఆయన కార్యాలయంలో కానిస్టేబుల్ జయ శాంతి కృతజ్ఞత పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ జయ శాంతిని బ్రేకింగ్ న్యూస్ అశోక్ సాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ జయ శాంతి మాట్లాడుతూ వాస్తవానికి ట్రాఫిక్ క్లియర్ చేసే విషయంలో తన వీడియోలు తీస్తూ సహకరించిన వ్యక్తి జర్నలిస్ట్ అని తనకు అసలు తెలియదు అన్నారు. ఆయనతోపాటు సామర్లకోట పట్టణంలోని మీడియా అంతా తనకు సపోర్టుగా వార్తా కథనాలు ప్రచురించడంతో ఊహించని విధంగా జిల్లా ఎస్పీ తనకు రివార్డు ప్రకటించడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. పేరు కోసం తాను సేవలు అందించలేదని కాకినాడ సామర్లకోట కెనాల్ రోడ్ లో నిలిచిపోయిన ట్రాఫిక్ లో 108 అంబులెన్స్ చిక్కుకుపోవడంతో దానిలో ఉన్న పేషెంట్ ను రక్షించాలని ఉద్దేశంతోనే తనది సామర్లకోట పరిధి కాకపోయినా, ఉద్యోగ విధులు ముగించుకుని వెళుతున్నా కొద్దిపాటి సేవలను అందించినటి ఆమె తెలిపారు. మీడియా సహకారంతో ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ తన ఇంస్టాగ్రామ్ లో ట్వీట్ చేయడం అలాగే పార్లమెంటు సభ్యులు సానా సతీష్ బాబు స్వయంగా ఫోన్ చేసి అభినందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నా విషయంలో పూర్తి సహకారం అందించి ప్రోత్సహించిన మీడియా మిత్రులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్టు మహిళ కానిస్టేబుల్ జయశాంతి తెలిపారు.

# విద్య, విజ్ఞానం, విచక్షణ నేటి యువతకు మార్గదర్శకం

- పదవ తరగతి విద్యార్థులతో ఎన్నారై మాగులూరి భాను ప్రకాష్ ముఖాముఖి




**పల్నాడు, జనవరి 19, (మనసులో మాట):** కృత్రిమ మేధతో సాంకేతిక రంగం మరో క్రొత్త ప్రపంచాన్ని సృష్టిస్తున్న ఈనాటి ప్రపంచ వేదికపై నేటి విద్యార్థులు అత్యంత జాగ్రత్త, నిర్దిష్ట ప్రణాళికతో, ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, గ్రామీణ ప్రాంత విద్యాభివృద్ధి దేశానికి రాష్ట్రానికి గ్రామ అభ్యుదయానికి పునాది అని తెలుపుతూ గ్రామీణ రైతు కుటుంబాల తల్లిదండ్రుల కష్టం శ్రమను గుర్తించి నేటి యువతరం పురోగమించాలని పదిమందికి ఆదర్శంగా నిలవాలని .. మాతృభూమి మాతృభాషణ పరిరక్షించుకుంటూ సామాజిక బాధ్యతతో రేపటి సమాజ పౌరులుగా సమున్నత బాధ్యతను నిర్వర్తించాలని సృజనాత్మకతతో, అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించుకుంటూ పురోగమించాలని. ఎన్నారై భాను ప్రకాష్ విద్యార్థులకు ప్రేరణ తరగతి నిర్వహించారు

# కాకినాడ నగరానికి ఆకర్షణీయమైన ముఖ ద్వారాలు ఏర్పాటు

- కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు




**కాకినాడ (మనసులో మాట) జనవరి 19..** కాకినాడ నగరానికి మంచి ముఖద్వారం తీసుకొచ్చే దిశగా చర్యలు చేపడుతున్నామని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు. సోమవారం నగర పాలక సంస్థ అధికారులు, ఆర్అండ్‌బీ అధికారులతో కలిసి ఆయన కాకినాడ నగరంలోని ఇంద్రపాలెం లాకులు, ప్రతాప్‌నగర్ బ్రిడ్జి, అన్నమ్మఘాటి సెంటర్, ఎంఎస్ఎస్ చార్టీస్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ ప్రాంతాల్లో ఆకర్షణీయమైన ముఖద్వారాలు ఏర్పాటు చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేరుకు మాత్రమే కాకినాడ స్మార్ట్ సిటీగా ఉందని, స్మార్ట్ సిటికి తగిన విధంగా నగరం అభివృద్ధి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో గత పాలకుల కారణంగా కాకినాడ స్మార్ట్ సిటీ ప్రతిష్ట దిగజారిందని ఆరోపించారు. కాకినాడ నగరానికి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలు చేపడతామని, స్మార్ట్ సిటీకి తగిన మౌలిక సదుపాయాలు, సుందరీకరణ పనులు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కిటెక్ట్ చంద్రశేఖర్, నగర పాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ, అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, డీసీపీ కృష్ణారావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, ఈఈ ఆదినారాయణ, టీడీపీ నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, ఏఎంసీ చైర్మన్ బచ్చు శేఖర్ పాల్గొన్నారు.

# పాదగయా క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాల సందడి

- వైభవంగా 'పందిరి రాట' కార్యక్రమం




**పిఠాపురం, ( మనసులో మాట ) జనవరి 19 :** దక్షిణ కాశీగా పేరుగాంచిన పిఠాపురం పాదగయా క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు వైభవంగా ప్రారంభమయ్యాయి. 2026 ఫిబ్రవరి 15న మహాశివరాత్రి పర్వదినం రానున్న నేపథ్యంలో, శ్రీ కుక్కుటేశ్వర స్వామివారి దేవస్థానంలో ఉత్సవ పనులకు శ్రీకారం చుడుతూ సోమవారం శాస్త్రోక్తంగా 'పందిరి రాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రహ్మశ్రీ ద్విభాష్యం సుబ్రహ్మణ్య శర్మ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు కోట దత్తాత్రేయ శర్మ, కైతేపల్లి రాజకుమార్ శర్మ, కోట విశ్వనాథ శర్మ, కోట ఫణి శర్మ, కామేష్ శర్మ, పండితులు వింజమూరి సుబ్రహ్మణ్య శర్మ, అల్లంరాజు చంద్రమౌళి బృందం వేదమంత్రాల సాక్షిగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. రాటను ప్రతిష్ఠించి, పవిత్ర జలాలతో అభిషేకించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ముఖ్య ఉత్సవాల వివరాలు:

ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు 2026 మహాశివరాత్రి ఉత్సవాల షెడ్యూల్‌ను వెల్లడించారు:

ఫిబ్రవరి 13: శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం.

ఫిబ్రవరి 15: మహాశివరాత్రి పర్వదినం (లింగోద్భవ కాల అభిషేకాలు).

ఫిబ్రవరి 16: కనువిందుగా శ్రీవారి రథోత్సవం.

ఫిబ్రవరి 18: అత్యంత వైభవంగా శ్రీ పుష్పోత్సవం.

నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. వారితో పాటు ఆలయ సిబ్బంది బొల్లం వీరభద్రరావు, రెడ్నం ప్రసాద్, కొప్పిశెట్టి దత్తాత్రేయ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈవో తెలిపారు.



## ముద్రగడ ను కలిసిన వైసిపి నేత రమణారావు

**అమలాపురం(మనసులో మాట) జనవరి 19..** మాజీ మంత్రి,కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ను ఆయన కుమారుడు ముద్రగడ గిరిబాబును సోమవారం కిర్లంపూడి లోని ఆయన స్వగృహంలో అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు కుంచే రమణారావు ఆధ్వర్యంలో వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పద్మనాభం ఆయన కుమారుడు గిరిబాబులను దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు.కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ గత వైసిపి ప్రభుత్వ సంక్షేమాన్ని గుర్తుచేస్తూ సంక్షేమ పాలన అందించేందుకు మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం రమణారావుతో కలిసి వచ్చిన నాయకులకు సూచించారు. ముద్రగడను కలిసిన వారిలో వైసిపి స్టేట్ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కుడుపూడి భరత్ భూషణ్,వేగిరాజు సాయిరాజు,తోట శ్రీను, శ్రీబెజవాడ సత్తిబాబు, భీమనపల్లి గ్రామ సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, ఉప్పలగుప్తం మండల వైసిపి ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్, ఈదరపల్లి మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్, దేవరపల్లి నరేష్,నేరేడుమిల్లి శ్రీనివాసరావు,ఎం. వినోద్,పరమట రాజేష్,ముత్తాబత్తుల గణేష్ తదితరులు ఉన్నారు.

## జిల్లా పోలీస్ ఎస్పీ కార్యాలయంలో

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 21 ఫిర్యాదుల స్వీకరణ**

**సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆదేశాలు**



**కాకినాడ( మనసులో మాట) జనవరి 19..** కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ మొత్తం 21 ఫిర్యాదులను సోమవారం స్వీకరించారు.వాటిలో భూ తగాదాలు 6, కుటుంబ కలహాలు 6, ఇతర విభాగాలకు చెందినవి 9 గా గుర్తించబడ్డాయి. ఈ సందర్భంగా ఎస్పీ జి. బిందు మాధవ్ సంబంధిత అధికారులను ఆదేశిస్తూ, "ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని, 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలి అని, చేపట్టిన చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలి"అని సూచించారు. ఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ "ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యం. ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో కాకినాడ జిల్లా పోలీసులు పూర్తి శ్రద్ధ తో పని చేస్తున్నారని తెలిపారు.

## ఏడు శనివారాల వెంకన్న ఆలయాన్ని దర్శించిన, ప్రభుత్వ విప్పు ముమ్మిడివరం శాసనసభ్యుడు దాట్ల సుబ్బరాజు



**కొత్తపేట (మనసులో మాట) జనవరి 19..** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం ముమ్మిడివరం నియోజకవర్గ శాసన సభ్యుడు, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, (బుచ్చిబాబు) కుటుంబ సభ్యులు స్వామి ఆలయంలో అష్టోత్తరనామార్చన పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామి ని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు , డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు స్వామి ప్రసాధములు, చిత్రపటాన్ని అందజేశారు.

# కలెక్టరేట్ లో ఘనంగా యోగి వేమన జయంతి..

- సమాజంలోని మూఢనమ్మకాలను వేమన తన పద్యాలతో పారదోలారు
- జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి
- యోగి వేమన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన కలెక్టర్ జెసి, అధికారులు



**ఏలూరు,జనవరి,19(మనసులో మాట)..** సమాజంలో కులమత బేధాలు, మూఢనమ్మకాలను తన పద్యాలతో పారద్రోలెందుకు యోగి వేమన కృషి చేసారని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హలులో సోమవారం యోగివేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.సందర్భంగా యోగివేమన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ యోగివేమన గొప్ప సంఘ సంస్కర్త అని,తేట తెలుగు పదాలతో సామాన్యులకు సైతం అర్ధమయ్యే రీతిలో వేమన శతకాల ద్వారా సమాజాన్ని జాగృతం చేసిన ప్రజాకవి యోగివేమన అని అన్నారు. ఆయన చెప్పిన నీతి సూత్రాలు ప్రస్తుత సమాజంలోని యువతకు ఎంతో అనుసరణీయమన్నారు.



## జడ్పీ ఉన్నత పాఠశాల మారమ్మతులకు చర్యలు

- ఏడేళ్ల సమస్యకు పరిష్కారం
- వైస్ ఎంపీపీ దొంతు సొంత ఖర్చులతో సామగ్రి తరలింపు
- పరిశీలించిన మండల పరిషత్ జేఈ రామయ్య



**ఎటపాక( మనసులో మాట) జనవరి 19:** ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఉప ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు మరో అడుగు ముందుకు వేశారు. పోలవరం జిల్లా ఎటపాక మండలం లోని గౌరీదేవిపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపారు. పాఠశాల భవనాలు మరమ్మతులు సహా, ఇతరాలు వాటికి సొంత ఖర్చులతో సోమవారం సామగ్రి తరలించారు. మండల పరిషత్ జేఈ రామయ్య పాఠశాలను ఎంపీపీ తో పాటు పరిశీలించారు. ఈ సందర్భంగా మంగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్వాకం వల్ల పాఠశాలలో కనీస వసతులు కరవయ్యాయన్నారు, నాడు నేడు పథకం నామ మాత్రంగా అమలు చేశారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా గౌరీదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. పాఠశాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పనులు త్వరిత గతిని పూర్తి చేయాలని గుత్తేదారు సురేష్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివకనకరాజు, ఉప సర్పంచ్ మడకం నరసింహారావు, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు అమవరపు రాము, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో జనసేన ఫ్లెక్సీల ధ్వంసం



**పిఠాపురం (మనసులో మాట), జనవరి 19:** పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జనసేన నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. సోమవారం ఈ ఘటనపై జనసేన పార్టీ నాయకులు పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గ్రామంలో అన్నదమ్ముల్లా కలిసి ఉండే తమ మధ్య ఇటువంటి దుశ్చర్యల వల్ల అనవసర మనస్పర్ధలు, గొడవలు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు పిఠాపురం టౌన్ ఎస్.ఐ మణికుమార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ నంద్యాల జాన్, వైస్ ప్రెసిడెంట్ దేశిరెడ్డి సతీష్, దూలపల్లి నాగబాబు, వార్డు ఇన్చార్జిలు కొట్టేల రాంప్రసాద్ పండు, గాది వెంకటేష్,జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



### అమలాపురం - రావులపాలెం హైవే రోడ్డు విస్తరణకు

# భూసేకరణకు నోటిఫికేషన్ జారీ

**అమలాపురం(మనసులో మాట) జనవరి 19..** డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వాసులకు రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. జిల్లాలో ప్రధాన రహదారి అయిన అమలాపురం – రావులపాలెం (చీఎ 216జు) విస్తరణ పనుల కోసం సోమవారం భూసేకరణ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.



**విస్తరణ వివరాలు ఇవీ:**

ఈ ప్రాజెక్టులో భాగంగా అమలాపురం నుండి రావులపాలెం సెక్షన్ వరకు (కి.మీ 0.000 నుండి కి.మీ 31.600 వరకు) రోడ్డును విస్తరించనున్నారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ రహదారిని 2 లేన్ల పేవ్డ్ షోల్డర్స్ లేదా 4 లేన్లుగా అభివృద్ధి చేయడంతో పాటు, నిర్వహణ కోసం అవసరమైన భూమిని సేకరించనున్నారు.

**అభ్యంతరాలకు గడువు:**

ఈ నోటిఫికేషన్‌పై అభ్యంతరాలు ఉన్న భూయజమానులు లేదా ఆసక్తి ఉన్న వ్యక్తులు స్పందించేందుకు అధికారులు గడువు విధించారు. గెజిట్ నోటిఫికేషన్ వెలువడిన తేదీ (డిసెంబర్ 31, 2025) నుండి 21 రోజుల్లోగా తమ అభ్యంతరాలను తెలియజేయాల్సి ఉంటుంది.

**ఎవరిని సంప్రదించాలి?**

అభ్యంతరాలు ఉన్నవారు వాటిని లిఖితపూర్వకంగా, తగిన ఆధారాలతో సహా డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ (కాంపిటెంట్ అథారిటీ) వారికి సమర్పించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు అండగా పవన్ కళ్యాణ్

- విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా బూడిదైన పూరిల్లు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తరపు నుండి 20,000 నగదు సహా నిత్యవసరాలు బట్టలు అందజేత
- శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్ 2000 రూపాయలు తక్షణ సహాయంగా అందజేత

**పిఠాపురం, (మనసులో మాట) జనవరి 19:** పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకున్న భారీ అగ్నిప్రమాదంలో ఖండవల్లి కృష్ణ అనే నిరుపేద కుటుంబం సర్వస్వం కోల్పోయింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా వారి పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న సామాగ్రి మొత్తం కాలి బూడిదవ్వడంతో, ఆ కుటుంబం కట్టుబట్టలతో రోడ్డున పడింది.



**పవన్ కళ్యాణ్ తరపున ఆర్థిక సాయం**

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, స్థానిక శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పార్టీ నాయకులు వారికి తక్షణ సహాయం సోమవారం సాయంత్రం అందజేశారు. పవన్ కళ్యాణ్ తరపున రూ. 20,000 నగదును, మూడు బస్తాల, బియ్యం కిరాణా సామాన్లు సహా నూతన వస్త్రాలను బాధిత కుటుంబానికి అందజేసి భరోసా కల్పించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బాధితులకు త్వరలోనే ప్రభుత్వం ద్వారా గృహ రుణం మంజూరు చేయించేలా అధికారులను ఆదేశిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. కష్టకాలంలో ఆ కుటుంబానికి అండగా నిలిచిన నాయకులను గ్రామస్తులు స్థానికులు అభినందించారు.

ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు ఓదూరి కిషోర్ , జనసేన నాయకులు తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, మొయ్యళ్ళ నాగబాబు, వేగిశెట్టి సూర్య నిఖిల్, డాక్టర్ వరలక్ష్మి, బొజ్జా రాంప్రసాద్, గ్రామ సర్పంచ్ కొత్తలూరు సునీత, గ్రామ జనసేన అధ్యక్షుడు నంద్యాల జాన్ బాబు, గ్రామ జనసేన కార్యదర్శి దేశినిడి సతీష్ , ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, కొత్తం సుందర్,బొజ్జా కుమార్ గరగబాబి , వార్డు ఇన్చార్జి ఖండవల్లి రమణ, బూత్ కన్వీనర్ కుక్కల బాబు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో వేగంగా అభివృద్ధి పనులు

-50వ డివిజన్‌లో రూ. కోటి 60 లక్షలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు శ్రీకారం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 19:** నగరంలో అభివృద్ధి పనుల పురోగతి వేగంగా జరుగుతోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక 50వ డివిజన్ గ్లో గార్డెన్ వద్ద ఆ పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు రూ. కోటి 60 లక్షలతో శ్రీకారం చుట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పనుల్లో సుమారు 855 రన్నింగ్ మీటర్ల సీసీ రోడ్డు, 300 రన్నింగ్ మీటర్ల బీటీ రోడ్డు, అలాగే 265 రన్నింగ్ మీటర్ల 300 మి.మీ., 450 మి.మీ. సైజు సీసీ డ్రెయినేజ్‌లు ఉన్నాయన్నారు. రూ.1.6 కోట్లతో ఈ పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ రోడ్డు చాలా ప్రధానమైనదని, గత పాలకులు చౌడేశ్వరినగర్ దగ్గర కల్వర్టుకు హై ఫ్లో నీటిని చిన్న డ్రెయిన్లకు కనెక్టు చేసి వదిలేశారని, దీంతో ప్రజలకు సమస్యలు తలెత్తాయని గుర్తు చేశారు.



ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ విధానాన్ని వ్యతిరేకించిన కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మేజర్ డ్రెయిన్ నిర్మాణం చేసి, గ్లో గార్డెన్ పార్క్ వద్ద కనెక్టింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ డివిజన్లో రూ. కోటీ, 10 లక్షలతో అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందని, ఇప్పుడు భాస్కర్ నగర్‌లో రూ.2.22 కోట్లతో మరో 65 పనులు ప్రారంభం కానున్నాయన్నారు. మొత్తంగా రూ.3.33 కోట్లతో డివిజన్ లో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గ్లో గార్డెన్ పక్కన, చౌడేశ్వర్ నగర్‌లో రెండు మేజర్ పార్కులు కూడా అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ఆరోగ్యకరమైన రాజమహేంద్రవరం కోసం పార్కులు అవసరమని, గ్రీనరీ పెంచి పొల్యూషన్ తగ్గించడం ద్వారా ఆక్సిజన్ లెవెల్స్‌ను మెరుగుపరుస్తామని అన్నారు. ప్రజలు 2014, 2019, 2024 ఎన్నికల్లో ఆశీర్వదించారని గుర్తు చేశారు. ఇన్నర్ రోడ్లు, డ్రెయినేజ్‌లపై ప్రాధాన్యత ఇస్తూ, నిధులను సద్వినియోగం చేస్తున్నామని చెప్పారు. మెయిన్ రోడ్లతో కనెక్ట్ అయ్యే ఇన్నర్ రోడ్లు, డ్రెయిన్లపై దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. అనంతరం డివిజన్ లో పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు ఆయన వెంట ఉన్నారు.

### జనసేన నాయకుడు వరుపుల తమ్మయ్య బాబు

# కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరణ

- ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

**ఏలేశ్వరం (మనసులో మాట) జనవరి 19..** ప్రత్తిపాడు నియోజకవర్గ మాజీ జనసేన ఇన్చార్జ్ వరుపుల తమ్మయ్య బాబు ఇటీవల గుండెపోటుతో మరణించారు. ఆయన పెద్దకర్మ ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో సోమవారం జనసేన నాయకులు కూటమి నాయకులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు





ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ తమ్మయ్య బాబు ఎంతో మంచి వ్యక్తిని ప్రజలతో ఆయన మమేకమై ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండేవారిని 2024 ఎన్నికలలో తనకు ఎంతో సహాయ సహకారాలు అందించాలని ప్రజల గుండెల్లో తమ్మయ్య బాబు చిరకాలం నిలిచి ఉంటారని ఆమె అన్నారు. తొలిత ఆమె లింగంపర్తి లోని తమ్మయ్య బాబు స్వగృహానికి చేరుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. తనను నమ్ముకున్న వారి కోసం నిలబడే మంచి మనిషి అని ఆయన్ని కోల్పోవడం చాలా విచారణ దగ్గర విషయం అన్నారు. అనంతరం లింగంపర్తి సెంటర్లో ఏర్పాటు చేసిన వరుపుల తమ్మయ్య బాబు కౌస్య విగ్రహాన్ని ఎమ్మెల్యే సత్య ప్రభ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా డిసిసిబి అధ్యక్షుడు తుమ్మల బాబు ఎమ్మెల్సీ అనంత బాబు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఏలేశ్వరం మండల టిడిపి అధ్యక్షులు జ్యోతుల పెద్దబాబు ఏలేశ్వరం పట్టణ కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపాలకృష్ణ మూదీ నారాయణస్వామి లింగంపర్తి కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్ ఏలేశ్వరం కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు సూతి బూరయ్య ప్రత్తిపాడు నియోజవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన జనసేన నాయకులు , కార్యకర్తలు , అభిమానులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు



# జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన వెంకటలక్ష్మి

**అమలాపురం (మనసులో మాట) జనవరి 19:** ఖతార్ దేశంలో ఉపాధి నిమిత్తం వెళ్లి ఇటీవల ఇబ్బంది పడి కలెక్టర్ వారి చొరవతో స్వదే శానికి కు క్షేమంగా చేరుకున్న పి. వెంకటలక్ష్మి జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ను కలిసి సోమవారం కృతజ్ఞతలు తెలుపు కున్నారు. జిల్లా కలెక్టర్ ఆమెతో ఖతార్ లో ఎదుర్కొన్న ఇబ్బందులు సంఘటన పూర్వాపరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె తన బాధ చెప్పుకుంటూ అక్కడ ఎంత బాధ పడిందో, స్వదేశానికి వచ్చే ప్రయత్నం చేస్తే అక్కడివారు రూ. 2 లక్షలు కట్టమన్నారని కడితే గాని పంపమని చెప్పడంతో ఖతార్ దేశంలో తన సోదరి ద్వారా కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ గురించి తెలుసుకుని తన సోదరుణ్ణి కోనసీమ వలసదారుల కేంద్రానికి పంపించి సంప్రదించగా కెసిఎం బృందం సమస్యను తెలుసుకుని భారత రాయబార సంస్థతో సంప్రదింపులు జరిపి క్షేమంగా స్వదేశానికి తీసుకొని రావడం జరిగిందని చెప్పారు, జిల్లా కలెక్టర్ ఈ కేసీఎం ఏర్పాటు చేయడం మాలాంటి ఇతర దేశాల్లో ఇబ్బందులు పడు తున్నటువంటి అనేక మందికి ఆపన్న హస్తం అందించి ఆపద్బాంధవుడుగా శ్రీరామ రక్షగా నిలిచిందని వెంకటలక్ష్మి కన్నీటి పర్యంతమైంది. జిల్లా కలెక్టర్ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు ఆమె తెలిపింది ఈ కార్యక్ర మంలో మేనేజర్ గోళ్ళ రమేష్,కె సత్తిబాబు, సఫియా, దుర్గ పాల్గొన్నారు.

# పని భారం తగ్గించాడంటూ విఆర్ఒ ల వినతి..



**కపిలేశ్వరపురం (మనసులో మాట) జనవరి 19..** ప్రభుత్వ రంగం లో ఎన్ని శాఖలు ఉన్నాయో అన్ని సేవల్లోను విఆర్ఒ లను భాగస్వామ్యం చేస్తూశీటే ఒత్తిడి భరించ లేకపోతున్నామని, పని భారం తగ్గించాలని కోరుతూ కపిలేశ్వరపురం తహశీల్దార్ జి. శ్రీనివాస్ కు సోమవారం విఆర్ఒ యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈమేరకు తహశీల్దార్ జి. శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర విఆర్ఒ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ వివిధ అన్ని శాఖలకు సంభందించిన అన్ని పనులోనూ విఆర్ఒ లను ఇన్వొల్వ్ చేస్తున్నారన్నారు. ఒకే సమయం లో అన్ని ప్రభుత్వ శాఖల పనులు చేయడం ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు.

### కాకినాడ కలెక్టరేట్లో ప్రజాకవి యోగివేమన

# జయంతి వేడుకలు..

- జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్





**కాకినాడ (మనసులో మాట) జనవరి 19..** తన రచనల ద్వారా సమాజాన్ని చైతన్యపరిచిన అభ్యుదయ వాది, ప్రజాకవి, సంఘసంస్కర్త వేమన తెలుగు ప్రజల మనసుల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచే ఉంటారని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ పేర్కొన్నారు. సోమవారం ప్రజాకవి యోగివేమన జయంతిని పురస్కరించుకుని జిల్లా యువజన సర్వీసుల శాఖ సెట్రాజ్ ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్, డీఆర్ఓ వెంకటరావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి తదితరులు వేమన చిత్ర పటానికి పూలమాలలు అలంకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవులను సన్మార్గంలో నడిచేందుకు వేమన రచించిన పద్యాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. వేమన పద్యాలు తెలుగు సాహిత్య లోకంలో సరికొత్త వరవడిన తీసుకువచ్చాయన్నారు. తన రచనా నైపుణ్యంతో సమాజాన్ని చైతన్యపరిచిన అభ్యుదయవాది, ప్రజాకవి, సంఘసంస్కర్త వేమన తెలుగు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటారన్నారు. మత విశ్వాసాలు, మూఢ నమ్మకాలను నిరసిస్తూ సమానత్వం, నైతిక, మానవత్వ విలువలను తన పద్య రచనల ద్వారా ఎలుగెత్తి చాటిన మహనీయుడు యోగివేమన అని ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెట్రాజ్ సీఈవో కెవిస్వీ.కాశీ విశ్వేశ్వర రావు, కలెక్టరేట్ ఏవో ఎస్. రామ్మోహన్ రావు, సెట్రాజ్ సిబ్బంది గౌతమ్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
మంగళవారం 20 జనవరి 2026


## గొట్లూరు గ్రామంలో మారుమోగిన

# 'జై శ్రీకృష్ణదేవరాయ' నినాదాలు



**ధర్మవరం జనవరి 19 (మనసులో మాట)..** బలిజ కులస్తులందరూ కూడా ఐక్యమత్యంతో ఉండాలని బలిజ సంఘం సభ్యులు రిటైర్డ్ ఎస్సై శ్రీరాములు, అచ్యుత లక్ష్మన్న తెలిపారు.పట్టణం లోని మాధవ నగర్ లో గల బలిజ కళ్యాణమడపం నందు బలిజ సంఘం సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎస్ఐ శ్రీరాములు, అచ్యుత లక్ష్మన్న మాట్లాడుతూ.. ధర్మవరం మండలం పరిధిలోగల గొట్లూరు గ్రామంలోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటుపై బలిజ కులస్తులు చర్చించామన్నారు. తమ ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణ రాయల వారి పట్ల గౌరవాన్ని చాటుతూ ధర్మవరంలోని బలిజ కళ్యాణ మండపం వద్ద నుండి శివానగర్, కేశవ నగర్, శాంతినగర్, గొట్లూరు వరకు వందలాది బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గొట్లూరు గ్రామంలోని ఆర్చ్ వద్ద నుండి గొట్లూరు గ్రామ బలిజ కులస్తులతో కలిసి ప్రారంభమైన ఈ ర్యాలీ విగ్రహం వరకు అత్యంత ఉత్సాహంగా సాగింది. ఈ ర్యాలీలో బలిజ కులస్తులు అందరూ కలిసి "జై శ్రీకృష్ణదేవరాయ.. జై జై శ్రీకృష్ణదేవరాయ" ' బలిజల ఐక్యత వర్ధిల్లాలి ' అంటూ చేసిన నినాదాలతో గొట్లూరు గ్రామం మార్మోగిపోయింది. రాయలవారి వారసత్వాన్ని గుర్తుచేస్తూ యువత పెద్ద ఎత్తున ఈ నినాదాలలో పాల్గొన్నారు. గొట్లూరు గ్రామ ఆంజనేయ స్వామిని బలిజ కుటుంబ సభ్యులందరూ కలిసి దర్శించుకుని, దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బలిజల ఐక్యతతో గొట్లూరు శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఆవిష్కరణ త్వరలోనే ప్రారంభిస్తామని, ఆ ప్రారంభోత్సవానికి అందరూ కలిసికట్టుగా రావాలని పిలుపునిచ్చారు. తదుపరి బలిజ కులస్తులందరూ కలిసి విగ్రహం వద్దకు చేరుకుని పూలదండలు వేసి నివాళు లర్పించేందుకు సిద్ధమవ్వగా, ధర్మవరం రూరల్ ఎస్సై వారితో ప్రస్తుతం అక్కడ పూలదండలు వేయడానికి అనుమతులు లేవని తెలపడంతో, చట్టాన్ని, పోలీసుల సూచనలను గౌరవిస్తూ బలిజ కులస్తులందరూ అక్కడి నుండి వెనుతిరిగారు. కులస్తులందరూ సమావేశమై శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు పై భవిష్యత్ కార్యాచరణ గుర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో అచ్యుత లక్ష్మయ్య, రిటైర్డ్ ఎస్ ఐ శ్రీరాములు, కొండమీద రాయుడు, గుండ్లపల్లి ధనుంజయ్, పసుపులేటి కళ్యాణ్, పద్మరాజ, దాసరి సురేష్, పి. నాగభూషణం, భగవాన్ గొట్లూరు బలిజ సభ్యులు గుండ్లపల్లి రామ్మోహన్, చిరంజీవి, చంద్ర కాంత్, గంగాధర్, అమర, చిన్నంశెట్టి చెన్నకేశవులు బలిజ సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ మైనారిటీ జిల్లా మోర్చా కమిటీ ఎంపిక

# ధర్మవరమునకు నలుగురికి అవకాశం

**ధర్మవరం జనవరి 19 (మనసులో మాట)** శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ మైనారిటీ మోర్చా జిల్లా కమిటీకి నలుగురు ఎంపిక కావడం జరిగిందని జిల్లా అధ్యక్షులు షేక్ దస్తగిరి భాష తెలిపారు. ఈ మైనారిటీ మోర్చా జిల్లా కమిటీలో ధర్మవరానికి చెందిన నలుగురు వ్యక్తులు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయం. జిల్లా ఉపాధ్యక్షులుగా కృష్ణాపురం జమీర్ అహమ్మద్ జనరల్ కార్యదర్శిగా నబి రసూల్, కార్యదర్శిగా అక్బర్, కోశాధికారిగా సోహిల్ ఎంపిక కావడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణాపురం జమీర్ భాష బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్ ను కలిసి కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం కృష్ణాపురం జమీర్ అహమ్మద్ మాట్లాడుతూ ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు జిల్లా అధ్యక్షులు శేఖర్కు మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షాదిక్కుకు, నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కమిటీ అభివృద్ధికి తాను అహర్నిశలు కృషి చేస్తానని, ముస్లిముల సమస్యలను పరిష్కరించడంలో నిరంతరం పోరాడుతానని తెలిపారు. బిజెపి పార్టీకి మంచి గుర్తింపు వచ్చేలా పనిచేస్తానని వారు స్పష్టం చేశారు.



# యోగివేమన అందరికీ ఆదర్శప్రాయుడు

**- ఆర్డీవో మహేష్**



**ధర్మవరం జనవరి 19 (మనసులో మాట)..** యోగివేమన అందరికీ ఆదర్శప్రాయుడని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో యోగివేమన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో తో పాటు కార్యాలయ అధికారులు సిబ్బంది చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆర్ డి ఓ మాట్లాడుతూ విశ్వ కవిగా యోగి వేమనకు ప్రపంచ గుర్తింపు ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాసిల్దార్ కార్యాలయంలో యోగివేమన వేడుకలు;; పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో యోగివేమన వేడుకలు తాసిల్దార్ సురేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తాసిల్దారు, కార్యాలయ అధికారులు, సిబ్బంది, చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్వో మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి యునెస్కో విభాగం ప్రపంచ భాష గొప్పకవులలో యోగివేమనకు మంచి గుర్తింపు రావడం జరిగిందన్నారు. నేటి యువతీ యువకులు యోగివేమనను ఆదర్శంగా తీసుకోవాలని, వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా యోగి వేమారెడ్డి

# జయంతి వేడుకలు



**పలమనేరు జనవరి 19 ( మనసులో మాట):** చెన్నై బెంగళూరు జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న పెట్రోల్ బంక్ ప్రక్కన మొదటిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు చెంగారెడ్డి ఆధ్వర్యంలోపూలమాలలు వేసి నారు. అనంతరం యోగి వేమారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేపట్టారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు చెంగారెడ్డి, నక్కన పల్లె శ్రీనివాసులు రెడ్డి, హేమంత్ కుమార్ రెడ్డి, జై చంద్రారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, సోమచంద్రారెడ్డి, తదితరులు పాల్గొని మాట్లాడుతూ... యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. యోగి వేమారెడ్డి రాసిన నీతి పద్యాలను చదివి వినిపించారు. యోగి వేమారెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు.మొదటిగా వయసు పైబడిన వారికి శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు బ్రెడ్డు పంపిణీ చేశారు. బుద్ధి మాద్యం పిల్లలకు భోజన వసతి కల్పించారు. అనంతరం సమావేశానికి వచ్చిన వారికి భోజన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. యోగి వేమారెడ్డి ట్రస్ట్ తరఫున ఇంకను ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ,ప్రసాద్ రెడ్డి, రమేష్ రెడ్డి, బాలాజీ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హరికృష్ణారెడ్డికి జాతీయ

# సంక్రాంతి పురస్కారం



**పెనుమూరు, జనవరి 19 (మనసులో మాట):** ప్రముఖ కవి, రచయిత ,సీనియర్ జర్నలిస్ట్ ,ఉప రాష్ట్రపతి అవార్డు గ్రహీత పసపల హరికృష్ణారెడ్డికి జాతీయ సంక్రాంతి పురస్కారం, కవి సమ్మేళన సన్మానం జరిగింది. కర్ణాటక తెలుగు రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల సందర్భంగా ఆదివారం రాత్రి బెంగళూర్ ఇండో ఏసియన్ అకాడమీలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డు అందుకున్నారు. గత మూడు దశాబ్దాలుగా తెలుగు భాషా సాహిత్యాలకు, సంస్కృతి సాంప్రదాయాలకు ఆయన చేసిన కృషిని గుర్తించి కర్ణాటక రచయితల సమాఖ్య ఈ పురస్కారం, సత్కారం అందించారు. హరికృష్ణా రెడ్డి వేలాది గేయాలు, వందలాది కవితలు, రచించి,ప్రచురించి ప్రముఖ కవిగా పేరుగాంచారు. ఆయన చిత్తూరు జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శిగా ,గురజాడ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులుగా, ఆంధ్రప్రదేశ్ తెలుగు రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా వివిధ పదవులు నిర్వహిస్తున్నారు . ప్రముఖ రచయిత చంద్రశేఖర్ ఆజాద్, తెలుగు తేజం పత్రిక సంపాదకులు మాల్యాద్రి, డి ఆర్ డి ఓ ఆఫీసర్,శాస్త్రవేత్త జగదీశ్వర రావు శల్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. సంక్రాంతి పురస్కారం లభించడం పట్ల పలు భాష, సాహిత్య, కళా సంస్థలు ఆయనకు అభినందనలు తెలిపాయి.

## బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా

# జమీర్ అహ్మద్ ఎన్నిక

**- కృష్ణాపురం యువ నాయకుడికి రాష్ట్ర స్థాయి గుర్తింపు**




**ధర్మవరం జనవరి 19 (మనసులో మాట)..** శ్రీ సత్య సాయి జిల్లా రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ధర్మవరం పట్టణం, కృష్ణాపురం జమీర్ అహ్మద్ ను భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ పార్టీ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. సామాన్య కార్యకర్తగా పార్టీ ప్రయాణం ప్రారంభించి, నిరంతర కృషి, పార్టీ పట్ల నిబద్ధత, మైనార్టీ వర్గాల సమస్యలపై స్పష్టమైన అవగాహనతో ముందుకు సాగుతున్న జమీర్ అహ్మద్‌కు ఈ పదవి లభించడం పట్ల పార్టీ వర్గాలు, శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పార్టీ బలోపేతంలో కీలక పాత్ర మైనార్టీ మోర్చాలో చురుకైన నాయకుడిగా గుర్తింపు పొందిన జమీర్ అహ్మద్, ధర్మవరం నియోజకవర్గంలో బీజేపీ బలోపేతం కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నారు. మైనార్టీ యువతను పార్టీ వైపు ఆకర్షించడంలో ఆయన పాత్ర విశేషమని నాయకులు కొనియాడుతు న్నారు.నేతలకు కృతజ్ఞతలు ఈ కీలక బాధ్యత అప్పగించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి, బీజేపీ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు జి.యం.శేఖర్ స్వామికి,మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాధిక్ కి,ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబుకి జమీర్ అహ్మద్ హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. జమీర్ అహ్మద్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత ఇచ్చిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞుడిని. మైనార్టీ వర్గాల అభ్యున్నతి, పార్టీ బలోపేతం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తాను" అని జమీర్ అహ్మద్ తెలిపారు.



## అనుమానాస్పద స్థితిలో

# ఏనుగు మృతి

**పలమనేరు జనవరి 19 (మనసులో మాట) :** అనుమానస్పద స్థితిలో ఏనుగు మృతి చెందిన సంఘటన సోమవారం గంగవరం మండలంలో చోటుచేసుకుంది. ఎఫ్ఆర్ఓ నారాయణ కథనం మేరకు వివరాలు ఎలా.... గంగవరం, మండలాల కల్లుపల్లి గ్రామ సమీపంలోని ఈశ్వరయ్య మామిడి తోపులో సోమవారం ఉదయం అనుమానాస్పద స్థితిలో ఏనుగు మృతి చెందిన సంఘటన తెలిసింది. విషయం తెలిసిన వెంటనే ఎఫ్ఆర్ఓ నారాయణ తమ సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. వెంటనే చిత్తూరు పుంగనూరు డిఎఫ్ఓ,డిఎఫ్ఓ శ్రీరాములు, సుబ్బరాజులకు సమాచారం అందించారు. డిఎఫ్ఓ సంఘటనా స్థలానికి చేరుకొని ఎలా చనిపోయినది అని అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ షాక్ తో ఏమైనా చనిపోయిందా..? అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన ఏనుగు పోస్టుమార్టం అక్కడే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ ఏనుగుకు వయసు 25 సంవత్సరాలు నుండి 30 సంవత్సరాలు వరకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ డి ఎఫ్ ఓ వేణుగోపాల్, ఎఫ్ ఆర్ వో నారాయణ, ఎఫ్ ఎస్ ఓ లు సుకుమార్, రమేష్, సురేంద్ర, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించండి..

**- మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం నాయకులు**



**ధర్మవరం జనవరి 19 (మనసులో మాట)** పట్టణంలోని పారిశుద్ధ్య విభాగం లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణకు మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ విభాగంలో అదరపు కార్మికులుగా 17 మంది, కరోనా కార్మికులుగా 50 మంది మొత్తం 87 మంది పని చేస్తున్నారని, కౌన్సిల్ తీర్మానం మేరకు జీతభత్యములు చెల్లింపులు, ఆప్కాస్ కింద పనిచేస్తూ చనిపోయిన కార్మికుల యొక్క కుటుంబంలోని వారికి ఉద్యోగం ఇవ్వాలని తీర్మానించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ఈ విషయాన్ని కలెక్టర్ కు కూడా తెలియజేయడం జరిగిందని తెలిపారు. వారం రోజుల్లో తగిన చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈనెల 27వ తేదీ నుండి మున్సిపల్ కార్యాలయం ముందర దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అయూబ్ కాన్, కార్మిక సంఘం నాయకులు బాబు, ముకుంద, శ్రీనివాసులు, వెంకటేష్, చెన్నకేశవులు, సరోజమ్మ ,లక్ష్మీ ,వరలక్ష్మి పాల్గొన్నారు.

# మంత్రి వివేక్‌ను అడ్డుకున్న భూ నిర్వాసితులు



**మంచిర్యాల, జనవరి 19:** జిల్లాలోని చెన్నూరు పట్టణంలో మంత్రి వివేక్ ను, అధికారులను భూ నిర్వాసితులు నిలదీశారు. నూతన ఏటీసీ అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన భూనిర్వాసితులు మాట్లాడుతూ ఏటీసీ భవన నిర్మిస్తున్న ప్రాంత భూములు తమవని తమకు కనీస సమాచారం లేకుండా భూములను ప్రభుత్వం లాక్కోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దశలో కలెక్టర్ భూనిర్వాసితులపై మండిపడ్డారు, ఈ భూములన్ని ప్రభుత్వ భూములని, ఎలా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ప్రశ్నించారు. ఎవరికి డబ్బులు ఇచ్చారు. వాళ్లని అడగాలని మండిపడ్డారు.అదేవిధంగా చెన్నూరు పట్టణంలో చెన్నూరు మున్సిపాలిటీలోని పలు వార్డులలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి వచ్చిన మంత్రికి మహిళలు నిలదీశారు. తమకు సంక్షేమ పథకాలు రావడం లేదంటూ మండిపడ్డారు. పట్టణంలో సరైన రోడ్లు, నాళాలు త్రాగునీటి వసతులు లేవని వివరించారు.

# మహాపూజతో నాగోబా జాతర ప్రారంభం



**ఆదిలాబాద్, జనవరి 19:** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా జాతర ఆదివారం అర్ధరాత్రి మహాపూజతో అట్టహాసంగా ప్రారంభమైంది. ఆదివాసీ సంప్రదాయ రీతిలో సన్నాయి మోతలు, డోలు వాయిద్యాలు, దివిటీల కాంతుల మధ్య మెస్రం వంశీయులు.. నాగోబాను గంగా జలంతో అభిషేకిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆదిలాబాద్ ఎంపీ నగేశ్ నాగోబాను దర్శించుకుని పూజలు చేశారు. జాతర సందర్భంగా పోలీసులు ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేశారు. దర్శనానికి భారీగా భక్తులు తరలివస్తున్నారు.నాగోబా జాతర.. ఆసియాలోనే రెండో అతిపెద్ద గిరిజన జాతరగా ఖ్యాతి గాంచింది. పుష్యమాసంలో నెలవంక కనిపించిన అనంతరం మెస్రం వంశీయులు.. ఈ నాగోబా జాతరకు శ్రీకారం చుడతారు. డిసెంబర్ 30న మెస్రం వంశీయులు కేస్లాపూర్ నుంచి పాదయాత్రగా హస్తినమడుగుకు చేరుకొని.. అక్కడ సేకరించిన పవిత్ర గంగాజలంతో కేస్లాపూర్ చేరుకున్నారు. ఆ గంగాజలంతో ఆదివారం అర్ధరాత్రి ఆదిశేషుడికి అభిషేకం చేసి మహాపూజలు నిర్వహించడం ద్వారా ఈ జాతరను ప్రారంభించారు.నాగోబా మహాపూజతో ఆదివారం ప్రారంభమైన జాతర.. ఈనెల 23వ తేదీ వరకూ కొనసాగనుంది. ఈ జాతరలో భాగంగా 20న పెర్సపేన్, బాన్ పేన్ పూజలు, 22న నాగోబా దర్బార్ నిర్వహించనున్నారు. 23న బేతాల్ పూజ, మండగాజాలింగ్ పూజలతో నాగోబా జాతర ముగియనుంది. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకండా సరిహద్దు రాష్ట్రాల నుంచీ అధిక సంఖ్యలో భక్తులు భారీగా తరలి రానున్నారు. ఈ నేపథ్యంలో ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా చర్యలొద్దు

## తెలంగాణ హైకోర్టు విచారణ.. ఫిబ్రవరి 25కు వాయిదా




**హైదరాబాద్, జనవరి 19:** కాళేశ్వరం పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కాళేశ్వరంలో జరిగిన అక్రమాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును సవాలు చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ చీఫ్ సెక్రటరీ ఎస్‌కె జోషి, సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. కేసీఆర్, హరీష్ రావ్ తరఫున సుప్రీం కోర్టు సీనియర్ కౌన్సిల్ సుందరం వాదనలు వినిపించారు. ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కౌంటర్ దాఖలు చేసింది. ప్రభుత్వ కౌంటర్‌కు పిటిషనర్లు రిప్లై ÷ల్ చేశారు. రిప్లైకు ప్రభుత్వం రిటన్ సబ్మిషన్ ఇచ్చేందుకు సమయం కావాలని హైకోర్టును అడ్వకేట్ జనరల్ కోరారు. ఫిబ్రవరి 20లోపు లిఖితపూర్వకమైన సబ్మిషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు.. తదుపరి విచారణను ఫిబ్రవరి 25కు వాయిదా వేసింది. అప్పటి వరకు పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు స్పష్టం చేసింది.



# మరోసారి వార్తల్లో సత్యం కంప్యూటర్స్ స్కామ్



- జన్వాడ భూములపై నాంపల్లి ప్రత్యేక కోర్టు విచారణ
- సత్యం రాజుతో పాటు 213 మందికి న్యాయస్థానం నోటీసులు

**హైదరాబాద్, జనవరి 19:** భారతదేశ ఆర్థిక చరిత్రలోనే అతిపెద్ద కార్పొరేట్ మోసాల్లో ఒకటిగా పేరుగాంచిన సత్యం కంప్యూటర్స్ స్కామ్ మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ స్కామ్‌కు సంబంధించిన జన్వాడ భూముల వ్యవహారం చర్చనీయాం శంగా మారింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న విలువైన భూములు, ముఖ్యంగా జన్వాడ ప్రాంతంలోని ల్యాండ్స్, సత్యం స్కామ్‌లో భాగంగా అక్రమంగా కొనుగోలు చేశారనే ఆరోపణలు చాలా కాలంగా ఉన్నాయి. సత్యం కంప్యూటర్స్ ద్వారా దారి మళ్లించిన నిధులను వినియోగించి ఈ భూములు కొనుగోలు చేశారని ఈడీ దర్యాప్తులో తేలింది. సీబీఐ గతంలో చేసిన విచారణలో కొన్ని అంశాలు వెలుగులోకి వచ్చినప్పటికీ, హైదరాబాద్ చుట్టుపక్కల వందల ఎకరాల భూముల వివరాలు పూర్తిగా బయటపడలేదని ఈడీ అధికారులు తెలిపారు. జన్వాడ ల్యాండ్స్ వ్యవహారం రాజకీయ, వ్యాపార వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ఈ భూముల కొనుగోలు పెద్ద సంచలనం సృష్టించింది.సత్యం కంప్యూటర్ స్కామ్‌లో జన్వాడ భూములపై నాంపల్లి ప్రత్యేక కోర్టు సోమవారం విచారణ చేపట్టింది. జన్వాడ ల్యాండ్ కేసులో సత్యం రాజు, నందిని రాజు, తేజ రాజులతో పాటు 213 మందికి న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారంలో ఈడీ అధికారులు కౌంటర్ దాఖలు చేయాలని నాంపల్లి ప్రత్యేక కోర్టు ఆదేశించింది. ఈ కేసులో తాజాగా.. అభినవ్ అనే వ్యక్తి కీలకంగా మారాడు. జన్వాడ భూముల వ్యవహారంపై తనకు తెలిసిన విషయాలను కోర్టు ముందు వెల్లడించేందుకు సిద్ధంగా ఉన్నానంటూ అభినవ్ నాంపల్లి ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. తాను ఈ స్కామ్‌లో జరిగిన అసలు విషయాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని, సాక్షిగా వాంగ్మూలం ఇవ్వడానికి అవకాశం ఇవ్వాలని కోరాడు. ఈ నేపథ్యంలో ఈ కేసును మరింత సమగ్రంగా తీసుకెళ్లే అవకాశముందని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అభినవ్ వాంగ్మూలం కొత్త ఆధారాలను బయటపెట్టే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటివరకు తెలియని బినామీ లావాదేవీల వివరాలు, రాజకీయ, వ్యాపార సంబంధాల వంటి కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. కోర్టు ఆయనను సాక్షిగా అనుమతిస్తే, కేసు దిశ పూర్తిగా మారే అవకాశం ఉంది. జన్వాడ భూముల కేసును ఈడీ అధికారులు సీరియస్‌గా తీసుకుని విచారణ చేస్తున్నారు. సత్యం రాజు(రామలింగ రాజు), నందిని రాజు, తేజ రాజుతో పాటు మొత్తం 213 మందికి నాంపల్లి ప్రత్యేక కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసుల ద్వారా అక్రమ ఆస్తుల వివరాలు, భూముల కొనుగోలు విధానం, నిధులు తదితర అంశాలపై వివరణ ఇవ్వాలని ఈడీ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. సత్యం కంప్యూటర్స్ స్కామ్‌పై గతంలో సీబీఐ విస్తృతంగా విచారణ చేసింది. ఆ విచారణలో నిధుల దారి మళ్లింపు, తదితర అంశాలు బయటపడ్డాయి. అయితే.. అప్పట్లో భూముల కొనుగోలు అంశం పూర్తిస్థాయిలో వెలుగులోకి రాలేదని ఈడీ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్ పరిసరాల్లో వందల ఎకరాల భూములు ఈడీ విచారణలో అత్యంత కీలకంగా మారాయి. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీగా భూములు కొనుగోలు చేసినట్లు ఆధారాలు లభించినట్లు సమాచారం. ఈ భూముల విలువ ప్రస్తుతం.. వేల కోట్ల రూపాయలకు చేరినట్లు ఈడీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ అంశంపై 2014లో ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. సత్యం స్కామ్ ద్వారా అక్రమంగా సంపాదించిన డబ్బును రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టడం, బినామీ పేర్లతో భూములు కొనుగోలు చేయడం షెల్ కంపెనీల ద్వారా లావాదేవీలు నిర్వహించడం వంటి అంశాలపై ఈడీ కేసు నమోదు చేసింది. ఇప్పుడు అదే కేసులో భాగంగా జన్వాడ భూ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది.

# ప్రతి ఇల్లు సోలార్ ఎనర్జీ కేంద్రంగా మార్పు

- ఆదాయంతో పాటు విద్యుత్ ఆదా.. 81 పైలట్ ప్రాజెక్టులు
- బోనకల్లులో ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**ఖమ్మం, జనవరి 19:** రాష్ట్రంలో ఒక సరికొత్త సోలార్ విప్లవానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు. ఈ పథకం ప్రధాన ఉద్దేశం ప్రతి ఇంటిని ఒక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చడమేనని అన్నారు. ఇకపై ప్రజలు విద్యుత్ శాఖకు బిల్లులు చెల్లించే రోజులు పోయి, విద్యుత్ శాఖే ప్రజలకు డబ్బులు చెల్లించే రోజులు వచ్చాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని రావినూతల గ్రామం సాక్షిగా దీనికి భట్టి శ్రీకారం చుట్టారు. తెలంగాణ ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం అత్యంత భారీగా నిధులను వెచ్చిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 81 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా దీనిని అమలు చేస్తుండగా, ఒక్క బోనకల్ మండల పరిధిలోనే 306 కోట్ల రూపాయలను కేటాయించారు. అందులోనూ రావినూతల గ్రామంలోని ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థల ఏర్పాటు కోసమే 24 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం గమనార్హం. ఈ పథకం ద్వారా ప్రజలకు చేకూరే ఆర్థిక ప్రయోజనాలు అత్యంత ఆకర్షణీయంగా ఉన్నాయి. ప్రతి కుటుంబం తమ ఇంటిపై ఏర్పాటు చేసుకున్న సోలార్ ప్యానెళ్ల ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుని, తమ అవసరాలకు వాడుకోగా మిగిలిన కరెంటును ప్రభుత్వానికి విక్రయించవచ్చు. ఇలా విక్రయించిన ప్రతి యూనిట్‌కు ప్రభుత్వం రూ. 2.57 పైసల చొప్పున నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తుంది. దీనివల్ల ప్రతి ఇంటికి ఏడాదికి సుమారు 15 వేల రూపాయల వరకు విద్యుత్ ఆదా అవ్వడమే కాకుండా, అదనపు విద్యుత్ అమ్మకం ద్వారా మరో 5 వేల రూపాయల వరకు నగదు ఆదాయం లభిస్తుంది. అంటే ప్రతి ఏటా ఒక కుటుంబం సుమారు 20 వేల రూపాయల ఆర్థిక వెసులుబాటును పొందుతుంది. ఈ మొత్తాన్ని మహిళలు తమ పిల్లల చదువులకో లేదా ఇతర ఇంటి అవసరాలకో వాడుకోవచ్చని భట్టి విక్రమార్క సూచించారు. కేవలం గృహ వినియోగదారులకే కాకుండా, రైతులకు కూడా ఈ పథకం ద్వారా 'డబుల్ ధమాకా' లభించనుంది. పొలాల్లోని వ్యవసాయ పంపుసెట్లకు ప్రభుత్వం తన సొంత ఖర్చుతో సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేస్తుంది. పంట లేని సమయంలో లేదా మోటార్లు వాడనప్పుడు కూడా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం కలుగుతుంది. అంతేకాకుండా, ఈ సోలార్ ప్యానెళ్లను ఎనిమిది అడుగుల ఎత్తులో ఏర్పాటు చేయడం వల్ల వాటి కింద ఒక పక్కా షెడ్డు లాంటి వసతి ఏర్పడుతుంది. అక్కడ రైతులు పశువులను కట్టుకోవడానికి, వ్యవసాయ పరికరాలు దాచుకోవడానికి లేదా మధ్యాహ్న సమయంలో విశ్రాంతి తీసుకోవడానికి వీలుంటుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 'గ్రీన్ ఎనర్జీ'ని ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, రైతులు కూడా వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు పొలాల్లో చెత్తను కాల్చవద్దని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు సిట్ నోటీసులు

**హైదరాబాద్, జనవరి 19:** తెలంగాణ రాష్ట్ర ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసును దర్యాప్తు చేస్తున్న సిట్ నోటీసులు ఇచ్చింది. మంగళవారం ఉదయం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని హరీష్ రావుకు పంపిన నోటీసుల్లో పేర్కొంది. ఈ కేసులో ఇతర నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా హరీష్ రావుకు సిట్ నోటీసులు పంపించింది. ఇటీవల ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు విచారణపై దర్యాప్తు సంస్థను సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఇప్పటికే రెండు వారాల కస్టడీకి అనుమతించామని, ఇంకెంత కాలం విచారణ కొనసాగిస్తారని ప్రశ్నించింది. ఈ కేసులో విచారించడానికి ఇంకా ఏమి మిగిలి ఉందని ప్రశ్నించింది. ప్రభాకర్ రావు విచారణను త్వరగా పూర్తి చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.

# ఉన్నతాధికారులకు లంచాలు సుశీ ఇన్‌ఫ్రాకు సీబీఐ షాక్

**న్యూఢిల్లీ, జనవరి19:** తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కుటుంబానికి చెందిన సుశీ ఇన్‌ఫ్రా కంపెనీకి సీబీఐ షాకిచ్చింది. కాంట్రాక్టు పనుల కోసం ప్రభుత్వ ఉద్యోగులకు లంచం ఇస్తూ సుశీ ఇన్‌ఫ్రా కంపెనీ అడ్డంగా దొరికిపోయింది. ఈ సుశీ ఇన్‌ఫ్రా లంచాల బాగోతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాంతో సుశీ ఇన్‌ఫ్రా నేరపూరిత కుట్రకు పాల్పడిందంటూ ఢిల్లీ సీబీఐ అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.సీబీఐ నమోదు చేసిన ఆ ఎఫ్ఐఆర్‌లో మంత్రి కోమటిరెడ్డి కుటుంబానికి చెందిన సుశీ ఇన్‌ఫ్రా కంపెనీ ఎ-15 గా ఉన్నది. సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సంతోష్ కుమార్‌కు భారీగా లంచాలు ఇచ్చినట్టు సీబీఐ విచారణలో బయటపడింది. నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వేలోని పనుల కోసం అధికారులకు సుశీ ఇన్‌ఫ్రా లంచాలు ఇచ్చినట్లు గుర్తించింది.సెక్షన్ ఇంజనీర్ సంతోష్ కుమార్ అకౌంట్లలో దాదాపు రూ.1 కోటి వరకు సుశీ ఇన్‌ఫ్రా లంచాలు జమచేసినట్లు తేలింది.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణ

- అక్రమార్కులపై ఎందుకు చర్యలు తీసుకోరు
- పోలీస్ అధికారులకు హరీష్ రావు సూటి ప్రశ్న

**హైదరాబాద్, జనవరి 19:** నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణకు ఆదేశించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. భాజపా, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారంటీలను పక్కన పెట్టి వాటాల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. ఔట్ సోర్సింగ్ సీఎంకు.. అసలైన కాంగ్రెస్ వాదులకు మధ్య వార్ నడుస్తోందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకుల అరాచకాలపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. వ్యాపారులను తుపాకులతో బెదిరించి, కమిషన్లు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కుమార్తె చెప్పిందని గుర్తుచేశారు. సీఎం సన్నిహితుడు రోహిన్ రెడ్డి బెదిరించాడని మంత్రి కుమార్తె చెప్పిందని తెలిపారు. అలంపూర్‌లో రేవంత్ రెడ్డి సన్నిహితుడు, ఏఐసీసీ నేత ఎమ్మెల్యే సంపత్ కుమార్ రూ.8 కోట్లు కావాలని కాంట్రాక్టర్లను బెదిరించాడని తెలిపారు. ఈ ఘటనపై స్వయంగా కాంట్రాక్టరే వచ్చి ఫిర్యాదు చేశాడని.. అయినా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. దీనిపై సిట్ ఏది అని నిలదీశారు. జర్నలిస్టులను వేధించడానికి సిట్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులను వేధించడానికి సిట్‌లు, కమిషన్లు ఏర్పాటు చేస్తున్నారని..



### సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష

సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం , వివక్షాపూరిత వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కె. తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, గత పదేళ్లుగా తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ప్రశ్నించారు.

మరి సంపత్ మీద సిట్ ఉండదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఖాకీ బుక్ అందరికీ సమానమే అని నీతులు చెప్పారు కదా.. ఇప్పుడు ఏమైందని డీజీపీ శివధర్ రెడ్డిని ప్రశ్నించారు. మీ ఖాకీ బుక్‌ను కాకి ఎత్తుకుపోయిందా అని ఎద్దేవా చేశారు. జర్నలిస్టులను బెదిరించిన సీపీ సజ్జనార్ రూల్ బుక్ ఏమైందని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వచ్చిందని చెబుతున్నారని హరీశ్‌రావు అన్నారు. రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వస్తే ముఖ్యమంత్రిగా ఫెయిల్ అయినట్లే కదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి తెలియకుండా సిట్ ఎలా వస్తుందని నిలదీశారు. రాష్ట్ర అడ్మినిస్ట్రేటర్ అయిన సీఎం ఏం చేస్తున్నాడని అడిగారు. ఇకపోతే బీఆర్ఎస్ జెండాలను కూల్చాలని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ధ్వజమెత్తారు. బిడ్డా రేవంత్! బీఆర్ఎస్ జెండా గద్దెల జోలికొస్తే.. నీ గద్దె కూలడం ఖాయం, జాగ్రత్త అని హెచ్చరించారు. బీఆర్ఎస్ గద్దెలను కూల్చితే దుమ్ము.. దుమ్ము అయిపోతావ్ అని వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ ప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. హౌలా మాటలు బంద్ పెట్టి.. ముందు ఆరు గ్యారంటీలు అమలు చేయాలని హితవు పలికారు. కేబినెట్‌లో రైతుబంధు, ఎరువులు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చ జరగలేదని హరీశ్‌రావు తెలిపారు. 20 లక్షల విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి ఆటలాడుకుంటున్నాడని మండిపడ్డారు. రాజీవ్ గాంధీ అప్పటి సీఎం అంజయ్యను అవమానించారని, ఆ అవమానంతోనే టీడీపీ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ భూస్థాపితం కావాలనే టీడీపీని నెలకొల్పారని తెలిపారు. కాంగ్రెస్ భూస్థాపితం చేయడానికి గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎన్టీఆర్ పోరాడాడని పేర్కొన్నారు. ఎన్టీఆర్‌కు మనశ్శాంతి కలగాలంటే కాంగ్రెస్ భూస్థాపితం కావాలన్నారు. ఎన్టీఆర్ గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదనే స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి టీడీపీ గురించి మాట్లాడుతున్నాడంటే బీజేపీతో అక్రమ సంబంధం ఉన్నట్టే కదా అని ప్రశ్నించారు.



## ఏసీబీ కేసుల నమోదులో రికార్డు

### డీజీ చారు సిన్హా

**హైదరాబాద్, జనవరి 19:** తెలంగాణ రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ గతేడాది పనితీరుపై ఏసీబీ డీజీ చారు సిన్హా సమీక్ష నిర్వహించారు. గత 14 ఏళ్లలో లేని విధంగా కేసుల నమోదు చేశామని వెల్లడించారు. 2025 చివరి త్రైమాసికంలో రికార్డు స్థాయిలో కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. సిబ్బంది అప్రమత్తత, కృషిని అభినందనలు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా డీజీ మాట్లాడుతూ.. అవినీతిపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసం పొందేలా నైతిక విలువలతో పనిచేయాలని, కేసుల నాణ్యత.. సాక్ష్యాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. దర్యాప్తులో సాంకేతిక వినియోగం పెంచాలని డీజీ ఆదేశించారు.

## వీధి కుక్కలను చంపడం దారుణం

### వాటికి జీవించే హక్కును హరిస్తారా ● సినీనటి రేణూదేశాయ్ ఆగ్రహం

**హైదరాబాద్, జనవరి 19:** వీధి కుక్కలను చంపడంపై ప్రముఖ సినీనటి రేణూదేశాయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో వీధి కుక్కల దాడుల పేరుతో వాటిని హతమార్చడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ భూమిపై ప్రతి జీవికీ జీవించే హక్కు ఉందని స్పష్టం చేస్తూ, కుక్కలను చంపడం దారుణమని ఆమె వ్యాఖ్యానించారు. వీధి కుక్కలపై ద్వేషంతో మాట్లాడుతున్న కొందరిపై రేణూ దేశాయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కుక్కలను వ్యతిరేకిస్తున్నవారికి పిచ్చి పట్టిందంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కుక్కల దాడులపై వస్తున్న విమర్శలపై ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. '100 కుక్కల్లో ఐదు కుక్కలు కరిస్తే మిగతా అన్నింటినీ చంపేయాలా?' అంటూ ప్రశ్నించారు. సమస్యకు పరిష్కారం హింస కాదని, సరైన నిర్వహణ, వ్యాక్సినేషన్ అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. 'కేవలం కుక్కల వల్ల మృతి చెందినవారివే ప్రాణాలా?' అంటూ ప్రశ్నించారు. రోడ్డు ప్రమాదాల్లో, దోమల వల్ల వచ్చే వ్యాధులతో చనిపోయిన వారి ప్రాణాలకు విలువ లేదా? అని ప్రశ్నిస్తూ, సమస్యలను సమగ్రంగా చూడాలని సూచించారు. వీధి కుక్కల హత్యలను ఖండిస్తూ.. 'ఈ భూమిపై ప్రతి జీవికి జీవించే హక్కు ఉంది' అని స్పష్టం చేశారు. మనుషుల నిర్లక్ష్యం వల్లే చాలా సమస్యలు తలెత్తుతున్నాయని, జంతువులపై నింద వేయడం సరికాదని ఆమె పేర్కొన్నారు. కుక్కలను చంపడం దారుణమని, ఇది మానవత్వానికి మచ్చ అంటూ వ్యాఖ్యానించారు. చట్టపరంగా కూడా జంతువులను హతమార్చడం నేరమని గుర్తు చేశారు. ఈ అంశంపై మాట్లాడుతున్న సమయంలో మీడియా ప్రతినిధులతో



జరిగిన వాగ్వాదంపై కూడా రేణూదేశాయ్ స్పందించారు. 'ఓ వ్యక్తి నన్ను ఉద్దేశించి మాట్లాడారని.. అందుకే ఆ వ్యక్తి గురించి మాట్లాడాల్సి వచ్చింది' అని స్పష్టం చేశారు. తాను ఎవరినీ అనవసరంగా అవమానించలేదని క్లారిటీ ఇచ్చారు. ఈ వివాదాన్ని రాజకీయ రంగుకు ముడిపెట్టడంపై రేణూదేశాయ్ అసహనం వ్యక్తం చేశారు. 'నాకు పాలిటిక్స్ ఇష్టం లేదని... నేను ఏ రాజకీయ పార్టీలోకి వెళ్లడం లేదు. నా వ్యాఖ్యలను రాజకీయ కోణంలో చూడొద్దు. అలానే నా వ్యక్తిగత జీవితాన్ని ఈ అంశానికి ముడిపెట్టకండి. నా పిల్లలను ఇందులోకి లాగొద్దు' అంటూ మీడియాకు రేణూదేశాయ్ విజ్ఞప్తి చేశారు.

## పార్టీ వ్యవహారాలపై కవిత వేగంగా అడుగులు

### పలువురు ప్రముఖులతో వరుస భేటీలు

### వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్‌తో సమాలోచనలు

**హైదరాబాద్, జనవరి 19:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణ రాజకీయాల్లో బలమైన ముద్ర వేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భావిస్తున్నారు. ఇప్పటికే ఆమె ఆ దిశగా కసరత్తు మొదలు పెట్టారు. బలమైన శక్తిగా తిరిగి వస్తానంటూ ఆమె మండలిలో భావోద్వేగ ప్రసంగం చేశారు. తెలంగాణ జాగృతినే పార్టీ మార్చి ముందుకు వెళ్లాలన్న సమాలోచనలు చేస్తున్నారు. సొంత పార్టీని స్థాపించడం ద్వారా ఎన్నికలకు వెళ్లాలని ఆమె నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందుకోసం ఆమె వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్‌తో కవిత వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. దాదాపు 60 రోజుల వ్యవధిలో రెండుసార్లు ప్రశాంత్ కిశోర్ హైదరాబాద్ వచ్చి.. కవితతో భేటీ అయినట్లు సమాచారం. సంక్రాంతి పండగ వేళ.. హైదరాబాద్‌లో కవిత, పీకేలు సమావేశమయ్యారని తెలుస్తోంది.. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల కోసం పార్టీ ఏర్పాటు.. తమ పార్టీని ప్రజలు ఓన్ చేసుకోవడం.. ప్రజల కోణంలో ఎలా పనిచేయాలనే అంశంతో పాటు వివిధ అంశాలపై ప్రశాంత్ కిశోర్‌తో కవిత సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ఇక పార్టీ విధానాల రూపకల్పన కోసం ఇప్పటికే 50 కమిటీలతో కవిత అధ్యయనం చేయిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వ పరిరక్షణ కోసం పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో కవిత వేగం పెంచిన విషయం విదితమే. ఇప్పటికే ప్రజల్లోకి వెళుతూ బి ఆ ం ఎ స న ు దునుమాడుతున్నారు. తండ్రి కెసిఆర్ పాలనపై విమర్శలు గుప్పిస్తున్నారు. అలాగే కాంగ్రెస్ పైనా విమర్శలు చేస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కవిత క్రియాశీలక పాత్ర పోషించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. అదే సమయంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో నాటి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కవిత గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో అంటే.. 2019లో అదే స్థానం నుంచి మళ్లీ బరిలో దిగి.. బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు. టీఆర్ఎస్ తరఫున కవితను శాసనమండలికి ఆ పార్టీ అధినేత కేసీఆర్ పంపారు. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా కవిత ప్రజల్లోకి వెళ్లారు. జనం బాట పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ.. ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలపై ప్రభుత్వాన్ని ఆమె నిలదీస్తున్న విషయం విదితమే. సొంత పార్టీ స్థాపించడం ద్వారా.. రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రముఖ రాజకీయ పార్టీలకు బలమైన పోటీగా నిలవాలని కవిత భావిస్తున్నారు.



అందుకోసం ఆ దిశగా అడుగులు వేస్తున్నారామె. ఈ నేపథ్యంలో ఇలా ప్రశాంత్ కిశోర్‌తో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. గతంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ తెలంగాణలో ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భావించారు. అప్పట్లో ప్రశాంత్ కిశోర్‌తో కేసీఆర్ పలుమార్లు హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. కానీ ఆ ఎన్నికల్లో తెలంగాణ ఓటర్లు.. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన సంగతి తెలిసిందే. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలో మళ్ళీ బిఆర్ఎస్‌కు అధజకారం కల్ల అని తెలిసిపోయింది. దీంతో పార్టీ నుంచి బయటకు వచ్చిన కవిత సొంత ఎజెండతా రాజకీయాలు సాగిస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలు లక్ష్యంగా పోరాటం చేస్తున్నారు.



## మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ ఇన్‌చార్జులు

### ఆదిలాబాద్‌కు సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్‌కు ఉత్తమ్

**హైదరాబాద్, జనవరి 19:** తెలంగాణలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ ఎన్నికలకు ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులను నియమిస్తూ కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ వారీగా ఆయా మంత్రులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించింది. 15 నియోజకవర్గాలకు గానూ 15 మంది మంత్రులు ఇన్‌ఛార్జ్‌లుగా బాధ్యతలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. సంబంధిత రిజర్వేషన్లు ఇప్పటికే ఖరారయ్యాయి. త్వరలో నోటిఫికేషన్ వెలువడే అవకాశముంది. ఫిబ్రవరి మొదటి లేదా రెండో వారంలో ఎన్నికలు జరగనున్నట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. అయితే ఆదిలాబాద్‌కు మాత్రం ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. ఈ క్రమంలో నిజామాబాద్‌కు ఉత్తమ్ కుమార్ రెడ్డి నియమితులయ్యారు. మల్కాజిగిరి – కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, చేవెళ్ల–దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కరీంనగర్–తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం–కొండా సురేఖ, మహబూబాబాద్ – పొన్నం ప్రభాకర్, మహబూబ్‌నగర్ – దామోదర రాజనరసింహ, జహీరాబాద్ – అజారుద్దీన్ మెదక్ – వివేక్ వెంకటస్వామి, నాగర్‌కర్నూల్ – వాకిటి శ్రీహరి, నల్గొండ – అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భువనగిరి – సీతక్క, వరంగల్ – పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పెద్దపల్లి – జూపల్లి కృష్ణారావులను నియమిచారు. తమ పరిధిలోని మున్సిపాలిటీల్లో గెలుపే లక్ష్యంగా వీరు కృషి చేయాల్సి ఉంటుంది.

## పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు



**హైదరాబాద్, జనవరి 19:** పేద ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. పీపీపీ పద్ధతిలో తులసి థెరప్యూటిక్స్‌తో కలిసి స్టెమ్ సెల్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేశారు. నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ మాట్లాడారు. అమెరికాకు చెందిన తులసి థెరప్యుటిక్స్ సహకారంతో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేసుకున్నామని వెల్లడించారు. ఒక పెద్ద వృక్షానికి విత్తనం ఎంత ముఖ్యమో.. మన శరీరానికి స్టెమ్ సెల్స్ అంతే ముఖ్యమని వివరించారు. స్టెమ్ సెల్స్ నుంచి కొత్త కణాలను, అవయవాలను తయారు చేయొచ్చని మంత్రి దామోదర్ రాజనర్సింహ వివరించారు. మన శరీరంలో ఏదైనా భాగం దెబ్బతిన్నప్పుడు భాగాన్ని రిపేర్ చేసే అద్భుతమైన శక్తి.. మూల కణాలకు ఉంటుందని వెల్లడించారు. మందులతో నయం కాని మొండి వ్యాధులను కూడా నయం చేయగలిగే శక్తి ఈ స్టెమ్ సెల్స్‌కు ఉందని తెలిపారు. క్యాన్సర్, రక్త సంబంధిత వ్యాధులు, తలసేమియా వంటి జబ్బులతో బాధపడేవారికి ఈ చికిత్స సంజీవని లాంటిదని చెప్పుకొచ్చారు. ఆయా వ్యాధుల వల్ల శరీరంలో దెబ్బతిన్న కణజాలాన్ని మళ్లీ కొత్తగా సృష్టించేందుకు ఈ చికిత్స ఉపయోగపడుతుందని వెల్లడించారు. ప్రస్తుతం స్టెమ్ సెల్ చికిత్స కొన్ని కార్పొరేట్ హాస్పిటల్స్‌లోనే అందుబాటులో ఉందని... అది కూడా లక్షల రూపాయల ఖర్చుతో కూడుకున్న పని అని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సామాన్యులకు కూడా అత్యాదునిక వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రస్తుతం ఈ ల్యాబ్‌లో స్టెమ్ సెల్స్‌పై లోతైన పరిశోధనలు జరుగుతాయని చెప్పుకొచ్చారు. పరిశోధనల ఫలితంగా, భవిష్యత్తులో నిమ్స్‌లోనే పేషెంట్లకు అతి తక్కువ ఖర్చుతో స్టెమ్ సెల్ థెరపీ అందించగలుగుతామని తెలిపారు. త్వరలోనే ఈ ల్యాబ్ రీసెర్చ్ ఫలాలు ప్రజలకు అందుతాయని మంత్రి పేర్కొన్నారు.

## సీఎం వ్యాఖ్యలపై మండిపడ్డ దాసోజు

### సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్

**హైదరాబాద్, జనవరి 19:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు అప్రజాస్వామికంగా ఉన్నాయని, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ఆయన ప్రసంగాలు సాగుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నోటికి హద్దులు లేకుండా మాట్లాడుతున్న ముఖ్యమంత్రిపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్‌ను కలిసి ముఖ్యమంత్రిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను వంద అడుగుల భూమిలోకి తొక్కిపెట్టాలని రేవంత్ రెడ్డి మాట్లాడటంపై శ్రవణ్ మండిపడ్డారు. తెలంగాణ సాధించిన నాయకుడిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం రాజకీయ దౌర్జన్యమని, ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ కోసం పుట్టిన బీఆర్ఎస్ పార్టీని కూల్చేస్తానని, బీఆర్ఎస్ దిమ్మెలను టీడీపి నాయకులు కూలగొట్టాలని రేవంత్ రెడ్డి పిలుపునివ్వడం ఇరు పార్టీల మధ్య గొడవలకు దారితీస్తోందని శ్రవణ్ ఆరోపించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కూడా ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడారని విమర్శించారు. ఎన్నికల హామీలు అమలు చేయలేక, ప్రజల దృష్టిని మళ్లించడానికే రేవంత్ రెడ్డి ఇటువంటి 'డైవర్షన్ పాలిటిక్స్' చేస్తున్నారని ఆరోపించారు. సికింద్రాబాద్ అస్థిత్వంపై ప్రశ్నించిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై కేసులు పెట్టినప్పుడు, మరి కేసీఆర్‌ను బొందపెడతామన్న ముఖ్యమంత్రిపై ఎందుకు కేసులు పెట్టరని శ్రవణ్ ప్రశ్నించారు. తలసానిపై ప్రయోగించిన అదే సెక్షన్లను రేవంత్ రెడ్డిపై కూడా వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి తీరుపై విమర్శలు చేస్తూ.. ఆయన శరీరం కాంగ్రెస్‌ది, కానీ ఆత్మ మాత్రం టీడీపీదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. 1200 మంది అమరుల బలిదానాలకు కారణమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, నేడు తెలంగాణ ఉద్యమకారులను అవమానించడం తగదని హెచ్చరించారు.

# చిన్న పత్రికలను ప్రభుత్వమే ఆదుకోవాలి

- గ్రామీణ సమస్యల పరిష్కారంలో చిన్న పత్రికలదే కీలక పాత్ర
- తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కల్లూరి సుందర్ డిమాండ్

## ప్రభుత్వ ప్రకటనలు, అక్రిడిటేషన్లు వెంటనే మంజూరు చేయాలి




**శేరిలింగంపల్లి, జనవరి 19 (మనసులో మాట):**

రాష్ట్రంలో చిన్న వార్తా పత్రికల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడటం తగదని, సంక్షోభంలో ఉన్న ఆయా పత్రికలను ప్రభుత్వమే ఆదుకోవాలని తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం (టీజేఎస్ఎస్) ఉపాధ్యక్షుడు కల్లూరి సుందర్ డిమాండ్ చేశారు. సోమవారం శేరిలింగంపల్లిలోని టీజేఎస్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

### సంక్షోభంలో చిన్న పత్రికలు

ప్రస్తుత తరుణంలో ప్రింట్ మీడియా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని సుందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు డిజిటల్ మీడియా నుంచి విపరీతమైన పోటీ, మరోవైపు పెరిగిన పేపర్ ధరలు, ప్రింటింగ్ ఖర్చుల కారణంగా చిన్న పత్రికల నిర్వహణ భారంగా మారిందన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వీటిని ప్రభుత్వమే ప్రత్యేక చొరవతో ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన నొక్కిచెప్పారు.

### గ్రామీణ గొంతుకలు చిన్న పత్రికలు

కేవలం వార్తా సాధనాలు మాత్రమే కావని, అవి స్థానిక సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో వారధిలా పనిచేస్తున్నాయని సుందర్ పేర్కొన్నారు. పెద్ద మీడియా దృష్టి సారించని గ్రామీణ సమస్యలను వెలుగులోకి తేవడం, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఇవి ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని గుర్తుచేశారు. అలాగే స్థానిక వ్యాపారాలకు తక్కువ ధరలో ప్రకటనలు అందిస్తూ ఆర్థిక వృద్ధికి తోడ్పడుతున్నాయని తెలిపారు. చిన్న పత్రికల మనుగడ కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సుందర్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా అర్హులైన చిన్న పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు మంజూరు చేయాలని, అలాగే జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు, ప్రెస్ క్లబ్ సభ్యత్వాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా, పెరిగిన పేపర్ ధరలు, ప్రింటింగ్ ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు ప్రత్యేక సహాయ నిధులు కేటాయించాలని, ప్రభుత్వం చిన్న పత్రికల పట్ల ఉన్న చిన్నచూపును వీడి వాటిని ప్రోత్సహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రమాదాల నివారణే లక్ష్యం.. భద్రతే ముఖ్యం

- రోడ్డు నిబంధనలపై విద్యార్థులకు అవగాహన
- చిత్రలేఖనం పోటీ విజేతలకు బహుమతుల ప్రదానం
- త్రివేణి పాఠశాలలో ఆర్సీపురం ట్రాఫిక్ పోలీసుల సదస్సు






**శేరిలింగంపల్లి, జనవరి 19 (మనసులో మాట):**

రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఆ ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తోందని ఆర్సీపురం ట్రాఫిక్ సీఐ విద్యాసాగర్ పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం శేరిలింగంపల్లిలోని త్రివేణి పాఠశాలలో ఆర్సీపురం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో 'రోడ్డు భద్రత'పై ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ విద్యాసాగర్, ఎస్సై రాంరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఐ విద్యాసాగర్, ఎస్సై రాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అతివేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ప్రమాదకరమైన ప్రవర్తనకు దూరంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించడం ద్వారానే విలువైన ప్రాణాలను కాపాడుకోగలమని విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత అంశంపై విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో 9వ తరగతి విద్యార్థులు పుర్భాషా జన, టి. శివాని, పి. వీరజ్ గౌడ్ విజేతలుగా నిలిచారు. వీరికి సీఐ విద్యాసాగర్, ఎస్సై రాంరెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెరిగి, వారు ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దబడతారని త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీఆర్ఓ సాయి నరసింహారావు, ఏసీఆర్ఓ నరేష్, ప్రిన్సిపాల్ అనితారావు, క్యాంపస్ ఇంఛార్జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రేటర్ ఉపాధ్యక్షుడిగా వాలే శెట్టి క్రాంతి

**రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నియామకం**

**నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు దినేష్ పాటిల్**

**సంఘం బలోపేతానికి కృషి చేస్తా: క్రాంతి**

**శేరిలింగంపల్లి, జనవరి 19 (మనసులో మాట):**

రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడిగా రామచంద్రాపురం పట్టణానికి చెందిన వాలే శెట్టి క్రాంతి నియమితులయ్యారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సంగమేశ్వర్, రాష్ట్ర అధ్యక్షుడు దినేష్ పాటిల్, ప్రధాన కార్యదర్శి రాజప్పలు క్రాంతికి ఈ నియామక పత్రాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మరియు క్రమశిక్షణ కమిటీ సభ్యులు శెట్టి శివకుమార్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాలే శెట్టి క్రాంతి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన సంఘం నాయకత్వానికి, సమాజ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమాజ అభివృద్ధికి, సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, అందరిని కలుపుకొని ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు.

# నిబంధనలు పాటించండి.. ప్రమాదాలను నివారించండి

**రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం**

**దద్గి జూనియర్ కళాశాలలో విద్యార్థులతో ప్రతిజ్ఞ**

**బిచ్కుంద ఎస్సై రాజు పిలుపు**




**జుక్కల్, జనవరి 19 (మనసులో మాట):**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని బిచ్కుంద ఎస్సై రాజు సూచించారు. సోమవారం కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని దద్గి చౌరస్తాలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'రోడ్డు భద్రతా' అంశంపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ.. నిర్లక్ష్యపు డ్రైవింగ్, నిబంధనల ఉల్లంఘన వల్లే ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని విద్యార్థులు, అధ్యాపకుల చేత ఆయన ప్రతిజ్ఞ చేయించారు. వ్యాసరచన పోటీలు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రత అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# మహిళా స్వశక్తి సంఘాలను బలోపేతం చేయడమే లక్ష్యం

**జగిత్యాలలో వడ్డీ లేని రుణాల పంపిణీ**

**ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి**

**గొల్లపెల్లి, జనవరి 19 (మనసులో మాట):**

మహిళా స్వశక్తి సంఘాలను మరింత బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన 'ఇందిరా మహిళా శక్తి సంబరాలు' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణ మహిళా స్వశక్తి సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలను అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. స్వశక్తి సంఘాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా స్వశక్తి సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా భవన నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

**మధ్యలోనే ఆగిన పనులు.. ఇబ్బందుల్లో మహిళా సంఘాలు**

**వెంటనే స్పందించాలి: ఎమ్మెల్యే, అధికారులకు విజ్ఞప్తి**

**పెద్దాపూర్‌లో బీఆర్ఎస్ నేత లక్ష్మీనరసయ్య డిమాండ్**



**జూలపల్లి, జనవరి 19 (మనసులో మాట):**

జూలపల్లి మండల కేంద్రం పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో అసంపూర్తిగా ఉన్న మహిళా భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని బీఆర్ఎస్ (దీ=చా) మండల ఎస్సీ (రాజ) సెల్ అధ్యక్షులు సంఖ్యల లక్ష్మీనరసయ్య కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామంలోని మహిళలు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళా సంఘాల బలోపేతం కోసం గ్రామానికి ఒక మహిళా భవనాన్ని మంజూరు చేశారని గుర్తుచేశారు. పెద్దాపూర్ గ్రామంలో దాదాపు 1000 మందికి పైగా మహిళలు స్వశక్తి సంఘాల్లో సభ్యులుగా ఉన్నారని, వారి కోసం గతంలో టెండర్ల ద్వారా దాదాపు రూ. 10 లక్షల నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారని తెలిపారు. అయితే ఆ పనులు ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నాయని, భవనం పూర్తికాక మహిళలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే (మీ=ూ), అధికారులు వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని కోరారు. మహిళా భవనాన్ని అందుబాటులోకి తెచ్చి పెద్దాపూర్ మహిళల సమస్యలను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఆరోగ్యమే మహాభాగ్యం.. జూలపల్లిలో యోగ శిక్షణ

శ్రీకృష్ణ అష్టాంగ యోగ తరగతుల ప్రారంభం

జ్యోతి ప్రజ్వలన చేసిన సర్పంచులు అనూష, వెంకటేశం

శిక్షణ ఇస్తున్న ఆచార్య కోటి కళింగ రాజు గురూజీ



**జూలపల్లి, జనవరి 19 (మనసులో మాట):**

మానసిక ప్రశాంతతకు, శారీరక ఆరోగ్యానికి యోగ ఎంతో దోహదపడుతుందని వక్తలు పేర్కొన్నారు. జూలపల్లి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం 'శ్రీకృష్ణ అష్టాంగ యోగ' శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. పూజ్యశ్రీ ఆచార్య కోటి కళింగ రాజు గురూజీ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కొనసాగుతోంది. జ్యోతి ప్రజ్వలన ఈ కార్యక్రమానికి జూలపల్లి గ్రామ సర్పంచ్ పాటకుల అనూష, అబ్బాపూర్ గ్రామ సర్పంచ్ దండే వెంకటేశం ముఖ్య అతిథులుగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం గురూజీ ఆధ్వర్యంలో యోగ ఆసనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అమరగాని ప్రదీప్ కుమార్, ఎలిగేటి శ్రీనివాస్, కనపర్తి రాజేందర్, గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

నూతన పంచాయతీ భవన నిర్మాణంపై ప్రత్యేక దృష్టి

వార్డుల్లో పరిశుభ్రత తప్పనిసరి

బాలరాజ్‌పల్లి పాలకవర్గ సమావేశంలో నిర్ణయం



**జూలపల్లి, జనవరి 19 (మనసులో మాట):**

గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పాలకవర్గ సభ్యులు నిర్ణయించారు. జూలపల్లి మండలం బాలరాజ్‌పల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గ సాధారణ సమావేశం ఆదివారం జరిగింది. గ్రామ సర్పంచ్ కుంటూరి అంజమ్మ లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామాభివృద్ధిపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణాన్ని వేగవంతం చేసి, పూర్తి చేయించాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే గ్రామంలోని ప్రతి వార్డులోనూ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, పారిశుధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలని పాలకవర్గం తీర్మానించింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోరుకంటి హరికిషన్, పాలకవర్గ సభ్యులు నల్లిగంటి సతీష్, పోలగాని వజ్రమ్మ మల్లయ్య, రేచావేని శ్రీనివాస్, రేచావేని లక్ష్మి మల్లేష్, తోట విజయ శంకర్, కొట్టే సుచరిత సంజీవ్, గసికంటి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

గికూరు శారద కుటుంబానికి అండగా నిలిచిన బీజేపీ నేత

రూ. 5 వేలు అందజేసిన ఎర్రోళ్ల శ్రీకాంత్

వడుకాపూర్ గ్రామంలో పరామర్శ



**జూలపల్లి, జనవరి 19 (మనసులో మాట):**

జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామానికి చెందిన గికూరు శారద ఇటీవల ప్రమాదంలో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్ ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. శారద చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారికి మనోధైర్యాన్ని కల్పిస్తూ, తన వంతు సాయంగా రూ. 5,000 (ఐదు వేలు) తక్షణ ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే మానవత్వమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు కనకట్ల స్వామి, వార్డు సభ్యులు వేల్పుల లింగయ్య, మాజీ ఉప సర్పంచ్ రేచవేణి సతీష్, మాజీ ఎంపీటీసీ ఎర్రోళ్ల రాములు, జెట్టి సంపత్, గీకురి చంద్రయ్య, రెవెల్లి సమ్మయ్య, ఇంజపురి సోనీ, రంగు తిరుపతి, పాలకుర్తి సంపత్, కనకట్ల అజయ్, దాడి శ్రీనాథ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శవంతమైన పాలన అందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 5 రోజుల పాటు నూతన సర్పంచ్ లకు శిక్షణ కార్యక్రమం



**పెద్దపల్లి - మనసులో మాట**

నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు గ్రామాలలో ఆదర్శవంతమైన పరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం పెద్ద కాల్వలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన నూతన సర్పంచ్ లకు, వార్డు సభ్యులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, పరిపాలన అంశంలో రాజకీయాలను దూరంగా ఉంచుతూ రాబోయే 5 సంవత్సరాల పాటు పని చేయాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ పాలనలో వచ్చిన మార్పులను సర్పంచ్ లు అర్థం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీ లకు చేరుతాయని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులు, పన్నుల వసూలు, ఇతర ఆదాయ మార్గాలు, బడ్జెట్ రూప కల్పన, పంచాయతీలో పాలన వ్యవహారాలు, పారిశుధ్య నిర్వహణ, గ్రీన్ బడ్జెట్ తదితర అంశాల సంబంధించి 5 రోజులపాటు సర్పంచ్ లకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం లో వచ్చిన మార్పులను కూడా సర్పంచ్ లు గమనించాలని, వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటూ పంచాయతీ అభివృద్ధికి నిధులు ఎలా సమకూర్చుకోవాలి, గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, గ్రామంలో నూతన నిర్మాణాలకు, లే ఔట్ లకు అనుమతుల మంజూరుకు పాటించాల్సిన నియమ నిబంధనలు వంటి అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వివిధ కేటగిరీలలో మంచి ప్రతిభ కనబరిచే గ్రామాలకు ప్రోత్సాహకాలు అందిస్తుందని, సదరు నిధులు మన గ్రామాలకు వచ్చే విధంగా అవసరమైన మార్పులు తీసుకుని వచ్చేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలు తప్పనిసరిగా ఎంబీ రికార్డులలో నమోదు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి పరిపాలనకు సంబంధించిన వ్యవహారాలు, బిల్లుల నమోదు, చెల్లింపుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ నమోదు చేయడం పై అవగాహన పెంచుకొని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితి అధికారి వీర బుచ్చయ్య, జడ్పీ సీఈవో నరేందర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పైరవీలు వద్దు.. నేరుగా వచ్చి కలవండి



- చట్టపరంగా ప్రతి ఒక్కరికీ న్యాయం అందిస్తాం
- ప్రజల కోసమే పోలీస్ వ్యవస్థ: ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు
- ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ.. అధికారులకు తక్షణ ఆదేశాలు

**మెదక్, (మనసులో మాట):**

పోలీస్ వ్యవస్థ పనిచేసేది ముమ్మాటికీ ప్రజల కోసమేనని, బాధితులు తమ సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి పైరవీలు ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించవచ్చని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు సూచించారు. మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని మారుమూల గ్రామాల నుంచి వచ్చిన పలువురు బాధితులు తమ సమస్యలు, భూ వివాదాలు, ఇతర ఇబ్బందులను ఎస్పీకి నేరుగా వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను ఓపికగా ఆలకించారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, సమస్య పరిష్కారం నిమిత్తం సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లకు తగు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని కేసుల విషయంలో ఎస్పీ అక్కడికక్కడే సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్‌లో మాట్లాడి, బాధితుల సమస్యలపై తక్షణమే స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ.. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమయ్యాయని, దీంతో సామాన్యుల్లో పోలీస్ శాఖ పనితీరుపై నమ్మకం, విశ్వాసం మరింత పెరుగుతోందని ఎస్పీ సంతోషం వ్యక్తం చేశారు.

# పని చేసినా పైసలు రాలే.. డైనింగ్ హాలుకు తాళం!

- మూడేళ్లుగా బిల్లులు పెండింగ్.. ఆవేదనలో గుత్తేదారు
- మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థుల పాట్లు
- కొల్చారం మండలం చిన్నఘనాపూర్ పాఠశాలలో ఘటన



**కొల్చారం, జనవరి 19 (మనసులో మాట):**

ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు చేసినా బిల్లులు రావడం లేదని ఆవేదన చెందుతూ ఓ గుత్తేదారు పాఠశాల డైనింగ్ హాలుకు తాళం వేసిన ఘటన కొల్చారం మండల పరిధిలోని చిన్నఘనాపూర్‌లో చోటుచేసుకుంది. గుత్తేదారు నిరసనతో సోమవారం మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. 'మన ఊరు - మన బడి' కార్యక్రమంలో భాగంగా చిన్నఘనాపూర్ ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టానని గుత్తేదారు మంగలి శంకర్ తెలిపారు. పనులు పూర్తయి మూడు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ప్రభుత్వం నుంచి పైసా విదిల్చలేదని వాపోయారు. ఇంట్లో ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి దాదాపు రూ. 10 లక్షలు ఖర్చు చేసి నిర్మాణం పూర్తి చేశానని, ఇప్పుడు అప్పులు తీర్చలేక సతమతమవుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లుల కోసం కలెక్టర్ కార్యాలయంతో పాటు అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ఫలితం లేకపోవడంతోనే, గత్యంతరం లేక నిరసనగా డైనింగ్ హాలుకు తాళం వేశానని శంకర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే పెండింగ్ నిధులు మంజూరు చేసి తనను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# పశువుల గర్భకోశ వ్యాధుల నివారణే లక్ష్యం

సకాలంలో చూడి కట్టేలా చికిత్సలు చేయించుకోవాలి

కృత్రిమ గర్భధారణతో మేలుజాతి దూడలు

జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య సూచన



**కొల్చారం, జనవరి 19 (మనసులో మాట):**

పాడి పశువుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా తుక్కాపూర్ గ్రామంలో సోమవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ప్రత్యేక గర్భకోశ వ్యాధి నివారణ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, జిల్లా పశువైద్యాధికారి (డీహెచ్‌ఓ) డాక్టర్ వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ.. పశువులకు వచ్చే సీజన్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధులు సోకకుండా ముందుగానే టీకాలు వేయించుకోవాలని సూచించారు. ప్రధానంగా పాడి పశువుల్లో గర్భకోశ వ్యాధుల నివారణ చికిత్సలు చేయించుకోవడం ద్వారా అవి సకాలంలో చూడి కట్టే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎద లక్షణాలను గుర్తించి గోపాలమిత్రల ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవాలని, దీనివల్ల మేలు జాతి దూడలు జన్మిస్తాయని రైతులకు వివరించారు. ఈ శిబిరంలో రంగంపేట పశువైద్యాధికారి డాక్టర్ ప్రియాంక పశువులను క్షుణ్ణంగా పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. లేగ దూడలకు నట్టల నివారణ మందులు తాగించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గోపాలమిత్ర సూపర్ వైజర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, గోపాలమిత్రులు మానయ్య, శ్రీకాంత్, ప్రవీణ్, విజయ్ కుమార్, సిబ్బంది నరేష్, ఉపసర్పంచ్ ఆర్య రవీందర్, గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విధానాలపై కన్నెర్ర

- కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలి
- విద్యుత్ సవరణ బిల్లు, లేబర్ కోడ్లతో సామాన్యుడికి శాపం
- పెద్దపల్లి కలెక్టరేట్ ముందు సీఐటీయూ, ప్రజా సంఘాల భారీ ధర్నా



**పెద్దపల్లి, జనవరి 19 (మనసులో మాట):**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే విడనాడాలని సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఆదివారం పెద్దపల్లిలో భారీ ఆందోళన చేపట్టారు. స్థానిక రైస్ మిల్లుల నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం, కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పత్తి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేంద్రంపై నిప్పులు చెరిగారు. కేంద్రం తీసుకువస్తున్న 'విద్యుత్ సవరణ బిల్లు–2025' పేరుతో డిస్కమ్‌లను ప్రైవేటు పరం చేసి, రైతులకు అందుతున్న ఉచిత విద్యుత్‌కు, గృహజ్యోతి లబ్ధిదారులకు, సబ్సిడీ పొందుతున్న సామాన్యులకు తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. అలాగే కార్మికులను యజమానుల దయాదాక్షిణ్యాలపై బతికే బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్లను అమలు చేస్తూ నోటిఫికేషన్ ఇవ్వడం దుర్మార్గమన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి గ్రామీణ పేదల పొట్ట కొడుతున్నారని, విత్తన చట్టం పేరుతో రైతుల ఉసురు పోసుకుంటున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించి సామాజిక భద్రతను దెబ్బతీశారని, అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు విదేశీ కంపెనీలకు అనుమతిచ్చి దేశ ప్రజల రక్షణను గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. ఈ విధానాల వల్ల దేశ ఆర్థిక సార్వభౌమత్వం, అభివృద్ధి కుంటుపడతాయని హెచ్చరించారు. కేంద్రం తన ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడకపోతే, రానున్న రోజుల్లో గ్రామ, వార్డు స్థాయిల్లో కార్మికులను, రైతులను, కూలీలను చైతన్యవంతం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మంద రాజేందర్, రైతు సంఘం నాయకులు దుర్గయ్య, సీఐటీయూ నాయకులు ఎన్. భిక్షపతి, మెండే శ్రీనివాస్, డి. కొమరయ్య, జి. జ్యోతి, సిపెల్లి రవీందర్, ఎండీ కాజా, ఎస్. వెంకటస్వామి, ఎన్. నరసయ్య, ఎండీ యాకూబ్, గట్టయ్య, రాజమౌళి, రాజేశ్వర్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# జుక్కల్ కాంగ్రెస్‌లో భారీ చేరికలు.. బీజేపీకి బిగ్ షాక్

- హస్తం గూటికి బీజేపీ సీనియర్ నేత కృష్ణ పటేల్ రౌత్‌వార్
- అభివృద్ధిని చూసే పార్టీ మారామన్న నేతలు
- గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం: ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

**జుక్కల్, జనవరి 19 (మనసులో మాట):**

జుక్కల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అపూర్వ ఆదరణ లభిస్తోంది. ప్రతిపక్ష పార్టీల నుంచి ముఖ్య నాయకులు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారు. తాజాగా మద్నూర్ మండలంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన సీనియర్ నాయకుడు కృష్ణ పటేల్ రౌత్‌వార్, తన భారీ అనుచర గణంతో కలిసి బీజేపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ పరిణామం స్థానిక రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కృష్ణ పటేల్ రౌత్‌వార్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతనంగా చేరిన నాయకులు మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ చర్యలకు ఆకర్షితులయ్యే తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకత్వంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మద్నూర్ మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందిన సర్పంచులను ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు, డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. గ్రామాల రూపురేఖలు మార్చే శక్తి సర్పంచుల చేతుల్లోనే ఉందని, ప్రజాప్రతినిధులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఉపసర్పంచులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 'వీబీజీ రాంజీ' పథకాన్ని రద్దు చేయాలి

- కార్పొరేట్ల కోసమే లేబర్ కోడ్లు.. కార్మికులకు భద్రత శూన్యం
- రాత్రి పూట మహిళల డ్యూటీలు, 12 గంటల పని విధానం దుర్మార్గం
- గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తాలో సీఐటీయూ నిరసన




**గజ్వేల్, జనవరి 19 (మనసులో మాట):**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై సీఐటీయూ భగ్గుమంది. ప్రజల ఉపాధిని దెబ్బతీసే లేబర్ కోడ్లు, విద్యుత్ సవరణ చట్టం, 'వీబీజీ రాంజీ' పథకాన్ని వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ మోదీ ప్రభుత్వం కార్మికులు ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో కార్పొరేట్లకు కొమ్ముకాసే 4 లేబర్ కోడ్లను (వేతనాలు, పారిశ్రామిక సంబంధాలు, వృత్తిపరమైన భద్రత, సాంఘిక భద్రత) తీసుకువచ్చిందని మండిపడ్డారు. పరిశ్రమ, కార్మికుడు అనే నిర్వచనాలనే మార్చేశారని, 50 మంది వరకు కాంట్రాక్ట్ కార్మికులు ఉన్న పరిశ్రమకు లైసెన్స్ అవసరం లేదనడం దారుణమన్నారు. గతంలో కార్మికుల భద్రత యజమాని బాధ్యతగా ఉండేదని, కొత్త చట్టాల ప్రకారం అది కాంట్రాక్టర్ల బాధ్యతగా మారుస్తూ యాజమాన్యాలకు విముక్తి కల్పించారని ఆరోపించారు. మహిళలకు రాత్రి షిఫ్టులు పరిశ్రమల్లో ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేడని, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, కాలుష్య నియంత్రణ మండలి తనిఖీలను తొలగించి కార్మికుల ప్రాణాలను గాలికి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పనివేళలను 12 గంటలకు పెంచడం, మహిళలు సైతం రాత్రిపూట పనిచేసేలా చట్టాలను సవరించడం శ్రమ దోపిడీకి నిదర్శనమని ధ్వజమెత్తారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలను అరికట్టి, కరవు కాలంలో ఆదుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. పదేళ్లుగా నిధులు తగ్గిస్తూ, సుమారు పది లక్షల మందిని పనికి దూరం చేశారని తెలిపారు. ఉపాధి హామీ స్థానంలో 'వీబీజీ రాంజీ' పథకాన్ని తెచ్చి అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే విద్యుత్ సవరణ చట్టంతో భవిష్యత్తులో కరెంట్ బిల్లులను మొబైల్ రీచార్జ్‌లా ముందుగానే కట్టుకోవాల్సిన దుస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ విధానాలపై కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రంగారెడ్డి, కుమార్, యాదగిరి, స్వామి, ప్రవీణ్, రాజు, రమేశ్, నరసింహులు, చంద్రం, కనుకయ్య, అభి పాల్గొన్నారు.

# సిద్ధిరామేశ్వరుని ఉత్సవాలకు రండి..

**మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డికి ఆహ్వానం**

**వాడిలో 30న శ్రీ పార్వతీ సిద్ధిరామేశ్వర స్వామి ఆలయ దశమ వార్షికోత్సవం**

**ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు**



**మెదక్, జనవరి 19 (మనసులో మాట):**

మండల పరిధిలోని వాడి గ్రామంలో కొలువైన శ్రీ పార్వతీ సిద్ధిరామేశ్వర స్వామి వారి ఆలయ దశమ (10వ) వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాల్సిందిగా కోరుతూ మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు. సోమవారం హైదరాబాద్‌లోని కొంపల్లిలో ఉన్న ఆమె నివాసంలో ఆలయ కమిటీ చైర్మన్ సంజీవరెడ్డి, ఇతర సభ్యులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఈ నెల 30వ తేదీ శుక్రవారం నాడు గ్రామంలో స్వామివారి వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని, ఈ క్రతువులో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆమెను కోరారు. దీనికి పద్మా దేవేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ భక్త బృందం సభ్యులు మల్లయ్య, నర్సింలు, రాజులు, మహేందర్, దుర్గయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీనివాసుని కళ్యాణం

**మాఘ అమావాస్య వేళ.. పల్లెపహాడ్‌లో ఆధ్యాత్మిక శోభ**

**గోవింద నామస్మరణతో మార్మోగిన ఆర్అండ్ఆర్ కాలనీ**

**వైభవంగా వేంకటేశ్వర స్వామి ఉత్సవాలు, అన్నదానం**



**గజ్వేల్, జనవరి 19 (మనసులో మాట):**

సిద్దిపేట జిల్లా గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు, ఆర్అండ్ఆర్ కాలనీ (పల్లెపహాడ్)లో ఆదివారం రాత్రి ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. మాఘ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామస్థుల ఆధ్వర్యంలో శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఏటా నిర్వహించే ఈ వేడుకకు ఈసారి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కళ్యాణానికి ముందు ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి చక్రపాణి నేతృత్వంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను గ్రామ వీధుల్లో వైభవంగా ఊరేగించారు. అనంతరం వేంకటేశ్వర సుదర్శన మూలమంత్ర ఆవాహనం, పూర్ణాహుతి క్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలంకరించిన వేదికపై కొలువైన ఆదిదంపతులకు వేదమంత్రాల నడుమ పంచామృతాలతో అభిషేకం చేశారు. మంగళ వాయిద్యాలు, భక్తుల జయజయ ధ్వనాల నడుమ వైష్ణవ సాంప్రదాయ పద్ధతిలో కళ్యాణ ఘట్టం కనుల పండువగా జరిగింది. వేద పండితులు మంగళగిరి అనంత కృష్ణ, మంగళగిరి కొండల్, తిరునగరి సత్యనారాయణ, లింబాద్రిల వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీవారి కళ్యాణాన్ని కమనీయంగా జరిపించారు. స్వామి వారి కళ్యాణ దృశ్యాలు భక్తులకు కనువిందు చేశాయి. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు తీర్థప్రసాద వితరణతో పాటు, గ్రామస్తుల సహకారంతో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# బిచ్కుంద పీఠంపై కాషాయ జెండా ఎగరాలి

**ఎవరితోనూ పొత్తుల్లేవు.. ఒంటరిగానే బరిలోకి**

**12 వార్డుల్లోనూ గట్టి పోటీ ఇస్తాం**

**బీజేపీ మండల అధ్యక్షుడు శేట్‌పల్లి విష్ణు పిలుపు**



**బిచ్కుంద, జనవరి 19 (మనసులో మాట):**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిచ్కుంద మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా బీజేపీ శ్రేణులు పనిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు శేట్‌పల్లి విష్ణు పిలుపునిచ్చారు. ఎన్నికల సన్నద్ధతలో భాగంగా సోమవారం బిచ్కుందలో పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త సమన్వయంతో, అంకితభావంతో పనిచేసి పార్టీని విజయపథంలో నడిపించాలని కోరారు. చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవడమే ఏకైక లక్ష్యంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువ కావాలని, పార్టీ సిద్ధాంతాలను గడపగడపకూ తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అన్ని వార్డుల్లో పోటీ బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 12 వార్డుల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు బరిలో ఉంటారని విష్ణు స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో ఇతర ఏ పార్టీతోనూ పొత్తులు ఉండవని, ఒంటరిగానే పోటీ చేసి గట్టి పోటీ ఇస్తామని ఆయన తేల్చిచెప్పారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట

- పెద్దపల్లిలో రూ. 1.03 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ
- గత ప్రభుత్వం మహిళా సంఘాలను నిర్వీర్యం చేసింది
- బతుకమ్మ పేరిట నాసిరకం చీరలిచ్చి అవమానించారు
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు




**పెద్దపల్లి, జనవరి 19 (మనసులో మాట):**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు పెద్దపీట వేస్తోందని, వారి ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. సోమవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన 'ఇందిరా మహిళా శక్తి సంబరాల'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ. 1,03,67,848 (ఒక కోటి మూడు లక్షల అరవై ఏడు వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది) విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ.. పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 490 సంఘాలకు ఈ వడ్డీ లేని రుణాలను అందజేశామన్నారు. అలాగే 2024-26 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి 315 సంఘాలకు రూ. 49.21 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు, 150 సంఘాలకు రూ. 9.52 కోట్ల స్త్రీనిధి రుణాలు ఇప్పించామని వివరించారు. కొత్తగా 36 మహిళా సంఘాలను ఏర్పాటు చేశామని, ప్రమాద, రుణ బీమా కింద రూ. 34.65 లక్షలు అందజేశామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద క్యాటరింగ్, డైరీ, సూపర్ మార్కెట్, ఫ్యాన్సీ స్టోర్ వంటి ఉపాధి మార్గాల కోసం 124 మంది సభ్యులకు రూ. 4.09 కోట్ల రుణాలు మంజూరు చేశామన్నారు. పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటీలు కలిపి నియోజకవర్గంలో దాదాపు రూ. 1.61 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2018-23 మధ్య కాలంలో మహిళా సంఘాలకు ఇవ్వాల్సిన దాదాపు రూ. 3,100 కోట్ల వడ్డీ లేని రుణాలను ఇవ్వకుండా సంఘాలను నిర్వీర్యం చేసిందని ఎమ్మెల్యే మండిపడ్డారు. గతంలో రాహుల్ గాంధీ శంషాబాద్‌లో మహిళలతో సమావేశమై నిరసన వ్యక్తం చేస్తేనే అప్పుడు నిధులు విదిల్చారని గుర్తుచేశారు. బతుకమ్మ పండుగ పేరిట నాసిరకం చీరలిచ్చి మహిళలను గత ప్రభుత్వం అవమానించిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 10 లక్షల ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఏ పథకం ఇచ్చినా మహిళల పేరు మీదనే ఇస్తూ వారికి సమాన న్యాయం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఇతర మున్సిపల్ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు పెద్దపీట



- మెదక్‌లో 346 సంఘాలకు రూ. 90.24 లక్షల వడ్డీ లేని రుణాలు
- రామాయంపేటలో రూ. 200 కోట్లతో 'యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్'
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**మెదక్, జనవరి 19 (మనసులో మాట):**

మహిళల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మహిళా సాధికారత విషయంలో రాజీపడేది లేదని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. సోమవారం మెదక్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, మహిళలకు చెక్కులతో పాటు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణ పరిధిలోని 346 సంఘాలకు గాను రూ. 90,24,810 (తొంభై లక్షల ఇరవై నాలుగు వేల ఎనిమిది వందల పది రూపాయలు) విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 854 సంఘాలకు సుమారు రూ. 3.94 కోట్ల వడ్డీ డబ్బులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. కుటుంబానికి మహిళే వెన్నెముక అని, వారు ఆర్థికంగా బలపడితేనే ఇల్లు అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ నిధులను చిన్న వ్యాపారాలకు, పిల్లల భవిష్యత్తుకు పెట్టుబడిగా మలచుకొని, ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని ఆకాంక్షించారు. మెదక్ నియోజకవర్గానికి రూ. 120 కోట్ల నిధులు తీసుకొచ్చామని ఎమ్మెల్యే తెలిపారు. విద్యాభివృద్ధిలో భాగంగా రామాయంపేటలో రూ. 200 కోట్లు వెచ్చించి 'యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్' నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటించారు. రుణాలు సకాలంలో చెల్లించి, భవిష్యత్తులో మరిన్ని నిధులు పొందాలని సూచించారు. అనంతరం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 11 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 5 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. పేదల వైద్యం కోసం ప్రభుత్వం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మెప్మా పీడీ హన్మంత్ రెడ్డి, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ సునీత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్, కాంగ్రెస్ నాయకులు తోడుపునూరి శివ రామకృష్ణ, దుర్గాప్రసాద్, బొద్దుల కృష్ణ లింగం, వసంత్ రాజ్, గోదల సాయి, నిఖిల్, అంజాద్, దయా సాగర్, ఉమర్, పోచేందర్, జ్యోతి, గోదల కృష్ణ, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేంద్రం తీరు.. కాకులను కొట్టి గద్దలకు వేసినట్లుంది

- కార్పొరేట్ల కోసమే చట్టాల మార్పు: సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు
- 'వీబీజీ రాంజీ' పేరుతో ఉపాధి హామీకి ఎసరు
- ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు పిలుపు
- మెదక్‌లో ఘనంగా కార్మిక, కర్షక మైత్రి సభ



**మెదక్, జనవరి 19 (మనసులో మాట):**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు 'కాకులను కొట్టి గద్దలకు వేసిన చందంగా' ఉన్నాయని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశంలో కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆదివారం మెదక్‌లోని పోస్ట్ ఆఫీస్ వద్ద సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో 'కార్మిక, కర్షక మైత్రి బహిరంగ సభ'ను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన చుక్క రాములు కేంద్రం తీరుపై నిప్పులు చెరిగారు. 1982 జనవరి 19న కార్మిక, కర్షక ఐక్యతపై పోరాటానికి పిలుపునివ్వగా పోలీసుల కాల్పుల్లో రైతులు మరణించారని, నాటి త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఏటా ఈ రోజున 'మైత్రి ఐక్యత దినం' జరుపుకుంటున్నామని తెలిపారు. బ్రిటిష్ పాలన కంటే మోదీ పాలన నిరంకుశంగా సాగుతోందని మండిపడ్డారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి, యజమానులకు కొమ్ముకాసే 4 లేబర్ కోడ్లను తెచ్చారని ఆరోపించారు. వీటివల్ల కార్మికులు సంఘాలు పెట్టుకునే హక్కును కోల్పోతారని, కనీస వేతనాల ఊసే ఉండదని అన్నారు. స్కీం వర్కర్లకు, అసంఘటిత రంగ కార్మికులకు, లేబర్ వెల్ఫేర్ బోర్డులకు ఈ కోడ్లలో స్థానం లేదని, కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర జరుగుతోందని విమర్శించారు. గ్రామీణ పేదలకు ఆదరువుగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ, దాని పేరును 'వీబీజీ రాంజీ' పథకంగా మార్చడం దారుణమన్నారు. గతంలో కేంద్రం 90 శాతం నిధులు ఇస్తే, ఇప్పుడు దానిని 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై భారం మోపుతోందని తెలిపారు. వర్షాకాలంలో 60 రోజులు పనులు చేయకూడదనే నిబంధన పెట్టి కూలీల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విత్తన సవరణ బిల్లుతో కార్పొరేట్లు నిర్ణయించిన ధరకే రైతులు విత్తనాలు కొనాల్సి వస్తుందని, విద్యుత్ సవరణ బిల్లు అమలైతే డిజిటల్ మీటర్లు వచ్చి ఉచిత విద్యుత్ మాయమవుతుందని హెచ్చరించారు. 2025 నవంబర్, డిసెంబర్ నెలల్లో కేంద్రం తీసుకున్న నిర్ణయాలన్నీ ప్రజా వ్యతిరేకమైనవేనని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న కార్మిక వర్గం తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో రైతులు, వ్యవసాయ కూలీలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సభకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం అధ్యక్షత వహించగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే. మల్లేశం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాగయ్య, సీఐటీయూ నాయకులు గౌరయ్య, నాగేందర్ రెడ్డి, సంతోష్, నాగరాజు, బస్వరాజు, పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధి మా బాధ్యత.. మౌలిక వసతులు కల్పిస్తాం

- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం
- బొంకూర్ సర్పంచ్ ములకల శిరీష శ్రీనివాస్ హామీ
- గ్రామసభలో అభివృద్ధి పనులపై చర్చ

**గొల్లపెల్లి, జనవరి 19 (మనసులో మాట):**

గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని బొంకూర్ గ్రామ సర్పంచ్ ములకల శిరీష శ్రీనివాస్ హామీ ఇచ్చారు. జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం బొంకూర్ గ్రామంలో ఆమె అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలపై ప్రజలతో చర్చించారు. గ్రామాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసి, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలపై అవగాహన పెంచుకోవాలి

- ప్రమాదాల నివారణకు నియమాలు పాటించడం తప్పనిసరి
- మద్నూర్ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, ముగ్గుల పోటీలు
- ఎస్సై మోహన్ రెడ్డి సూచన




**జుక్కల్, జనవరి 19 (మనసులో మాట):**

రోడ్డు ప్రమాదాల నివారణకు విద్యార్థులు రోడ్డు భద్రత నియమ నిబంధనల గురించి తప్పకుండా తెలుసుకోవాలని, వాటిని పాటించాలని ఎస్సై మోహన్ రెడ్డి సూచించారు. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 'రోడ్డు భద్రత'పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రత అనే అంశంపై వ్యాసరచన, రంగవల్లుల (ముగ్గుల) పోటీలు నిర్వహించారు. అనంతరం ఎస్సై మోహన్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం) రాజేందర్, కానిస్టేబుల్ విఠల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణే లక్ష్యం.. 'బ్లాక్ స్పాట్స్' పరిశీలన

- పెద్దపల్లిలో అధికారుల విస్తృత తనిఖీలు
- 'అరైవ్ - అలైవ్'లో భాగంగా ప్రత్యేక చర్యలు
- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్



**పెద్దపల్లి, జనవరి 19 (మనసులో మాట):**

ప్రతి ఒక్కరూ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలన్నదే ప్రధాన ఉద్దేశమని, అందుకోసమే రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించామని అధికారులు తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు 'అరైవ్ - అలైవ్' (సురక్షితంగా చేరుకోండి - జీవించండి) కార్యక్రమంలో భాగంగా ఆదివారం పెద్దపల్లిలో పలు ప్రమాదకర ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) పరిశీలించారు. పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వంశీ, హెచ్‌కేఆర్ (హైవే) అథారిటీ సిబ్బందితో కలిసి పట్టణంలోని ప్రధాన కూడళ్లను సందర్శించారు. ముఖ్యంగా పెద్దపల్లి, అప్పన్నపేట, గొల్లపల్లి ఎక్స్ రోడ్, పెద్దపల్లి బస్టాండ్ ప్రాంతాల్లో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి పరిశీలించారు. గతంలో జరిగిన ప్రమాదాలకు గల కారణాలను క్షేత్రస్థాయిలో విశ్లేషించారు. భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రమాదాల నివారణకు ఆయా ప్రాంతాల్లో వెంటనే రోడ్డు మార్కింగ్‌లు, సూచిక బోర్డులు (సైన్ బోర్డులు), వేగ నియంత్రణలు (స్పీడ్ బ్రేకర్లు), లైటింగ్ వంటి భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వాహనదారులు రోడ్డు భద్రత పట్ల అప్రమత్తంగా ఉండి, ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# లండన్‌కు వెళ్లిపోయిన కోహ్లీ



మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియాకు ఘోర పరాజయం ఎదురవ్వడంతో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ లండన్‌కు వెళ్లిపోయాడు. సోమవారం ఉదయమే ముంబై ఎయిర్‌పోర్ట్‌లో లండన్ లట్ ఎక్కాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఆదివారం ఇండోర్ వేదికగా మూడో వన్డేలో న్యూజిలాండ్ 41 పరుగుల తేడాతో భారత్‌ను చిత్తు చేసిన సంగతి తెలిసిందే. న్యూజిలాండ్ విధించిన 338 పరుగుల లక్ష్యఛేధనలో భారత్ 296 పరుగులకు ఆలౌటైంది. విరాట్ కోహ్లీ(108 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 124) సెంచరీతో ఒంటరి పోరాటం చేసినా ..నితీష్ కుమార్ రెడ్డి(57 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53), హర్షిత్ రాణా(43 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 52) హాఫ్ సెంచరీలతో రాణించినా ఫలితం లేకపోయింది. ఈ పరాజయంతో మూడు వన్డేల సిరీస్‌ను టీమిండియా 1-2తో న్యూజిలాండ్‌కు కోల్పోయింది. భారత గడ్డపై న్యూజిలాండ్ వన్డే సిరీస్ గెలవడం ఇదే తొలిసారి. మరో ఐదు నెలల వరకు టీమిండియాకు వన్డే మ్యాచ్‌లు లేకపోవడంతో విరాట్ కోహ్లీ లండన్‌కు వెళ్లిపోయాడు. విరాట్ కోహ్లీ తన ఫ్యామిలీతో లండన్‌లో కాపురం పెట్టిన సంగతి తెలిసిందే. తన ఇద్దరు పిల్లలు వామిక, అకాయ్‌లకు సెలెబ్రిటీ హోదా ఉండకూడదని, మీడియాకు దూరంగా ఉంచాలనే కారణాలతో విరాట్ కోహ్లీ-అనుష్క శర్మలు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన కోహ్లీ.. కేవలం వన్డే ఫార్మాట్‌లోనే కొనసాగుతున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో తొలి రెండు వన్డేల్లో డకౌట్ అయిన కోహ్లీ.. మూడో వన్డేలో హాఫ్ సెంచరీతో చెలరేగాడు. అక్కడి నుంచి తన ఫామ్‌ను కొనసాగిస్తూ పాత కోహ్లీలా చెలరేగుతున్నాడు. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో రెండు సెంచరీలతో పాటు హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. తాజాగా న్యూజిలాండ్‌తో ముగిసిన సిరీస్‌లో తొలి వన్డేలో 93 పరుగులు.. ఆఖరి మ్యాచ్‌లో 124 పరుగులతో రాణించాడు. టీమిండియాకు మరో ఐదు నెలల పాటు వన్డే మ్యాచ్‌లు లేవు. ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా జూలై 14న బర్మింగ్ హామ్ వేదికగా భారత్ తొలి వన్డే ఆడనుంది. ప్రస్తుతం టీమిండియా ఫోకస్ అంతా ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ మీదే ఉంది. అలాగే జనవరి 21 నుంచి న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్ ఆడనుంది. ప్రపంచకప్ ముగిసిన వెంటనే మార్చి 26న ఐపీఎల్ 2026 ప్రారంభం కానుంది.

# రోహిత్ శర్మ వన్డే కెరీర్‌కు ఎండ్ కార్డ్ పడినట్లేనా?




న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో భారత మాజీ కెప్టెన్, స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ ఘోరంగా విఫలమవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మూడు మ్యాచ్‌ల్లో కలిపి కేవలం 61 పరుగులు మాత్రమే చేయడంతో, 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆయన స్థానంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. టీ20, టెస్ట్ క్రికెట్‌కు ఇప్పటికే వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ, ప్రస్తుతం కేవలం వన్డే ఫార్మాట్‌పైనే దృష్టి పెట్టారు. అయితే, తాజా సిరీస్‌లో ఆయన ప్రదర్శన నిరాశపరచడం అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది. కోచ్ గంభీర్ ఎప్పుడూ కుర్రాళ్లకు అవకాశాలు ఇవ్వాలని మొగ్గు చూపుతుంటారు. 2027 ప్రపంచ కప్ నాటికి జట్టును యువతతో నింపాలని ఆయన భావిస్తున్నారు. రోహిత్ వయస్సు రీత్యా ఆయన ఫిట్‌నెస్, ఫామ్‌ను గంభీర్ నిశితంగా గమనిస్తున్నారు. గిల్ సారథ్యంలో కొత్త తరం జట్టును నిర్మించే క్రమంలో సీనియర్లను పక్కన పెట్టే సాహసం గంభీర్ చేస్తారా అనేది ఇప్పుడు ఆసక్తికరం. న్యూజిలాండ్ సిరీస్‌లో విరాట్ కోహ్లీ తన ఫామ్‌ను నిలబెట్టుకోగా, రోహిత్ మాత్రం తడబడ్డారు. గతంలో దక్షిణాఫ్రికా సిరీస్‌లో ఇద్దరూ రాణించి విమర్శలకు సమాధానం ఇచ్చారు. కానీ ఇప్పుడు రోహిత్ వరుసగా విఫలమైతే, గంభీర్ కఠిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. 2027 ప్రపంచ కప్ దక్షిణాఫ్రికా వేదికగా జరగనుంది. దక్షిణాఫ్రికాలోని వేగవంతమైన పిచ్‌లపై రోహిత్ శర్మకు ఉన్న అనుభవం, ఆయన ఆడే 'పుల్ షాట్లు' జట్టుకు ప్లస్ పాయింట్ అవుతాయి. రోహిత్ క్రీజులో ఉంటే ప్రత్యర్థి బౌలర్లకు ఉండే భయం అంతా ఇంతా కాదు. ఈ కోణంలో చూస్తే ఆయన అనుభవం జట్టుకు ఎంతో అవసరం. ఒకవేళ రోహిత్ శర్మ జట్టులో లేకపోతే, ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు యశస్వి జైస్వాల్ సిద్ధంగా ఉన్నారు. యువ ఆటగాడైన జైస్వాల్ తన దూకుడైన ఆటతీరుతో ఇప్పటికే అందరి దృష్టిని ఆకర్షించారు. రోహిత్ స్థానంలో ఓపెనర్‌గా జైస్వాల్‌ను సిద్ధం చేయాలనే ఆలోచనలో కూడా మేనేజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ రోహిత్ శర్మ జట్టులో లేకపోతే, ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు యశస్వి జైస్వాల్ సిద్ధంగా ఉన్నారు. యువ ఆటగాడైన జైస్వాల్ తన దూకుడైన ఆటతీరుతో ఇప్పటికే అందరి దృష్టిని ఆకర్షించారు. రోహిత్ స్థానంలో ఓపెనర్‌గా జైస్వాల్‌ను సిద్ధం చేయాలనే ఆలోచనలో కూడా మేనేజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది.

# ఒక్క ఫెయిల్యూర్‌తో విమర్శలా?

## ప్రెస్‌మీట్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్



న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో కోల్పోయింది. దీనికితోడు స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఆటతీరు, ఫామ్?పైనా ఆందోళన నెలకొంది. ఈ సిరీస్‌లో భారీ అంచనాలతో బరిలో దిగిన రోహిత్ ఘోరంగా విఫలమయ్యాడు. చేసిన తప్పు పదే పదే చేస్తూ చేతులారా వికెట్ కోల్పోయాడు. అయితే మ్యాచ్ అనంతరం రోహిత్ ఫామ్, ఫ్యూచర్?పై కెప్టెన్? శుభ్?మన్ గిల్‌కు ప్రెస్‌మీట్‌లో ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. మ్యాచ్ తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో రోహిత్ ఫామ్ గురించి గిల్‌ను విలేకర్లు ప్రశ్నించారు. దీనికి గిల్, రోహిత్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడని, ఒక్క సిరీస్ ప్రదర్శన ఆధారంగా అతడి ఫామ్‌ను ప్రశ్నించడం సరైనది కాదని గిల్ బదులిచ్చాడు. 'రోహిత్ భాయ్ ప్రస్తుతం మంచి ఫామ్?లో ఉన్నాడు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా సిరీస్ నుంచి అదే రిథమ్ కొనసాగిస్తున్నాడు. ఈ సిరీస్‌లో కూడా రోహిత్‌కు తొలి రెండు మ్యాచ్‌ల్లో మంచి ఆరంభాలే దక్కాయి. కానీ వాటిని భారీ స్కోర్లుగా మార్చలేకపోయాడు. ప్రతి మ్యాచ్‌లోనూ ఓపెనర్లు సెంచరీ సాధించడం కష్టం. కానీ రోహిత్ మాత్రం ఎల్లప్పుడూ దాని కోసమే ప్రయత్నిస్తాడు' అని గిల్ రిప్లై ఇచ్చాడు. ఈ సిరీస్?లో రోహిత్ నుంచి పెద్ద ఇన్నింగ్స్ ఒక్కటీ రాలేదు. మూడు మ్యాచ్?ల్లో అతడు 20.33 సగటుతో మొత్తం 61 పరుగులు మాత్రమే చేశాడు. ఒక్క అర్ధ సెంచరీ కూడా చేయలేకపోయాడు. తొలి వన్డేలో 26 పరుగులు చేసి ఔటైన రోహిత్, రెండో మ్యాచ్‌లో 24 రన్స్‌కు పెవిలియన్ చేరాడు. ఇక తాజాగా ఇండోర్ వేదికగా జరిగిన మూడో వన్డేలో 13 బంతుల్లో 11 పరుగులకే ఔట్ అయ్యాడు. ఛేదనలో రోహిత్ వికెట్ భారత్ విజయావకాశాలను దెబ్బతీసింది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ దాదాపు ఎనిమిది నెలల తర్వాత అదే ఏడాది ఆక్టోబర్?లో ఆస్ట్రేలియా సిరీస్‌తో అంతర్జాతీయ క్రికెట్లో బరిలోకి దిగాడు. ఆ సిరీస్‌లో మూడు మ్యాచ్?ల్లో 101.00 యావరేజ్‌తో 202 పరుగులు చేశాడు. ఇందులో ఒక హాఫ్ సెంచరీ, ఒక సెంచరీ ఉంది. దీంతో రోహిత్‌కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు లభించింది. ఆ తర్వాత డిసెంబర్‌లో సౌతాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో మూడు ఇన్నింగ్స్‌లో 48.67 సగటుతో 146 పరుగులు చేశాడు. ఇందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. తాజాగా జరిగిన కివీస్ సిరీస్‌లోనే రోహిత్ విఫలమయ్యాడు.

# టీ20 వరల్డ్‌కప్ నుంచి బంగ్లాదేశ్ ఔట్




ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్ వేదికగా జరిగే తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చేసిన విజ్ఞప్తికి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) నిరాకరించినట్లు తెలుస్తోంది. మెగా టోర్నీకి తక్కువ సమయం ఉండటంతో వేదికల తరలింపు సాధ్యం కాదని బీసీబీకి ఐసీసీ స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే జనవరి 21లోపు భారత్‌కు వచ్చేది రానిది తేల్చుకోవాలని బీసీబీకి ఐసీసీ డెడ్‌లైన్ విధించినట్లు ప్రముఖ క్రికెట్ వెబ్‌సైట్ ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫో పేర్కొంది. అయితే ఈ విషయంపై ఐసీసీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన అయితే రాలేదు. ఒకవేళ బంగ్లాదేశ్ మొండిపట్టుతో ఉంటే టోర్నీ నుంచి తప్పించనున్నారు. బంగ్లా స్థానంలో తదుపరి ర్యాంక్ కలిగిన స్కాట్లాండ్ జట్టు వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉంది. ఫిబ్రవరి 7 నుంచి 8 వరకు జరిగే టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. అయితే భద్రతా కారణాలను సాకుగా చూపుతూ బంగ్లాదేశ్

తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని ఐసీసీకి లేఖ రాసింది. ఫిబ్రవరి 7 నుంచి టోర్నీ ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఇంత తక్కువ సమయంలో వేదికలను తరలించడం సాధ్యం కాదని ఐసీసీ చెబుతోంది. అయినా బీసీబీ మొండి పట్టు వీడటం లేదు. ఈ క్రమంలోనే ఢాకాలో జరిగిన సమావేశంలో బీసీబీకి ఐసీసీ డెడ్‌లైన్ విధించినట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్ జట్టు భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లదని ఐసీసీ హామీ ఇచ్చినట్లు సమాచారం. ఇంగ్లండ్, ఇటలీ, నెపాల్, వెస్టిండీస్‌తో గ్రూప్ సీలో ఉన్న బంగ్లాదేశ్.. లీగ్ దశలో భారత్ వేదికగా నాలుగు మ్యాచ్‌లే ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 7న కోల్‌కతాలోని ఈడెన్ గా÷-డ్గ÷న్స్‌లో తమ తొలి మ్యాచ్ లో వెస్టిండీస్‌తో.. ఇదే వేదికగా ఫిబ్రవరి 9న ఇటలీ, ఫిబ్రవరి 14న ఇంగ్లండ్‌తో బంగ్లాదేశ్ తదుపరి మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 17న ముంబైలోని వాఖండే వేదికగా నేపాల్‌తో మూడో మ్యాచ్ ఆడనుంది. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఆ జట్టు ఆటగాళ్లను ఐపీఎల్ నుంచి బహిష్కరించాలని భారత్ వ్యాప్తంగా డిమాండ్లు రావడంతో ముస్తాఫిజుర్ రెహ్మాన్ ను కేకేఆర్ తొలగించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై ఆగ్రహంగా ఉన్న బీసీబీ భద్రత పరమైన కారణాలను తెరమీదికి తెచ్చింది.

# ఓటమికి ప్రధాన కారణం మన ఫీల్డింగ్

## క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్



న్యూజిలాండ్ జట్టుతో స్వదేశంలో జరిగిన వన్డే సిరీస్‌ను టీమిండియా 2-1 తేడాతో కోల్పోవడంపై క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చివరి వన్డేలో విరాట్ కోహ్లీ(124) అద్భుత సెంచరీతో పోరాడినా టీమిండియాకు ఓటమి తప్పలేదు. ఈ నేపథ్యంలో జట్టు వైఫల్యాలపై పోస్టుమార్టం చేసిన సునీల్ గవాస్కర్.. ఓటమికి ప్రధాన కారణం బ్యాటింగ్ లేదా బౌలింగ్ కాదని.. మన ఫీల్డింగ్ అని కుండబద్దలు కొట్టారు. న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ సైమన్ డౌల్‌తో జరిగిన చర్చలో గవాస్కర్ భారత జట్టు ఫీల్డింగ్ ప్రమాణాలను తప్పుపట్టారు. ముఖ్యంగా మిడిల్ ఓవర్లలో ఫీల్డర్లు చూపిన ఉదాసీనత కివీస్ బ్యాటర్లకు వరంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. 'నేను పేర్లు చెప్పాలని అనుకోవడం లేదు కానీ, కొంతమంది ఆటగాళ్లు చాలా తేలికగా సింగిల్స్ ఇచ్చేశారు. దీనివల్ల బౌలర్లు సృష్టించిన ఒత్తిడి మొత్తం నీరుగారిపోయింది' అని గవాస్కర్ మండిపడ్డారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్లు ఫీల్డింగ్‌లో చురుగ్గా ఉన్నప్పటికీ, మిగతా జట్టులో ఆ చురుకుదనం కనిపించలేదని ఆయన విమర్శించారు. సులభంగా స్ట్రైక్ రొటేట్ చేసే అవకాశం ఇవ్వడం వల్ల డారిల్ మిచెల్, ÷-లగెన్ ఫిలిప్స్ వంటి బ్యాటర్లు ఎలాంటి రిస్క్ తీసుకోకుండానే సెటిల్ అయిపోరోహిత్, కోహ్లీల ఫిట్‌నెస్‌ను సమర్థించిన గవాస్కర్.. జట్టులోని మిగతా యువ ఆటగాళ్ల నిబద్ధతపై పరోక్షంగా ప్రశ్నలు సంధించారు. ఆధునిక క్రికెట్‌లో ఫీల్డింగ్ అనేది మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే అంశమని, అక్కడ అలసత్వం ప్రదర్శించడం క్షమించరాని నేరమని ఆయన పేర్కొన్నారు. మొత్తానికి శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని ఈ యువ జట్టు ఫీల్డింగ్ విభాగంలో మరింత కష్టపడాల్సి ఉందని, లేకపోతే రాబోయే సిరీస్‌లలో కూడా ఇలాంటి పరాజయాలు తప్పవని సునీల్ గవాస్కర్ హెచ్చరించారు.

# చరిత్ర సృష్టించిన వీనస్ విలియమ్స్



అమెరికా టెన్నిస్ స్టార్ వీనస్ విలియమ్స్ చరిత్ర సృష్టించింది. ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ చరిత్రలోనే సింగిల్స్ ఆడిన అత్యంత పెద్ద వయసున్న మహిళా క్రీడాకారిణిగా నిలిచింది. 45 ఏళ్ల వయసులో ఆమె ఈ టోర్నీ ఆడి ఈ అరుదైన ఘనతను అందుకుంది. ఈ క్రమంలో ఆమె జపాన్‌కు చెందిన కిమికో డేట్ (44 ఏళ్లు) రికార్డ్‌ను బద్దలు కొట్టింది. వీనస్ విలియమ్స్ ర్యాంక్ 576 కాగా.. వైల్డ్ కార్డ్ ఎంట్రీ ద్వారా ఆమె ఈ టోర్నీలో ఆడింది. మహిళల సింగిల్ తొలి రౌండ్ మ్యాచ్‌లో వీనస్ విలియమ్స్ 7 6, 3 6, 4 6 తేడాతో సెర్బియాకు చెందిన ఓల్గా డానిలోవిచ్ చేతిలో ఓటమిపాలైంది. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌ను వీనస్ విలియమ్స్ తృటిలో చేజార్చుకుంది. తొలి సెట్ గెలిచిన ఆమె రెండో సెట్‌లో ఓటమిపాలైంది. మూడో సెట్‌లో 4 0తో ఆధిక్యంలో నిలిచి ఆధిపత్యం చెలాయించింది. కానీ ప్రత్యర్థి ఓల్గా పుంజుకొని వీనస్ విలియమ్స్‌ను మట్టికరిపించింది. 1998లో 17 ఏళ్ల వయసులో ఆస్ట్రేలియా ఓపెన్‌లోకి అరంగేట్రం చేసిన వీనస్ విలియమ్స్.. తొలి టోర్నీలోనే క్వార్టర్స్‌కు చేరుకుంది. గత 28 ఏళ్లుగా ఆస్ట్రేలియా ఓపెన్ ఆడుతున్నా.. టైటిల్ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. 2003, 2017లో ÷నైల్ చేరినప్పటికీ.. తన సోదరి సెరెనా విలియమ్స్ చేతిలో ఖంగుతిన్నది. తాజా ఆస్ట్రేలియా ఓపెన్ టోర్నీలో వీనస్ సింగిల్స్‌లో ఓడిపోయినప్పటికీ.. ఎకటెరినా అలెక్సాండ్రోవాతో కలిసి డబుల్స్ విభాగంలో పోటీపడుతుంది. పురుషుల సింగిల్స్‌లో స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాజ్ శుభారంభం చేశాడు. తొలి రౌండ్ మ్యాచ్‌లో అల్కరాజ్ 6 3,7 6(7 6), 6 2 తేడాతో ఆస్ట్రేలియా ప్లేయర్ ఆడమ్ వాల్టన్‌ను ఓడించాడు. జర్మనీకి చెందిన యానిక్ హాన్ఫ్‌మాన్‌తో అతను రెండో రౌండ్‌లో ఆడనున్నాడు. గత నాలుగు ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్ స్లామ్ టోర్నీల్లో అల్కరాజ్‌కు నిరాశే ఎదురైంది. అతను క్వార్టర్గ ÷నైల్స్ కూడా ధాటలేదు. గతేడాది నొవాక్ జకోవిచ్ చేతిలో ఓడిన అల్కరాజ్.. అంతకుముందు అలెగ్జాండర్ జ్వెరెవ్ చేతిలో ఖంగుతిన్నాడు. ఈ సారి ఆస్ట్రేలియా ఓపెన్‌లో విజేతగా నిలిస్తే.. ఏడు గ్రాండ్ స్లామ్ టైటిళ్లు గెలిచిన అతి పిన్న వయస్కుడిగా నిలుస్తాడు. 24 ఏళ్ల వయసులో రాఫెల్ నాదల్, 23 ఏళ్ల వయసులో బోర్గ్ ఈ ఫీట్ సాధించారు.



# వరుణ్‌తేజ్ మూవీ కొరియన్ కనకరాజు

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' పై అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ హారర్ కామెడీ–ఫాంటసీ ఎంటర్‌టైనర్ నుంచి తాజాగా విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమా పై క్రేజ్‌ను మరింత పెంచింది. వరుణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా ప్రాజెక్ట్ టైటిల్‌తో పాటు గ్లింప్స్‌ను విడుదల చేయగా, అది అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ సినిమాతో వరుణ్ తేజ్ తొలిసారిగా హారర్ ఫాంటసీ జానర్‌లో అడుగుపెడుతున్నారు. గ్లింప్స్‌లో ఆయన మాస్ లుక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విదేశాల్లోని ఒక పోలీస్ స్టేషన్ నేపథ్యంలో సాగే సన్నివేశంలో, కమెడియన్ సత్యను పోలీసులు కొడుతుండటం, ఆ సమయంలో కామెడీ ట్రాక్ నడుస్తూనే హీరో స్టైలిష్‌గా ఎంట్రీ ఇవ్వడం ప్రేక్షకులకు హుషారును కలిగిస్తోంది. 'వీడు మన కనకరాజు కాదమ్మో' అంటూ సత్య చెప్పే డైలాగ్‌కు, 'నేను తిరిగొచ్చేశా' అంటూ వరుణ్ తేజ్ కొరియన్ భాషలో ఇచ్చే కౌంటర్ ప్రత్యేకంగా హైలైట్ అవుతోంది. ఈ సన్నివేశం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అలాగే సీనియర్ నటి తులసి, కమెడియన్ సత్య కీలక పాత్రల్లో కనిపించనున్నారు. యువీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్లపై ఈ సినిమాను భారీ స్థాయిలో సంయుక్తంగా నిర్మిస్తున్నారు. లెజెండరీ కంపోజర్ తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. వరుణ్ తేజ్ ? తమన్ కాంబోలో గతంలో వచ్చిన 'తొలిప్రేమ' సినిమా మ్యూజికల్‌గా పెద్ద హిట్ కావడంతో, ఈ సినిమాపై కూడా మ్యూజిక్ పరంగా భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతున్న ఈ సినిమాను సమ్మర్ సీజన్‌లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. గత కొంతకాలంగా వరుణ్ తేజ్‌కు సరైన కమర్షియల్ హిట్ పడకపోవడంతో, 'కొరియన్ కనకరాజు'తో ఆయన బలమైన కమ్‌బ్యాక్ ఇస్తారని అభిమానులు ఆశిస్తున్నారు. హారర్, కామెడీ, ఫాంటసీ అంశాలను మేళవిస్తూ రూపొందుతున్న ఈ సినిమా, వరుణ్ తేజ్ కెరీర్‌లో ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందేమో అన్న అంచనాలు ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి.



# సెకండ్ ఇన్నింగ్స్‌లో రేణూదేశాయ్

టాలీవుడ్ ప్రేక్షకులకు రేణు దేశాయ్ పేరు ప్రత్యేక పరిచయం అవసరం లేదు. సెకండ్ ఇన్నింగ్స్‌లో భాగంగా ఆమె కీలక పాత్రలకే ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతున్నారు. రవితేజ హీరోగా నటించిన టైగర్ నాగేశ్వరరావు సినిమాలో కనిపించిన రేణు దేశాయ్, ఆ తర్వాత కూడా పలు అవకాశాలు తనను వెతుక్కుంటూ వచ్చినట్టు ఇటీవల వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన రేణు దేశాయ్, సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన సర్కారు వారి పాట సినిమాలో తనకు అవకాశం వచ్చిందని తొలిసారిగా వెల్లడించారు.



ఆ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్ర కోసం దర్శక నిర్మాతలు తనను సంప్రదించారని, కథ, పాత్ర రెండూ తనకు బాగా నచ్చాయని ఆమె చెప్పారు. నటించాలనే ఆసక్తి కూడా ఉన్నప్పటికీ, కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల ఆ అవకాశాన్ని వదులుకోవాల్సి వచ్చిందని తెలిపారు. అయితే ఆ కారణాలేమిటన్నది మాత్రం ఆమె స్పష్టంగా చెప్పలేదు. ఆ విషయాలు బయటపెడితే అనవసరమైన వివాదాలు చెలరేగే అవకాశం ఉందని భావించి మౌనంగా ఉండటం మంచిదని నిర్ణయించుకున్నట్టు రేణు చెప్పారు. ఈ వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. నిజంగా వ్యక్తిగత సమస్యలే కారణమా? లేక ఆ అవకాశాన్ని చేజార్చిన మరో నేపథ్యం ఉందా? అనే చర్చ నడుస్తోంది. మహేష్ బాబు సినిమాలో రేణు దేశాయ్ కనిపించలేకపోవడం అభిమానులను నిరాశపరిచినా, ఆమె సెకండ్ ఇన్నింగ్స్‌పై మాత్రం అంచనాలు పెరుగుతున్నాయి. టైగర్ నాగేశ్వరరావు తర్వాత తాజాగా బ్యాడ్ గర్ల్స్ సినిమాలో కీలక పాత్రలో నటించి మరోసారి తన నటనతో ఆకట్టుకున్నారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో ఆమె ప్రయాణం ఇప్పుడు కొత్త దిశగా సాగుతోందన్నది అభిమానుల అభిప్రాయం.

# అందరినీ ప్రేమించే తత్వం భారత్ సొంతం

**ఎఆర్ రహమాన్ వ్యాఖ్యలను విభేదించిన తస్లీమా నస్రీన్**





తాను ముస్లిం కావడం వల్లే బాలీవుడ్‌లో అవకాశాలు తగ్గాయని, మారిన అధికార సమీకరణాలు కూడా అందుకు ఓ కారణం కావొచ్చని ఆస్కార్ అవార్డు గ్రహీత, సంగీత దర్శకుడు ఏఆర్ రెహ్మాన్ ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఆ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ చేసిన వ్యాఖ్యలను బాలీవుడ్ ప్రముఖులతో సహా అందరూ ఖండిస్తున్నారు. తాజాగా సంచలన రచయిత తస్లీమా నస్రీన్ కూడా స్పందించారు. ఆమె తన ఎక్స్ అకౌంట్‌లో ఓ పోస్టు చేశారు. ఏఆర్ రెహ్మాన్ మనోవేదనను ఆమె తప్పుపట్టారు. రెహ్మాన్ ముస్లిం వ్యక్తే అని, భారత్‌లో ఆయన ఓ ఫేమస్ వ్యక్తి అని, ఇతర ఆర్టిస్టులకన్నా ఆయన సంపాదన ఎక్కువే అని, బహుశా సంపన్న సంగీత దర్శకుడు అయి ఉంటారని, కానీ ముస్లిం కావడం వల్లే బాలీవుడ్‌లో అవకాశాలు రావడం లేదని రెహ్మాన్ ఫిర్యాదు చేస్తున్నారని ఆమె చెప్పారు. బాలీవుడ్‌లో షారూక్ బాద్‌షా అని, సల్మాన్, ఆమిర్, జావిద్ అక్తర్, షబానా అజ్మీ అందరూ సూపర్ స్టార్లే అని ఆమె తెలిపారు. సంపన్నులు, ఫేమస్ వ్యక్తులకు ఎక్కడ ఇబ్బందికర పరిస్థితులు ఉండవని, ప్రాంతం ఏదైనా, కులం ఏదైనా, వర్గం ఏదైనా సమస్య ఉండదని తస్లీమా అన్నారు. కానీ నాలాంటి పేదలకు సమస్యలు ఉంటాయన్నారు.తాను హేతువాదినని, ఎక్కడకు వెళ్లినా సమస్యలు ఎదుర్కొన్నట్లు చెప్పారు. కానీ ఏఆర్ రెహ్మాన్‌ను హిందువులు, ముస్లింలు, బౌద్ధులు, క్రైస్తవులు, హేతువాదులు విశ్వసిస్తారని, ఆయన మీద జాలిపడే సందర్భం కాదు అన్నట్లు తస్లీమా నస్రీన్ అన్నారు.

# హ్యాట్రిక్‌కి ఒక్క అడుగు దూరంలో!

అందాల మీనాక్షి చౌదరి మంచి విజయంతో కొత్త ఏడాదిలోకి గ్రాండ్ గా అడుగు పెట్టింది. సంక్రాంతి కానుకగా రిలీజ్ అయిన -అనగనగా ఒక రాజు- తో డీసెంట్ హిట్ అందుకుంది. ఇందులో మీనాక్షి పాత్రకు మంచి పేరొచ్చింది. మరి ఈ విజయంతో ఎలాంటి అవకాశాలు అందుకుంటుందో చూడాలి. గత ఏడాది సంక్రాంతికి కూడా అమ్మడు -సంక్రాంతికి వస్తున్నాం-తో భారీ విజయాన్నే అందుకుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఏకంగా 300 కోట్ల వసూళ్లనే సాధించింది. కానీ ఆ తర్వాత నటిగా మాత్రం బిజీ కాలేకపోయింది. అక్కడో కారణం ఉంది. హీరోయిన్ పరంగా ఆ సినిమా క్రెడిట్ అంతా ఐశ్వర్యా రాజేష్ కొట్టేసింది. కానీ ఆ సక్సెస్ తో ఐశ్వర్య కూడా బిజీ కాలేదు. మరి తాజా సక్సెస్ తోనైనా మీనాక్షి బిజీ అవుతుందా? అన్నది చూడాలి. కానీ లైనప్ పరంగా చూస్తే? మీనాక్షి చౌదరి హ్యాట్రిక్ విజయానికి ఒక్క అడుగు దూరంలో ఉంది. -సంక్రాంతికి వస్తున్నాం-, -అనగనగా ఒక రాజు-తో బ్యాక్ టూ బ్యాక్ విజయాలు అందుకుంది. అమ్మడి ఖాతాలో మరో విజయం పడితే హ్యాట్రిక్ నమోదైనట్లే. అందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రస్తుతం నాగచైతన్య హీరోగా నటిస్తోన్న మిస్టికల్ థ్రిల్లర్ -వృషకర్మ-లో హీరోయిన్ గా నటిస్తోంది. కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహిస్తోన్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. -విరూపాక్ష-తో ప్లాప్ ల్లో ఉన్న సాయితేజ్ కు సరికొత్త ఇమేజ్ తీసుకొచ్చిన దర్శకుడతను. -విరూపాక్ష- బాక్సాఫీస్ వద్ద 100 కోట్ల వసూళ్లను సాధించింది.ఆ తర్వాత మరే సినిమా డైరెక్ట్ చేయకుండా -వృషకర్మ-పైనే పని చేసాడు. ఈ సినిమా ను కూడా కార్తీక్ చెక్కుతున్నాడు. చైతన్యకు బ్లాక్ బస్టర్ ఇవ్వాలనే కసితో పనిచేస్తున్నాడు. ఇందులో నాగచైతన్య సాహసకుడి పాత్రలో కనిపించనున్నాడు. మీనాక్షి చౌదరి పాత్రకు అంతే ప్రాధాన్యత ఉంది. దీంతో ఈ సినిమా విజయం సాధిస్తే? మీనాక్షి ఖాతాలో హ్యాట్రిక్ నమోదవుతుంది. మీనాక్షి బ్యూటీ రేసులో వెనుకబడటానికి ప్రధాన కారణం ఒకటుంది. అమ్మడు గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుం ది. పెదవి ముద్దులు..ఇంటిమేట్ సీన్స్ అంటే నో చెబుతుంది. డీసెంట్ రోల్స్ మినహా ప్రయోగాలకు వెనుకా డుతుంది. కానీ ఉన్న కాంపిటీషన్‌లో వెనక్కి తగ్గితే అవకాశాలు అందుకోవడం కష్టం అని తెలిసినా? ఛాన్స్ తీసు కోవడం లేదు. మరి కొత్త ఏడాది ఏమైనా కొత్తగా ఆలోచిస్తుందేమో చూడాలి.



# దుల్కర్ హీరోయిన్ సాత్విక గ్లింప్స్ విడుదల

దుల్కర్ సల్మాన్ హీరోగా పవన్ సాధినేని తెరకెక్కిస్తోన్న చిత్రం 'ఆకాశంలో ఒక తార'. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో హీరోయిన్‌ను పరిచయం చేశారు. సాత్విక వీరవల్లి ఇందులో కథానాయికగా నటించనున్నట్లు తెలుపుతూ గ్లింప్స్ విడుదల చేశారు. కనీస వసతులు కూడా లేని పల్లెటూరిలో పుట్టిన అమ్మాయి తన కలలను ఎలా సాధించుకుంది అనే కథాంశంతో ఈ చిత్రం రూపొందనున్నట్లు గ్లింప్స్ ఆధారంగా తెలుస్తోంది. వేసవి కానుకగా ఈ సినిమా విడుదల కానుంది.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861